RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 313 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఫిబ్రవరి, 16, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## ప్రయాగ్‌రాజ్‌లో రోడ్డుప్రమాదం..
# 10 మంది భక్తుల మృతి

**ప్రయోగ్‌రాజ్,ఫిబ్రవరి 15:** రోడ్డు ప్రమాదంలో పదిమందిఅక్కడికక్కడే దుర్మరణం పాలైన విషాద ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ – మీర్జాపూర్జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఛత్తీస్‌గఢ్రాష్ట్రంలోని కోర్బా జిల్లాకు చెందిన కొంతమంది భక్తులుబొలేరో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాకు వెళ్తున్నారు. అదేవిధంగా మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌జిల్లాకు చెందిన భక్తులతోకూడిన బస్సు త్రివేణి సంగమం నుంచివారణాసికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే ప్రయాగ్‌రాజ్ – మీర్జాపూర్ హైవేపై ఎదురెదురుగా వస్తున్న ఆ రెండు వాహనాలు (బస్సు, బొలెరో) వేగంగా ఢీకొన్నాయి.ఈ దుర్ఘటనలో బొలెరో ఉన్న 10 మంది స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా బస్సులో ఉన్ 19 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసుల ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం సమీప ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్సుందించారు.

## మరోమారు వార్తల్లోకి
# శీష్‌మహాల్
## పునరుద్దరనలో నిధుల దుర్వినియోగం
## ఆప్ అవినీతిప విచారణకు ఆదేశాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి15 : ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికా రం కోల్పో యి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షా కిచ్చింది. శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తు నకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాం టూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరు ద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలా సవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలె న్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది.దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధన లను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికారిక నివాసా నికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్‌మహాల్ ను విస్తరించారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహ ల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజీవ్రాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోం ది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7–స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శిం చింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిం ది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి.

అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరం గా ఉండాలని భాజపా యోచిస్తున్నట్లు సమాచా రం. ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వ రకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృధా చేశారని బీజేపీ ఆరో పించింది. మొత్తానికి ఆప్ అధికారాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవకతవకలపై కేంద్రందృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజీవ్రాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు ముఖ్యమంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

## రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని
# అప్పులకుప్పలుగా మార్చారు

నల్లగొండ, ఫిబ్రవరి15,తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరు వాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు.

# ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి: రాహుల్




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదని, వట్టి మాటలతో ప్రయోజనం ఉండదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ అన్నారు. డ్రోన్లు, ఏఐ వంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునే ందుకు మనకు బలమైన పునాది కావాలని సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియోను ఆయన పోస్ట్ చేశారు. "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూ మితోకమ్యూనికేట్ అవుతున్నాయి. డ్రోన్లు కేవ లంసాంకేతికత మాత్రమే కాదు.. బలమైన పా రిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణ లు. దీనిని గ్రహించడంలో ప్రధానమంత్రి మోదీ విఫలమయ్యారు. ఏఐపై ఆయన ప్రసంగాలకే పరిమితమవుతుంటే మనపోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలు తున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకునేం దుకు మనకు బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు" అనిరాహుల్ అన్నారు. దేశం లో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉ న్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నామని రా హుల్ అన్నారు. ఈదిశగా ఒక స్పష్టమైన వ్యూ హంఅవసరమని,యువతకు ఉద్యోగాలు ఇవ్వ డం, దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమని సూచించా రు. రాహుల్ గాంధీ ఇటీవల లోక్‌సభ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదతీర్మానంపై చర్చ సందర్భ ంగా కూడా ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కు కోలేకపోయిందని అన్నారు. అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో
# బీజేపీ దూకుడు..
## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో క్లీన్ స్వీప్



ఛత్తీస్‌గఢ్ :ఛత్తీస్‌గఢ్ ఆ రాష్ట్రవ్యాప్తంగా 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 49 మున్సి పల్ కౌన్సిల్‌లు, 114 నగర పంచాయ తీలకు ఫిబ్రవరి 11న పోలింగ్ జరిగిం ది. ఓట్ల లెక్కింపులో అధికార బీజేపీమ రోసారి సత్తా చాటింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాషాయ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా రాష్ట్ర వ్యాప్తంగా నగరంతో పాటు గ్రామాల్లోను సత్తా చాటింది.ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా.. ప్రస్తుతానికి 10 కార్పొరేషన్లకుఎన్నికలు జరగ్గా.. మొత్తం 10 కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకుంది. అలాగే 49 నగరపాలకసంస్థలో ఎన్నికల్లో జరగ్గా.. అందులో 34 బీజేపీ సొంతం చేసుకో గా.. కాంగ్రెస్ 8 గెలుచుకుంది. 118 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. వీటిలో అధికార బీజేపీ 90 స్థానాల్లో భారీ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ కేవలం 19 స్థానాలతో సరిపెట్టుకుంది. మరీ ముక్యంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసా రిగా కంకర్‌లో కషాయ పార్టీ విజయం సాధించి చరిత్ర సృష్టించింది.అలాగే 15 ఏళ్ల తర్వాత రాయ్‌పూర్ లో కాషాయ పార్టీ భారీ విజయం సాధించగా.. బీజేపీకి చెందిన మీనల్ చౌబే కాంగ్రెస్‌కు చెందిన దీప్తి దూబేపై 1.5 లక్షలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. దీంతో పాటుగా.. దుర్గ్‌లో బీజేపీకి చెందిన అల్కా బాగ్‌మార్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమలతా పోషన్ సాహుపై 67,000 ఓట్ల తేడాతో గెలుపొందారు. బిలాస్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి పూజా విధాని 66,179 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రమోద్ నాయక్‌పై భారీ విజయం సాధించారు. అదేవిధంగా కోర్బాలో బీజేపీ అభ్యర్థి సంజు దేవి రాజ్‌పుత్ కాంగ్రెస్ అభ్యర్థి ఉషా తివారీపై 52 వేల ఓట్లతో విజయం సాధించారు.

## మోదీని వ్యక్తిగతంగా అనలేదు..
## పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పా: రేవంత్



హైదరాబాద్, ఫిబ్రవరి,15,తెలంగాణ పత్రిక : తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంట సేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు."కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనేదానిపై కసరత్తు చేస్తాం. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉ త్తర్వుల ప్రకారం నడుచుకుంటాం.

# అమెరికా వీసాల రెన్యువల్ మరింత ఆలస్యం..!
## రెన్యువల్ విధానాన్ని మార్చిన ట్రంప్ సర్కారు.. - పర్యాటక, వ్యాపార వీసాలపైనా ప్రభావం

వాషింగ్టన్: అమెరికా వీసాలు రెన్యువల్ చేసు కోవడానికి ఇక ఎదురుచూపులు మరింత పె రగనున్నాయి. హెచ్–1బీ, బీ1, బీ2 వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలను వ్యక్తిగత ఇంట ర్వ్యూఅవసరం లేకుండా రెన్యువల్ చేసే డ్రా ప్‌బాక్స్ విధానం అర్హతను అమెరికా మార్చిం ది. 12 నెలల్లోపు గడువు ముగిసిన వీసాలను అదే క్యాటగిరీలో రెన్యువల్ చేయించుకునే అవకాశం డ్రాప్‌బాక్స్ ద్వారాఉండేది. అయితే, కొవిడ్ సమయంలో వెయిటింగ్ పీరియడ్ ఎక్కువ కావడంతో 12నెలల పరిమితిని 48 నెలలకుపెంచారు. దీంతోహెచ్–1బీ, బీ1(వ్యా పార), బీ2(పర్యాటక), ఎల్–1 వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల గడువు ముగిసి నాలుగేండ్లు అయినా అమెరికా కాన్సులేట్‌లలో ఇంటర్వ్యూ లకు హాజరుకావాల్సిన అవసరం లేకుండానే డ్రాప్‌బాక్స్ ద్వారా రెన్యువల్ చేసుకునే అవకా శం ఉండేది. ఇప్పుడు ఈ విధానాన్ని మరోసా రిమార్చి, కొవిడ్‌కు ముందు ఉన్నట్టుగానే 12 నెలలకు కుదించారు. దీంతో నాన్ ఇమ్మిగ్రెం ట్ వీసాల గడువు ముగిసి 12 నెలలు దాటిన వారు వీసాలు రెన్యువల్ చేసుకోవడానికి మళ్లీ




యూఎస్ కాన్సులేట్‌లలో ఇంటర్వ్యూలకు వెళ్లాల్సి ఉంటుంది. వీసాల రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది. ఈ కొత్త విధానం ఇప్పటికే అమలులోకి వచ్చింది.

# మత్తు పదార్ధాలతో జీవితం అంధకారం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం క్రైం రిపోర్టర్ 15 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక): మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. స్థానిక ధన్వంతరీ ఫార్మసీ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్




లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, కళాశాల ప్రిన్సిపల్స్ రామకోటేశ్వరరావు, నాగరాజు సుజాతనగర్ ఎస్సై రమాదేవి , షీ టీమ్ ఎస్ఐ పి.రమాదేవి, న్యాయవాది మెండు రాజమల్లు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

## బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక): మందమర్రి మున్సిపల్ పరిధిలోని మందమర్రి మార్కెట్ ప్రాంతంలో రోడ్లు కాలువలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్తుంగ పిండి రాజలింగు కి బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందం వినతి పత్రం సమర్పించింది అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మందమర్రి మార్కెట్ ప్రాంతంలో బడ వ్యాపారస్తులు రోడ్లు కాలువలను ఖాళీ స్థలాలను ఆక్రమిస్తూ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని మున్సిపల్ చట్టాలంటే వీరికి లెక్క లేదని ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కోరమన్నారు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ మార్కెట్ ప్రాంత అభివృద్ధికై పలు సూచనలు చేశారు. రామకృష్ణ మెడికల్ షాప్ నుండి అజయ్ క్లాస్ స్టోర్ క్రింది వరకు గల పాత కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి కాలువను పునర్నిర్మాణం చెయ్యాలి అన్ని షాపుల ముందు గల కాలువను ఆక్రమించడం వల్ల వర్షపు నీరు పోకుండా ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించాలి స్టేట్ బ్యాంక్ ముందు గల కాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని నిర్మించాలి కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి ముందుకు జరిపి నిర్మాణాలు చేసినందు వల్ల రద్దీ ఏర్పడి వినియోగదారులకు ఇబ్బంది కలుగుతున్నందున రోడ్డును వెడల్పు చేసి రద్దీని నివారించగలరు గంప శంకరయ్య జి మార్ట్ మరియు రాజయోగి షాపింగ్ మాల్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం విశాలమైన రోడ్లు ఉండేవి వాటిని ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేసినారు వాటిని వెంటనే తొలగించని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎస్ పి నాయకులు గాజుల శంకర్, ఎండి మతిన్ ఖాన్ , బొర్లకుంట రాయలింగు తదితరులు.పాల్గొన్నారు

# శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి...

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15: శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలో దేవనాకులమర్రి గ్రామం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,బంజారా ఉత్సవ కమిటీ నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించాలని, తన జీవిత చరిత్రను అందరూ చదివే విధంగా అవగాహన కల్పించాలని,ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా కటిక బీదస్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో భావి భారత పౌరులకు ఉండాలన్నారు. జీవితంలో



ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. బంజారాల కోరిక మేరకు భవన నిర్మాణం కొరకు అనువైన స్థలం పరిశీలించాలని స్థానిక తహసిల్దార్ ను కోరారు. తదుపరి పై స్థాయి అధికారులతో మాట్లాడి బంజారా భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఎం ఆర్ ఓ లు,ఎంపీడీఓ లు,బంజారా ఉత్సవ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు పేరు తెచ్చిన మాలోతు సింధును ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15( తెలంగాణ పత్రిక): 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 4లి100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25000/- చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ మరియు తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ గుండారంలో జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ తండ పెద్దమనుషుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని జగదంబ ఆలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది . గిరిజన ఆరాధ్య దేవుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు ఇచ్చిన ఆలోచన విధానాలను కొని ఆడడం జరిగింది. గిరిజనులను గోర్ బంజారాలను నీటి ప్రభాకర్ ప్రభావిత ప్రాంతాలలో నివసించాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా పశువు సంపదను పెంచాలని కోరడం జరిగింది. మద్యం మాంసాలను గిరిజనులు లోను కావద్దని కోరడం జరిగిందని గిరిజన నాయకులు పేర్కొన్నారు. తదనంతరం భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ భాస్కర్ నాయక్ రాజు నాయక్ బాబురావు నాయక్ మున్సింగ్ నాయక్ తండా పెద్దమనుషులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

## - రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి-సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 15( తెలంగాణ పత్రిక): ఈరోజు పాల్వంచ మండలం రంగాపురంలో సేవాలాల్ సేన మండల కమిటీ సమావేశం లిమండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు ఉద్యోగాల నుంచి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరం చేస్తుందని అన్నారు ప్రైవేటీకరణ పెరగడంతో ప్రభుత్వ ఉద్యోగాలలో భారీగా కోత జరుగుతుందని ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు గిరిజన హక్కులు ఉద్యోగాలపై దాడికి పూనుకుంటుందని ధ్వజమెత్తారు అలాగే గిరిజన భూములను అక్రమంగా గుంజుకుంటుందని దుయ్యభట్టారు వీటిపై సేవాలాల్ సేన పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు గిరిజన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు అందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనని స్పష్టం చేశారు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు హక్కును కూడా తీవ్రంగా పలచన చేయడం చాలా బాధాకరమైన విషయమని అ



న్నారు గిరిజన జనాభా ప్రతిపాదికగా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంట్రాక్ట్ డైలీవేజ్ క్యాజువల్ ఔట్సోర్సింగ్ ఇలా అన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేట్ రంగానికి రిజర్వేషన్ విస్తరించాలని ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వ రంగ సంస్థలు టీచింగ్ ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలనిడిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ కిషన్ నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.....

## -టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అనుకూల ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. కాళేశ్వరం నీటితో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లిలోని ఊర చెరువు నిండి అలుగు పారుతుండడంతో శనివారం గంగమ్మకు పూజలు చేశారు. తెలంగాణా బీడు భూములను సాగునీళ్ల ద్వారా సస్యశ్యామలం చేయడానికే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలని తెలిపారు. తెలంగాణలో ఏడు జిల్లాలకు సాగునీటిని అందించే ప్రధాన ఉద్దేశంతో నిర్మించిన చేపట్టిన ఈ ప్రాజెక్టు పేరు బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి. దీనిద్వారా 16.40 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలని ఆనాడు నిర్ణయించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ఏర్పడిన బీఆర్ఎస్ నాయకుల ప్రాధాన్యత మేరకు ప్రాజెక్టు రూపకల్పన, పేరు, ఉద్దేశాలు మారిపోయి, దాని స్థానంలో వేరే ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య మానేరు నుంచి అంతగిరి, రంగనాయక సాగర్ నుండి సిద్దిపేట నియోజకవర్గంలోని చెరువుల్లోకి సాగు నీటిని



వదిలారని తెలిపారు. సాగు నీటి కాలువలు అసంపూర్తిగా ఉన్న సంగతి అందరికి తెలిసిందే అన్నారు. కాలువలు పూర్తి కాకపోవడం వల్ల కొంతమంది రైతుల పొలాలు మునిగి నష్టం జరుగుతుందని, వారిని బతిమిలాడి మండలంలోని అన్ని చెరువులు నింపడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు రైతులు అందరు సహకరించి సాగు నీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పెట శంకర్, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర లింగం, బండి ప్రసాద్, చేర్యాల రాజు, మహిపాల్ రెడ్డి, ఇప్పల సాయిలు, మంద ఐలయ్య, పిల్లి మోహన్, చెరువు ఐలయ్య, సంపత్ రెడ్డి, ఏళ్ల రెడ్డి, రాజిరెడ్డి, శేఖర్, మహేందర్, పిల్లి రాజు, పాకాల రాజయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై

## ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ ప్రచారం.



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక)ఆర్ గ్యారంటీ ఇలా అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కరించాలని ప్రజాస్వామిక హక్కులని కాపాడాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలోని, మేదర బస్తీ,బస్టాండు గణేష్ టెంపుల్ ఏరియాలో,లక్ష్మీదేవి పల్లి లోని గంగమ్మ కాలనీ,ఎర్రజలకలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం లిసిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్యలు మాట్లాడుతూ ఈ జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఈ జిల్లాకు ఇవ్వకుండా ముగ్గురు మంత్రులు బయటకు తరలిస్తున్నారని ఇది రైతులకు అన్యాయం చేయడమేనని వారన్నారు. పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న రైతులకి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. ఈ జిల్లాలో రైతంగమంతా వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు అన్నారు. వలస ఆదివాసులకు కుల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్,విద్యుత్,విద్య లాంటి అవకాశాలు కూడా లేవని వారిని స్థానికులుగా గుర్తించాలని వారు అన్నారు. వలస ఆదివాసులని ఓటర్లుగా ఉపయోగించుకుంటున్నారు తప్ప వారికి సౌకర్యాలు కల్పించడం లేదని వారు అన్నారు. కార్మికులకు వారి హక్కుల కోసం వారి సంరక్షణ కోసం సంక్షేమ బోర్డు లో ఏర్పాటు చేయాలని అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకి జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు ప్రజలందరికీ ఇవ్వాలని అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని,మహాలక్ష్మి,గృహలక్ష్మి లాంటి పథకాల అమలు చేయాలని వారు అన్నారు. పంటలు పండిస్తున్న రైతులకు రుణమాఫీ చేయాలని,సబ్సిడీ ఇవ్వాలని,కౌలు రైతులకు,ఆటో డ్రైవర్లకు 12000 ఇవ్వాలని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుకై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# సిఆర్పి లకు న్యాయం చెయ్యాలి

## తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిఆర్పిల ధర్నా

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి15 తెలంగాణ పత్రిక: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్ పి లకు ఉద్యోగులకు న్యాయం చేయాలంటూ సమగ్ర శిక్షఉద్యోగులునిరసనకార్యక్రమం చేపట్టారు, సందర్భంగా తూప్రాన్ లోఉద్రిక్తవాతావరణం నెలకొంది చేగుంట మండలం మక్కరాజిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రమేష్ నాయక్,శ్రీనివాస్ అనే ఇద్దరు మృతి చెందారు. ఈ సందర్భంగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోస్టుమార్టం కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లాల నుంచి సిఆర్పి సంఘాల నాయకులు హాజరై ఆందోళన కార్యక్రమం చేపట్టారుమృతి చెందిన కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్.చేస్తూ ఆందోళన చేపట్టారు శవాల ను పోస్ట్ మార్టం చేసి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నం చేయగా తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సీఆర్పీ లను అడ్డుకొని అక్రమ అరెస్ట్ చేశారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి హన్మకొండ సభలో ఉద్యోగ భద్రత కలిపిస్తా అని ఇచ్చిన హామీలను అమలు చేయాలని న్యాయమైన డిమాండ్ల కోసం ర్యాలీ చేస్తే



పోలీసులు అతి ఉత్సహం చూపిస్తూ కలర్ పట్టుకొని లాగేశారని ఆవేదన వ్యక్తంచేశారు చనిపోయిన కుటుంబాలకు 20 లక్షల తో పాటు కుటుంబం లో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు ..సి ఆర్ పి లను అరెస్టు చేసి వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు దీంతో ఆగ్రహించిన సి ఆర్ పి లు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ముందు అక్రమ అరెస్టులను నిరసిస్తూ మరోసారి ధర్నా నిర్వహించారు

# సంపాదకీయం

## అణు వాణిజ్యం-విదేశీ విక్రేతలకే పరిహార బాధ్యత

అణు ఇంధనం, అణు విపత్తులకు పౌర బాధ్యతల చట్టం 2010 (సి.ఎల్.ఎన్.డి.ఎ-క్లండా)ను సవ రించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు ఇంధన ఉత్పత్తి రంగంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి మార్గం సుగమం చేయడమే అణుశక్తి చట్టానికి సవరణ ఉద్దేశం. నిజానికి అసలే అనుచితమైన ఆలోచన అది. ఏమైనా క్లండా చట్టానికి తలపెట్టిన సవరణ మరింత ప్రమాదకరమైనది. ప్రభుత్వ రంగంలోనైనా ప్రైవేటు రంగంలోనైనా అణు ప్రమాదమే సంభవిస్తే బలైన ప్రజలకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తాన్ని కోత కోసేందుకు ఉద్దేశించింది ఈ సవరణ. క్లండాను పార్లమెంటు 2010లో ఆమోదించింది. ఇండియా లోకి విదేశీ అణు రియాక్టర్లను దిగుమతి చేసుకోవాలన్నట్టయితే ఆ వాణిజ్యం సరఫరాలు జరగడానికి పౌర అణు పరిహార చట్టం తప్పనిసరి. పౌర అణు ఒప్పందంలో భాగంగా 10 వేల మెగావాట్ల అణు రియాక్టర్లను కొనుగోలు చేయడానికి యుపిఎ ప్రభుత్వం వాగ్దానం చేసింది. అయితే ఆ బిల్లును పార్లమెంటులో చర్చకు స్వీకరించినప్పుడు ఈ చట్టంలో తగిన న్యాయమైన నష్టపరిహారానికి తగిన ఏర్పాటు వుండాలనే గట్టి డిమాండు వచ్చింది. ఏదైనా అణు ప్రమాదమే జరిగితే దానికి బలైన బాధితులు త్వరితంగా తగినంతగా పరిహారం పొందడానికి అప్పుడే వీలుండాలంటే అది తప్పనిసరని కూడా డిమాండు ముందుకొచ్చింది. ఇందుకోసం 17(బి) అనే ఒక కొత్త నిబంధన అదనంగా చేర్చబడింది. ఆ రియాక్టర్ ఆపరేటర్లే గాక దాన్ని సరఫరాదార్లు కూడా పరిహారం చెల్లింపునకు బాధ్యత వహించాలని ఆ నిబంధనలో పొందుపర్చబడింది. 17(బి)ని మార్చడం ద్వారా ఈ చట్టాన్ని నీరుగార్చాలని ప్రభుత్వం ప్రయత్నించింది గానీ ప్రధానంగా వామపక్ష ఎంపీల గట్టి ప్రతిఘటన వల్ల ఆ పని చేయడంలో విఫలమైంది. ఆ సమయంలో ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరగడానికి దారితీసిన ముఖ్యమైన అంశం ఒకటి వుంది. భోపాల్ విష వాయు లీక్ దురంతానికి బలైన వేలాది మంది బాధితులకు యూనియన్ కార్బయిడ్ కంపెనీ నుంచి మరింత పరిహారం ఇప్పించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించడమే ఆ విధంగా ఒత్తిడి పెరగడానికి కారణమైంది. చట్టం ప్రకారం అలాంటి డిమాండుకు ఆస్కారమే లేదని కోర్టు అభిప్రాయపడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత కొద్ది నెలల్లోనే జపాన్‌లో ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించింది. దాంతో కఠినమైన అణు పరిహార చట్టం అవసరం మరింతగా ముందుకొచ్చింది. 17(బి) వంటి నిర్దిష్టమైన నిబంధనలే లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు విదేశాల్లోని అణు పరికరాల సరఫరాదార్లు భారం వహించేలా చేయడం సాధ్యం కాదని భావించబడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత విదేశాలలోని ముఖ్యంగా అమెరికాలోని అణు రియాక్టర్ల ఉత్పత్తిదార్లు వాటిని అమ్మడానికి గానీ ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి గానీ తిరస్కరించారు. సరఫరాదారులే పరిహార బాధ్యత స్వీకరించాలన్న నిబంధన అంతర్జాతీయ సూత్రాలకూ కాంట్రాక్టరు బాధ్యతలకు వ్యతిరేకమని వారు వాదించారు. విదేశీ కంపెనీలు తీసుకున్న ఈ వైఖరే భారత దేశంలో విదేశీ అణు రియాక్టర్ల స్థాపన నిర్వహణకు ప్రధాన ఆటంకమైంది. ఈ విధంగా సరఫరాదారు బాధ్యత వహించాలనే అంశాన్ని తోసిరాజనడానికి తర్వాతి సంవత్సరాలలో రకరకాల ప్రయత్నాలు జరిగాయి. 2015లో అమెరికా అధ్యక్షుడు ఒబామా బారత దేశం వచ్చినపుడు మోడీ ప్రభుత్వం క్లండా చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదనే వైఖరికే కట్టుబడింది. కావాలంటే మొత్తంగా ప్రమాద నిర్వహణ బాధ్యతలు చూడటానికి భారత అణు బీమా సమ్మిళిత నిధి ఏర్పాటు చేయవచ్చని సూచించింది. అయితే దీనికి కూడా విదేశీ అణు రియాక్టర్ల సరఫరాదారుల నుంచి సానుకూల స్పందన రాలేదు. క్లండా చట్టాన్ని సవరించవలసిందిగా అమెరికా ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ఒత్తిడికి చివరకు మోడీ సర్కారు లొంగిపోయింది. అణు రియాక్టర్ల నిర్మాణం, నిర్వహణ చేసేందుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించడమంటే అణు ప్రమాదాలకు అవకాశం మరింత పెంచుకోవడమే. ఇప్పటి వరకూ అణు రియాక్టర్లు ప్రభుత్వ రంగంలోనే భారత అణు శక్తి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వాటికి భద్రతా ప్రమాణాలు బాగా పాటించిన చరిత్ర వుంది. ఒకసారి గనక అణు ఇంధన ప్లాంట్లు ప్రైవేటు రంగం చేతుల్లోకి వచ్చేస్తే క్లండా చట్టం సవరణ వల్ల ఖరీదైన విదేశీ అణు రియాక్టర్ల సరఫరాకు అవకాశం కలిగిస్తుంది. అప్పుడు ప్రమాదం జరిగితే ఆ బాధ్యత మొత్తం వాటి యజమానులే చూసుకోవలసి వుంటుంది. అంతిమంగా దాని భారం, బాధ్యత భారత ప్రభుత్వంపైనే పడుతుంది. విదేశీ సరఫరాదార్లు ఎలాంటి బాధ్యత లేకుండా తప్పించుకోగలుగుతారు. ఆ సమయంలో ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరగడానికి దారితీసిన ముఖ్యమైన అంశం ఒకటి వుంది. భోపాల్ విష వాయు లీక్ దురంతానికి బలైన వేలాది మంది బాధితులకు యూనియన్ కార్బయిడ్ కంపెనీ నుంచి మరింత పరిహారం ఇప్పించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించడమే ఆ విధంగా ఒత్తిడి పెరగడానికి కారణమైంది. చట్టం ప్రకారం అలాంటి డిమాండుకు ఆస్కారమే లేదని కోర్టు అభిప్రాయపడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత కొద్ది నెలల్లోనే జపాన్‌లో ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించింది. దాంతో కఠినమైన అణు పరిహార చట్టం అవసరం మరింతగా ముందుకొచ్చింది. 17(బి) వంటి నిర్దిష్టమైన నిబంధనలే లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు విదేశాల్లోని అణు పరికరాల సరఫరాదార్లు భారం వహించేలా చేయడం సాధ్యం కాదని భావించబడింది. క్లండా బిల్లును పార్లమెంటు చర్చించినప్పుడు ప్రమాదం బాధ్యత సరఫరాదారులపై వుండాలన్న నిబంధనను బిజెపి బలపర్చింది. కానీ ఇప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం ఆ వాగ్దానం నుంచి తప్పుకుంటున్నది. ఆ విధంగా చేయడం వల్ల భారతీయుల ప్రాణాలు పోయినా పట్టించుకోవలసిన అవసరం లేదనే సంకేతం పంపిస్తున్నది.

## లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో

# అక్రమ ఇసుక నిల్వలు

### ఇసుక కుప్పలను సీజ్ చేసిన ఆర్ఐ శివకుమార్, మరియు గ్రామ, సెక్రెటరీ





కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ని, హేమచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో ముర్రేడు వాగు నుండి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా జరుగుతుతుంది, గత వారం రోజుల నుండి వివిధ పత్రికలలో వార్తలు ప్రచురింపబడుతున్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు అప్రమత్తమై హేమచంద్రపురం వాగులో కుప్పలు కుప్పలుగా డంపింగ్ చేసిన ఇసుకను ఆర్ ఐ శివకుమార్ ఆధ్వర్యంలో, పంచనామ నిర్వహించి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలోకి తరలించడం జరిగింది, గత వారం రోజుల నుంచి తెలంగాణ దినపత్రికలో వస్తున్నటు వంటి వార్తలు కి స్పందించి, ఈరోజు రెవిన్యూ సిబ్బంది, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు, ఇకనుంచి వాగులో నుంచి ఇసుక తరలిస్తే కేసులు బుక్ చేస్తామని, అక్రమ ఇసుక దళారులను హెచ్చరిక చేసినారు, ఈ యొక్క కార్యక్రమంలో, లక్ష్మీదేవి పల్లి, ఆర్ఐ శివకుమార్ గ్రామపంచాయతీ సెక్రటరీ, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

## పాండురంగాపురంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుక :హాజరైన రమేష్ రాథోడ్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో పాండురంగాపురంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుక జరిగింది, ఈ కార్యక్రమం సేవాలాల్ సేన నాయకులు అంగోత్ నగేష్,ఇస్లావత్ బాలు,గుగులోత్ భద్రు, బానోత్ భరత్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంకు అతిధిగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,( ట్రైబల్ వెల్ఫేర్ ) టీఎస్ టి డబ్ల్యూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి రాములు నాయక్, హిరణ్ గాంధీ ఏటీవో హాజరైనారు, ఈ సందర్భంలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం మహా బోగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ పూజ కార్యక్రమం గోర్ శిక్వాడి రాష్ట్ర నాయకులు బానోత్ భోజ్య నాయక్ నిర్వహించారు, మహాత్మా గాంధీ గారి కంటే ముందే అహింస, సత్యం పలకటం, గో సంరక్షణ, మత మార్పిడి చేయకుడదని, మందు. మాంసానికి దూరంగా ఉండాలని చెప్పిన



మహా నీయుడు సేవాలాల్ మహారాజ్ అనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు,,. ఈ సందర్భంగా అంగోత్ నగేష్ అమ్మ మంగమ్మ గారి జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీ నిర్వహించారు,ఈ కార్యక్రమం లో ఉపేందర్ ధర్మాసోత్, వెంకట్ బానోత్, మంగీలాల్ డిఈ కేటీపియస్, లక్ష్మోజీ, ఇస్లావత్ దేవి మాజీ సర్పంచ్ ,ఈశ్వర్ నాయక్, జబరులాల్, పంతులు, మాలోత్ హరిలాల్ వీరేందర్ శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవవేడుకలు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ): ఈ రోజు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద మహవీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగ నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ లంబాడిల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం మహనియుడి 286వ జయంతి సందర్భంగా సేవాలల్ ఆశయాల సాధన కోసం ముందుకు సాగాలని జాతి హక్కుల కోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి బంజారా బిడ్డ కృషిచేసి వాటిని భావితరాలకు ధించాలని అందుకోసం జాతిని ఐక్యతకు కృషి చేయాలని గోర్ బోలిని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని సంస్కృతి సంప్రదాయ పరిరక్షణ ప్రభుత్వం చేయూతనియాలని ప్రతి నియోజకవర్గాల్లో సేవాలాల్ బంజార భవనాలు నిర్మించాలని ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి ఏజెన్సీలో 100 % ఉద్యోగ నియమకాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నూనవత్ బాలాజీ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు పూర్ణచంద్ర నాయక్, నవీన్ నాయక్,భాస్కర్ నాయక్, శ్రీనివాస నాయక్, గాంధీ, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెంలో జరిగే, టి యు సి ఐ

# జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ):కొత్తగూడెం, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం టియుసిఐ ఆఫీసులో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ జిల్లా మహాసభ ఆదివారం కొత్తగూడెం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో, జరుగుతుందన్నారు. ప్రారంభ ఉపన్యాసకులుగా, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య గారు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం గారు, ప్రధాన వక్తగా, టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం గారు పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ప్రధానంగా జిల్లాలో కార్మిక పునాది కలిగినటువంటి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టి యు సి ఐ నూతన కార్మిక సంఘమైన ప్పటికీ, ఈ జిల్లా పారిశ్రామిక ప్రాంతమైనటువంటి మణుగూరు కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు గుండాల టేకులపల్లి తదితర మండలాల్లో కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ మహాసభకు సింగరేణి, మున్సిపల్, గ్రామపంచాయతీ, కేటీపీఎస్, బిటిపిఎస్, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆటో అండ్ మోటార్, ప్రభుత్వ ఆసుపత్రులు, కస్తూరిబాగాంధీ, భవన నిర్మాణం,హమాలీ తదితర కార్మికులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ మహాసభలో ప్రధానంగా మోడీ కార్మివిధానాలకుకు వ్యతిరేకంగా చట్టసవరణలకు వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కొరకు కనీస వేతనం 26,000 ఇయ్యాలని, ముఖ్యమంత్రి



గారి హామీ ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ మహాసభలో చర్చించి పోరాట కర్తవ్యాలను రూపొందించు కొనేందుకు జరుగుతుందన్నారు. ఈ మహాసభలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు కోశాధికారి పెద్దబోయిన సతీష్, జిల్లా నాయకులు రాజశేఖర్ సుందర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

ఇట్లు
పెద్ద బోయిన సతీష్
జిల్లా కోశాధికారి
కొత్తగూడెం

## జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించిన బంజారా సంఘం నాయకులు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ):శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి ఆహ్వాన పత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అధికారి జితేష్ వి పటిల్ ని బంజారా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 17 తారీఖున లక్ష్మి దేవిపల్లి మండలం, ఎదురు గడ్డ గ్రామ పంచాయతీ నందు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని కోరడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండ హాజరువుతానని తెలిపారు. ఈ కార్యక్రమం లో లంబాడి ఐక్యవేదిక జేఏసీ , లావుడియా ప్రసాద్ నాయక్ జూంకిలాల్ నాయక్ , లాలు నాయక్ , టీచర్ బాలు నాయక్ , గూగుల్ బాలు నాయక్ , ధరావత్ నాగరాజు నాయక్ గూగుల్ మోహన్ నాయక్ నాయక్ పాల్గొన్నారు




## పోసానిపేట-తండ్రియాల మధ్య రోడ్డుకు మరమ్మత్తులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15:జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామం నుంచి తండ్రియాల గ్రామం వరకు తారు రోడ్డుపై ఏర్పడిన గుంతలకు శనివారం మరమ్మతులు చేపట్టారు మహాశివరాత్రి సందర్భంగా కోరుట్ల నుంచి వేములవాడ వెళ్లే భక్తులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో గుంతల వల్ల ఇబ్బంది ఉంటుందని రోడ్డు భవనాల శాఖ అధికారులు తారు రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు చేయించారు గుంతల రోడ్డు సమస్య తీరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 15 సుజాతనగర్ మండలం (తెలంగాణ పత్రిక ) ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామంలో బాల బ్రహ్మచారి, సంఘసంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు, శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కోమటిపల్లి గ్రామ పెద్దలు భూక్య సక్రియ నాయక్ సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు నాయక్ కోమటిపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ భూక్య భీమా నాయక్ మూడ్ భీమ్లా నాయక్ భూక్య శ్రీను భూక్య రవి భూక్య రాజేష్ లావుడ్యా జబ్బర్ లకావత్ శ్రీను గారు, భూక్య వెంకటేష్ భూక్య రాంబాబు భూక్య చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సనాశిరేనికి గోల్డ్ మెడల్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఏ జెడ్ సి)కోర్సులో 9.69 మార్కులతో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన భువనగిరి పట్టణానికి చెందిన అల్లైడ్ మెడికల్ యాజమాని మహమ్మద్ సర్వర్ కూతురు సనాషరీన్ కి ఈరోజు హైదరాబాద్ ఎక్సిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతులో మీదుగా గోల్డ్ మెడల్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సనా షీరిన్ కి కాలేజ్ యాజమాన్యం,మైనార్టీస్ డెవలప్మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాఫీజ్ వసీం, తల్లిదండ్రులు మరియు బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసి సనా శీరిన్ ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )కొత్తగూడెం నియోజకవర్గం , పాల్వంచ మండలం,పెద్దమ్మతల్లి గుడి వద్ద సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నందు ముళ్ళపాటి నాగేశ్వరరావు (లేటు) పద్మావతి ల కుమారుడు ముళ్ళపాటి వినోద్ వెడ్స్ సాయి ఉషశ్రీ వివాహ వేడుకకు హాజరయి నూతన వధూవరులని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగాజయరాం , వెంకట్,బాబురావు, మురళి,సాయి,చందూ బందుమిత్రులు పాల్గొన్నారు.

## సెక్స్ వర్కర్లకు రక్త పరీక్షలు




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15 నగరంలోని కేసీఆర్ కాలనీలో పలువురు సెక్క్ వర్కర్లకు శనివారం రక్త పరీక్షలు నిర్వహించారు. స్నేహ సొసైటీ, శ్రీరాజరాజేశ్వరి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సెక్స్ వర్కర్లతో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి, పీడీ సిద్దయ్య, న్యూరో వైద్యులు రవితేజ, హెచ్ఐవీ జిల్లా కోఆర్డినేటర్ రవి గౌడ్, డీఎస్ఆర్సీ కౌన్సిలర్ వరలక్ష్మి, సంపూర్ణ సురక్ష కేంద్ర కో ఆర్డినేటర్ స్రవంతి పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ ను ముట్టడించిన హమాలీలు

## దొంగలు అని నిందలు వేయడం పై మండిపడ్డ హమాలీలు

### మధ్యాహ్నం వరకు స్తంభించిన పసుపు క్రయ, విక్రయాలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15 : నిజామాబాద్ మార్కెట్ యార్డ్ వ్యవహారం రచ్చగా మారింది. శనివారం మార్కెట్ యార్డులో దాదాపు రెండు గంటల పాటు హమాలీల ధర్నా చేశారు.. గత కొద్ది రోజుల నుండి నిజామాబాద్ మార్కెట్ కమిటీకి, కార్మికులకు మధ్య నెలకొన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమున్నాయి.. మార్కెట్ యార్డ్ లో ఉన్న అన్ని సంఘాల కార్మికులు మార్కెట్ కమిటీ చైర్మన్ కి వ్యతిరేకంగా ధర్నా చేయడం చర్చకు దారితీసింది. నిజామాబాద్ మార్కెట్ యార్డులో శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కార్మికులు పసుపు దొంగతనం చేస్తున్నారని విషయంపై కార్మికులు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. ఒక దశలో చైర్మన్ వచ్చి మాట్లాడినంత వరకు తగ్గేదేలే అంటూ కార్మికులు మొండిచేయడంతో పసుపు విక్రయాలపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రైతు ఆరుగాలం పండించిన పంట ను మార్కెట్ యార్డుకు తీసుకొస్తే మార్కెట్ కమిటీ ధర నిర్ణయించిన తర్వాత రైతును పక్కన కూర్చోబెట్టి పంటను సరైన విధంగా తూకం చేసి రైతును సంతోషంగా ఇంటికి పంపించే కార్మికుల పట్ల దొంగతనాలు మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొంతమంది మార్కెట్ యార్డ్ పాలకవర్గంలో కొంతమంది సభ్యులు కార్మికులను మార్కెట్ యార్డును ఆబాసు పాల్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని దానిలో భాగంగా కార్మికులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమను దొంగలుగా చిత్రీకరించిన వ్యక్తులు బహిరంగంగానే క్షమాపణ చెప్పాలని డిమా చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాత్రి రెండు గంటల అంటున్నారని చైర్మన్ ఇప్పటివరకు ఎంతమంది దొంగలనుపట్టుకున్నారు తెలుపాలని అన్నారు. మార్కెట్ యార్డులో కార్మికులు దాదాపు 40, 50 సంవత్సరాల నుంచి రైతులు సేవలు అందిస్తున్నారు కాబట్టి జిల్లా నుండి కాకుండా పక్క జిల్లా నుంచి కూడా రైతులు తమ పండించిన పంటలు యార్డుకు తీసుకొస్తున్నారని పంట యార్డుకు తీసుకొచ్చిన మొదటి రోజు తూకం కాకపోయినా రైతులు కార్మికుల పై నమ్మకంతో పంటను అక్కడే వదిలేసి వెళ్తున్నారని తిరిగి మరుసటి రోజు వచ్చి తూకం వేయించుకుంటున్నారని వెల్లడించారు. అంత నమ్మకంగా ఉండే కార్మికులకు కార్మికులపై నిందలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అసలు కార్మికులపై దొంగలుగా నిందలు మోపాల్సిన అవసరం ఎందుకొచ్చిందో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులతో మాట్లాడడానికి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డిని కార్మికులు ముట్టడించారు. అప్పటికి ఆగ్రహంతో ఉన్న కార్మికులు సెక్యూరిటీ ఇన్చార్జ్ శ్రీనివాస్ పై దాడి చేయడంతో పోలీసులు శ్రీనివాసులు ను పోలీసు వాహ నంలో అక్కడి నుంచి తీసుకెళ్లారు. మధ్యాహ్న అనంతరం మార్కెట్ యార్డులు పసుపు క్రయ విక్రయాలు యధావిధిగా కొనసాగాయి.

# ఆటో వాళ్లని పల్టీ కొట్టిస్తున్న కాంగ్రెస్ పాలన

## చేసిన వాగ్దానం తప్పడం కాంగ్రెస్ పార్టీకి కొత్తమీ కాదు

### - కొత్త సీసాలో పాతసార లా ఉన్న కాంగ్రెస్ పాలన - ఢిల్లీ ఎన్నికల ఫలితాలను చూసుకొని కాంగ్రెస్ పద్ధతి మార్చుకోవాలని హితువు- కంచర్ల జమలయ్య రాష్ట్ర అధ్యక్షులు ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక) ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను మరవడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదని అధికారం లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చినాక ఒక మాట చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ఈ దేశానికి స్వతంత్రం సిద్ధించినప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేంద్రంలో 15 సంవత్సరాలు వివిధ రాష్ట్రాలలో తమ ఉనికి లేకుండా పోతున్న అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్ పాలన పద్ధతి మారకపోవడం విచారకరమని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల చమలయ్య ఆవేదన వ్యక్తం చేశార15 ఫిబ్రవరి శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర జే ఏ సీ పిలుపులో భాగంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం దగ్గర నిరసన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే ఆటో డ్రైవర్లకు 12,000 అమలు చేయాలని ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ఆటోలకి థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మొదటి ప్రాధాన్యత ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని వారి సంక్షేమం కోసం ఆలోచన చేయాలని ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు, తక్షణమే ఆటో డ్రైవర్లకి ఇస్తానన్న సంవత్సరానికి 12000 ఇవ్వకపోతే భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అబ్బులు, పాష, నరసింహ, లక్ష్మణ్, రామరాజు, విజ్జి, కన్న, చింటూ, బడుగు భాస్కర్, బాబు జాని, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల గుడిసెల తొలగింపు పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, ఎటపాక మండల కమిటీ



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఎటపాక మండల కేంద్రంలో, లక్ష్మీదేవి పేట గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఆదివాసులు గుడిసెలు వేసుకొని జీవిస్తుండగా,గత అర్ధ రాత్రి సమయంలోఎమ్మార్వో సమక్షంలో పోలీస్ బెటాలియన్ సహకారం తీసుకొని, బుల్డోజర్లతో ఆదివాసి గుడిసెలను అత్యంత దారుణంగా పాచవికంగా కూల్చివేయటం దారుణమైన చర్యగా పరిగణిస్తున్నామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకత్వం తీవ్రంగా ఖండించారు, ఈ సందర్భంగా గుడిసెలు పీకి వేసిన స్థలంలోకి వెళ్లి గోడును వినటం జరిగింది, ఈ సందర్భంగా వాళ్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, బొక్క విఘ్నేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మహిళ భద్రాచలం మండల అధ్యక్షురాలు, గుండె,సుహాసిని మాదిగ, జరిగిన సంఘటనను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆదివాసీలు చట్టబద్ధంగా రాజ్యాంగాన్ని అనుసరించి గౌరవించి పోతున్నారని అదే ఆదివాసులు ప్రతిఘటిస్తే వేరేలా ఉంటుందని వారు హెచ్చరించారు, ఇప్పటికైనా అదే స్థలంలో గుడిసెలను నిర్మాణం చేయాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమాలు ఉంటాయని వారు తెలిపారు, ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో భూమిపై సర్వ అధికారాలు ఉన్నా కూడా ప్రభుత్వ యంత్రాంగం అనాలోచిత నిర్ణయాలుసరైనవి కాదని వారు పేర్కొన్నారు, ఆదివాసుల గుడిసెలకు ఆదివాసులకు రక్షణ కావాలని ఆదివాసుల ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మద్దతు ఆదివాసులకు ఉంటుందని,అలాగే ఈ విషయాన్ని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఈ విషయాన్ని తీసుకెళ్తామని ఆదివాసులకు అండదండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లాఅధికార, ప్రతినిధి,తెల్లం సమ్మక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యవాణి, ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండలమహిళ ప్రధాన కార్యదర్శి తిప్పనపల్లి,సమత ,,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొక్క రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి మోడీ కి క్షమాపణ చెప్పాలి

### చంద్రుగొండ మాజీ మండల అధ్యక్షులు భోగి కృష్ణయ్య డిమాండ్



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంద్రుగొండ మండల కేంద్రంలో.భారత ప్రధాని నరేంద్ర మోడీ బీసీ కాదంటూ దేశ ప్రధాని ని ఉద్దేశిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు అనుచిత వ్యాఖ్యలు చేయటం బాధాకరం . ఒక ముఖ్యమంత్రి హోదా స్థానంలో ఉన్న వారు దేశ ప్రధాని గురించి ఇలా మాట్లాడటం అంటే ఇంతకంటే దిగజారుడుతనం లేదు. గతంలో కూడా భారత రాష్ట్రపతి ని అవమానిచే విధంగా కొందరు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మాట్లాడినారు. బహుశా నరేంద్ర మోడీ ని తిడితేనో విమర్శిస్తేనో రాహుల్ గాంధీ, సోనియా గాంధీల వద్ద మంచి పేరు వస్తుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు అనుకుంటా. ఒక దేశ ప్రధానిని అవమానిచడం అంటే యావత్ దేశాన్ని అవమానిచడమే. నరేంద్ర మోడీ సామాజిక వర్గాన్ని 1994 లోనే అక్కడి రాష్ట్ర ప్రభుత్వము బీసీలుగా పరిగణించింది. అప్పుడు ఆ రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్న విషయం రేవంత్ రెడ్డి కి తెలియకపోవటం హాస్యాస్పదం. అయినా ఒక వ్యక్తి యొక్క కులం లేదా మతాన్ని నిర్దేశించడానికిరేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిపదవిని చేపట్టారా? అధికారం లోకి వచ్చి సంవత్సరం దాటు తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదు. అదేవిధంగా ఇటీవల కులగణన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో కులగణను చేసి ఉద్దేశపూర్వకంగానే బీసీ సామాజిక వర్గాలను తక్కువ చేసి చూపించింది గాక ఒక బీసీ ప్రధానిని బీసీ కాదు అంటూ యావత్ బీసీ సామాజిక వర్గాలను అవమానించే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కులాలు మతాలు అంటూ రాష్ట్ర ప్రజలను కుల మతాలుగా విభజించే పని మానుకోని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా పరిపాలించాలని కోరుతున్నాం. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కి క్షమాపణ చెప్పాలని కూడా డిమాండ్ చేస్తున్నాను.

# ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15:తంగళ్ళపల్లి మండలంలోని (డబుల్ బెడ్ రూమ్) కేసీఆర్ నగర్ ను గ్రామపంచాయతీ చెయ్యాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవో లక్ష్మీనారాయణకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ కేసీఆర్ నగర్ లో సుమారు 3వేల పైచిలుకు జనాభా ఉందని కచ్చితంగా గ్రామపంచాయతీ గా చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కేసీఆర్ నగర్ ను గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసీఆర్ నగర్ వాసులకు ఓటు హక్కును కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, మండల ఉపాధ్యక్షుడు సిలివేరీ ప్రశాంత్, మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, కెసిఆర్ నగర్ కాలనీ భూత్ అధ్యక్షుడు కటకం మధుసూదన్, అట్టిపాముల గణేష్ పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాము

### దూపటి వెంకటేష్ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15కామ్రేడ్ ధర్మ భిక్షం గజయంతి సందర్భంగా శనివారం రోజున ఆలేరు మండల కేంద్రము లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించనైనది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ భిక్షం గారు భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి,వాటి పరిష్కారం కోసం కృషి చేశాడాని, కల్లు గీతకార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడి గా కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పని చేసి, హర్రాజు మములలు రద్దుకై, చెట్టు పన్ను,అడ్డపన్ను రద్దుకై, ఎమ్మెల్యే గా,ఎంపీగా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్మించిన గొప్ప వ్యక్తి ధర్మ భిక్షం గారు అని అన్నారు.ఆ మహనీయుని స్ఫూర్తితో గీత కార్మికుల హక్కు లకై, గీత కార్మికుల సంక్షేమము కోసం బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ,సేఫ్టీ మోకులు సొసైటిలో ఉన్న ప్రతి సభ్యుడికి ఇవ్వాలని,గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్సు గ్రే షియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు కోరుకోప్పుల కిష్టయ్య,నల్ల మాస తులసయ్య,రైతు సంఘం నాయకులు పిక్క గణేశ్,బహుజన నాయకులు తుంగ కుమార్,కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు దూపటి లింగయ్య,ఆరె బాలరాజు,సూధగాని రాజయ్య,గ్యార భాస్కర్,రాజయ్య,సత్తయ్య సోమయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు

# సెల్ఫోన్ దొంగ అరెస్టు రిమైండర్ తరలింపు

### ఎల్లారెడ్డిపేట మండలం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15: మండలంలోనిరాగట్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సెల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఎస్ఐ రమాకాంత్ అన్నారు. రాగట్లపల్లి గ్రామానికి చెందిన మందటి రాము తండ్రి లచ్చయ్య కులం యాదవ అను అతని వరుసకు కొడుకు అయినటువంటి నూకల సాయి వంశీ తండ్రి లచ్చయ్య 13వ తారీకు రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రిలో కడుపునొప్పి కోసం వైద్య చికిత్సలకై హాస్పిటల్లో అడ్మిట్ అయ్యాడు 13వ తారీకు నాడు రాత్రి 8:30కు సాయి వంశీ యొక్క అప్పో రేణు మొబైల్ ఫోను సుమారు దాని విలువ 25 వేల రూపాయలు బెడ్డు పైన పెట్టి బాత్ రూమ్ కి వెళ్లి వచ్చేసరికి ఎవరో ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఎస్సై తన సిబ్బందితోయుక్తంగా
ఈరోజు అనగా 14వ తారీఖున కొత్త బస్టాండ్లో వాహనతనిఖీ చేస్తుండగా ఎల్లారెడ్డిపే ట మండలం తిమ్మాపూర్ గ్రామా నికి చెందిన బొడ్డు నిఖిల్ తండ్రి నరసయ్య కులము ఎస్సీ అను అతని అనుమానం వచ్చి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి విచారించగా సెల్ ఫోన్ దొంగలు ఇచ్చినట్లు తెలిపినాడు. అట్టి ఫోన్ ఒప్పో రేణు లెవెన్ ఫోన్ స్వాధీనం చేసుకుని దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు

# బాబాసాహెబ్ అంబేద్కర్ చేప్పినట్లు కులాంతర వివాహాలు కుల రహిత సమాజ స్థాపనకు బాటలు

### - కులాంతర వివాహాల ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి-కులాంతర వివాహాల ప్రోత్సాహం 10 లక్షలకు పెంచాలి-కులాంతర వివాహాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహించాలి- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 15):బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు కులాంతర వివాహాలు కుల రహిత సమాజ స్థాపనకు బాటలు వేస్తాయని కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ కు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారుకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) అధ్వర్యంలో సంగారెడ్డి సుందరయ్య భవన్ లో కులంతార వివాహీతుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కెవిపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగింది కులాంతర వివాహాల జంటలకు వారిని శాలువాతో సన్మానించి అభినందించడం జరిగిందిఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ భారత దేశంలోనే ఉందని అన్నారు రాజ్యాంగమే కుల నిర్మూలనకు తన లక్ష్యంగా ప్రకటించుకుంటే దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని అన్నారు. కులంతార వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మాత్రమే జీవో నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇస్తుందని బిసి మైనార్టీ ట్రైబుల్ డిపార్ట్మెంట్లు ప్రోత్సాహం ఇవ్వడంలేదని అన్నారు కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఒక శాతం ప్రాధాన్యత నివ్వాలని ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు కులంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులం కాకుండా వేరే ఏ కులంలో వివాహం చేసుకున్న జంటలకు అందరికీ 10 లక్షల రూపాయలు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల పై దాడులు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి అని సగటున్న ప్రతిరోజు ఐదు దాడులు జరుగుతున్నాయని దీనివల్ల దేశంలో తెలంగాణ రాష్ట్రం దళితులపై దాడుల్లో ఆరవ స్థానంలో ఉందని అట్రాసిటీ చట్టం చిత్తశుద్ధితో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కృష్ణ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది కె సుభాష్ సామాజిక ఉద్యమ కారుడు జి బస్వరాజు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ దాస్ కెజికెఎస్ జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ నాయకులు దత్తు నితిన్ కులాంతర వివాహిత జంటలు వెంకట్ సుమలత అనిల్ లావణ్య తదితరులు పాల్గొన్నరు

# ఉప్పల్ మిని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సంక్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్య సంపదా నాట్యం సంస్థ గురువులు తొగర్చేడు వరుణ్ శర్మా సురేఖ సాయి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. మూషిక వాహన, ఝుమ్ ఝుమ్ తనను, మరకత మణిమయ, మహేశ్వరి, భామాకలాపం, దేవ దేవం , బ్రహ్మాంజలి, ఐయిగిరి నందిని, ముద్దుగారే, గణనాయక, అదివో అల్లదిగో, రామాయణ శబ్దం, నమశ్శివాయతేయ్, లలిత హారతి, గరుడ గమన అంశాలను కళాకారులూ ప్రజ్వల, అక్షర, శంకర, ప్రీతీ, నవనీత, అమృత శ్రీ రమ్య, శ్రీనిధి, అధ్యశ్రీ, నివాసిని, మణిదీపిక, హంసిని, మోక్ష, సాయి ఇషిక , సహస్ర మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. రచయిత పి ఎన్ మూర్తి ప్రముఖ నాట్యగురువులు రమణిసిద్ధి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## చంద్రుగొండ కేజీబీవీలో విద్యార్థినీలపై ఎలుకల దాడిపై విచారణ జరిపించాలి:ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక) ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మందా నాగకృష్ణ, బయ్యా అభిమన్యు డిఈఓ గారితో మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలోని కేజీబీవీ బాలికల హాస్టల్ లో విద్యార్థులను బుధవారం రాత్రి నిద్రిస్తున్న క్రమంలో కాళ్లపై ఎలుకలు దాడి గురించి విచారణ జరిపించాలని అన్నారు . పరిశుభ్రత లేకుండా హాస్టల్లో ఎలుకల సంచారాన్ని పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలపై ఎలుకలు దాడి చేస్తున్నాయి. స్థానిక అధికారులు హాస్టల్లో ఎలుకల సంచారాన్ని నివారించడానికి కావలసిన టువంటి చర్యలు తీసుకోవాలి. స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత వెళ్లి పరిశీలించిన ఎలు కల నివారణకు కావలసినటువంటి చర్యలు తీసుకోలేదు. అలాగే హాస్టల్లో కోతులు సంచరిస్తూ విద్యార్థినీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, విద్యార్థినీల దుస్తులతో ఆడుకుంటున్నాయి. కావున కేజీబీవీలో ఈ సమస్యలను పరిష్కరించి మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి బోదెబోయిన సాయి పాల్గొన్నారు.

## అమ్మట్రస్టు చేయూత.... -25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



పాలకుర్తి, ఫిబ్రవరి 15(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణపురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన తూడి నాగన్న అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి 25 కేజీల బియ్యం కూరగాయలు నిత్యావసరాలు రూ.1000 ల నగదు అందజేయడం జరిగింది.ప్రముఖ వ్యాపారవేత్త కడుదుల మానస నిరంజన్ రెడ్డి పెళ్ళిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి, చిలకాని భాస్కర్, సినియర్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టు బండిపెల్లి మధు మరియు మృతుడి కుటుంబసభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కల సంరక్షణ కొరకై అవగాహన సదస్సు




గంగాధర ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం గర్శకుర్తి ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అనే సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో కోటి మొక్కలను నాటి వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టింది.గర్శకుర్తి గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి ఒక పెద్ద మర్రిచెట్టును మాతృ వృక్షంగా ఎంపిక చేసుకోనీ వాటిని ఎలా రక్షించుకోవాలి అనే అంశం పై సంస్థ ప్రతినిధులు అనుదీప్, రవి లు అవగాహన కల్పించారు. అనంతరం యంగ్ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా పుడమి నాయకులను ఎన్నుకోన్నా రు. ఈ కార్యాక్రమంలో మెంటర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శశికాంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఇనుముల రవిందర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు .

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వృక్షార్చన మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )మన తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా..గ్రీనిండియా ఛాలెంజ్ మన సంతోష్ అన్న ఆదేశాలమేరకు (వృర్ణర్చన) అని మూడు మోకాలు నాటూతం అని పిలుపు ఇవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అనిల్ రవి,గౌతంప్రసాద్, పవన్,ప్రవీణ్ ,ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పుట్టినరోజు

# గుర్తుగా మొక్కలు నాటుదాం..

## నల్గొండ ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి



నేరేడుచర్ల (సూర్యపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 15బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17 న ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కెసిఆర్‌కు కానుక ఇవ్వాలని డి సి సి బి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి పిలుపునిచ్చారు శనివారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పట్టణ ఆఫీస్ నందు హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ,కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహించే వృక్షార్చనలో భాగంగా మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులు మరియు గ్రామాల్లోని యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు,ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చినారు నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యతను వారే తీసుకోవాలని కోరారు,బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేపట్టిన హరితహారం లో కోట్లాది మొక్కలు నాటడంతో నేడు తెలంగాణలో పచ్చదనం పెరిగింది అన్నారు,అడవుల విస్తీర్ణం పెరగడంలో కేసిఆర్ కృషి ఎంతో ఉందని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్ బాబు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపాలు నవీన్ కుమార్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు,అరిబండి సురేష్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు,లింగయ్య,మాజీ గ్రంథాల చైర్మన్ గుర్రం మార్కండేయ,చిట్యాల శ్రీనివాస్,షేక్ హుస్సేన్,ఇనుపాల పిచ్చిరెడ్డి,శ్రీను నాయక్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

# చూపిన మార్గంలో అందరు నడవాలి

## - రాథోడ్ రవీందర్

కొమురంభీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 15:తెలంగాణ పత్రిక లింగాపూర్ మండల్ కేంద్రం లోని జగదాంబ ఆలయంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం లో మాట్లాడుతూ బంజారా లు ఐక్యంగా ఉండి చెడు వ్యస్నాలకు దూరంగా ఉండి విద్యా అభివృద్ధి బాటలో ఉండాలని చెప్పారు ఈ నెల 22 శనివారం రోజున బంజారాల అఖండ స్వర్గీయ సంత్.శ్రీ.డా. రామారావ్ బాపూ మహారాజ్ ప్రియ శిష్యుడు దీక్షాగురు ప్రేమ్సింగ్ బాపూ మహారాజ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరుగుతుందని మాట్లాడుతూ బంజారా ప్రజలు, సేవాలాల్ భక్తులు , ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రతి ఇంటి నుండి బంజారా సోదరులు సతి సమేతంగా తరలివచ్చి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ జాతరకు భారీ ఎత్తునహాజరుకావాలని కోరారు.కార్యక్రమం లో



భారతీయ దిక్ష గురు శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలోలో జరిగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు కు బంజారాలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలనీ కోరారు,అదే విధంగా రేపు బాసర సరస్వతి దేవస్థానం పుణ్యక్షేత్రం యందు జరగు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయం తి ఉత్సవాలు కూడా విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు,రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు బాధవత్ శివప్రసాద్ నాయక్ లింగాపూర్ గ్రామ నాయక్ కిరణ్, కార్భారీ రాథోడ్ శివాలల్,మందిరం పూజారి రాథోడ్ మంగులాల్, ఆడే నరేందర్ మహారాజ్ రాథోడ్ బలిరామ్, జాదవ్. గణపత్, జాదవ్ జాదూ, జాదవ్ సకారం, జాదవ్ ప్రేమసింగ్, ఆడే హసీరామ్, ఆడే బన్సీ, జాదవ్ రమేష్, జాదవ్ గణేష్, రాథోడ్ వినోద్, రాథోడ్ రవీందర్ సమస్త లింగాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎలిగేడు మండలంలో జిల్లా పంచాయతీ అధికారి సమీక్ష సమావేశం - బుచ్చయ్య





ఎలిగేడు, ఫిబ్రవరి15, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య పర్యటించి సీగ్రిగేషన్ షెడ్లలో కంపోస్ట్ తయారు విధానం దాని వాడకం వాడకం, గ్రామాలలో పైప్ లైన్ లీకేజీలు పనులు పరిశీలించడం, నర్సరీని సందర్శించడం, పారిశుద్ధ పనులు పరిశీలించి తగు సూచనలు చేయడం తదుపరి ఎలిగేడు గ్రామపంచాయతీలో ఎలిగేడు, జూలపల్లి కార్యదర్శులతో పంచాయతీ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ఇంటి పన్నులు 100% వసూలు పూర్తి చేసి ఆన్లైన్ చేయాలని, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాబోయే వేసవి కాలం దృశ మంచి నీటి సమస్యలు ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామంలో ఏమైనా పైపులైను లీకేజీ సమస్యలు ఇతర ఏమైనా ఉంటే త్వరగా గుర్తించి పనులు పూర్తి చేయాలని, కంపోస్ట్ షెడ్డు లలో సేంద్రియ ఎరువుల తయారు చేయాలని గ్రామపంచాయతీల ఆడిట్ కి సంబంధించినవి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ రికార్డులు అన్ని ఎప్పటికప్పుడు పూర్తిగా అప్డేట్ చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీ ఓ ఎండి ఆరిఫ్, జూలపల్లి ఎంపీ ఓ అనిల్ రెడ్డి, ఎలిగేడు ,జూలపల్లి పంచాయతీ కార్యదర్శులు ఈ పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# 20న చలో హైదరాబాద్ న్యూ డెమోక్రసీ

భద్రాద్రి కొత్తగూడెం 15 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక)ఆరు గ్యారంటీల అమలు కోసం,ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ ప్రచారం.ఆర్ గ్యారంటీ ఇలా అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కరించాలని ప్రజాస్వామిక హక్కులని కాపాడాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సుజాతనగర్ లో ప్రచార నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, భారత కార్మిక సంఘాల సమాఖ్య(%×ఖీఖ%) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్, మాట్లాడుతూ ఈ జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఈ జిల్లాకు ఇవ్వకుండా ముగ్గురు మంత్రులు బయటకు తరలిస్తున్నారని ఇది రైతులకు అన్యాయం చేయడమేనని వారన్నారు.పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న రైతులకి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. ఈ జిల్లాలో రైతంగమంతా వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు అన్నారు కార్మికులకు వారి హక్కుల కోసం వారి సంరక్షణ కోసం సంక్షేమ బోర్డు లో ఏర్పాటు చేయాలని అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని



వారు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకి జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు ప్రజలందరికీ ఇవ్వాలని అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని,మహాలక్ష్మి,గృహలక్ష్మి లాంటి పథకాల అమలు చేయాలని వారు అన్నారు.పంటలు పండిస్తున్న రైతులకు రుణమాఫీ చేయాలని,సబ్సిడీ ఇవ్వాలని,కౌలు రైతులకు,ఆటో డ్రైవర్లకు 12000 ఇవ్వాలని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుకై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో లోపం ఫైన్ వేసిన ఉప్పల్ జిహెచ్ఎంసి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక ) డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో రామంతపూర్‌లోని శ్రీ కనకదుర్గ వైన్ షాప్ సమీపంలోని దుకాణాలపై కఠినమైన చర్యలు తీసుకున్నారు, ఎందుకంటే చుట్టుపక్కల ప్రాంతంలో పరిశుభ్రత పరిస్థితులను నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారు వారి ప్రాంగణం ముందు చెత్తను ఎత్తివేయకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడింది. ఉప్పల్ సర్కిల్, జిహెచ్ఎంసి వైన్ షాప్ సమీపంలోని దుకాణాలను తక్షణమే స్వాధీనం చేసుకుని, రూ. 10000/- జరిమానా విధించింది. అప్పటి నుండి బార్ జరిమానా చెల్లించింది సీజ్ ఎత్తివేయబడింది.ఉప్పల్ సర్కిల్ ప్రాంతంలోని అన్ని సంస్థలు తమ ప్రాంగణంలో చుట్టుపక్కల సరైన పరిశుభ్రత పారిశుధ్యాన్ని నిర్వహించాలని జిహెచ్ఎంసి హెచ్చరించింది, లేకపోతే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు

## బండారి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో శనివారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి ని, నీలం రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

## ఘనంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 15)గిరిజనుల ఆరాధ్య దైవంబంజారాల ఆత్మీయ గురువుసంస్కృతి పరిరక్షణకు పాటుపడిసద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు గారి ఆదేశాల మేరకు సేవాలాల్ మహారాజ్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి మండల పార్టీ అధ్యక్షులు ప్రభు యాదవ్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల పద్మజ బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి పరమేశర్ పాటిల్ అనేగుంట గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం దిడిగి గ్రామ పార్టీ అధ్యక్షులు ఈరన్న పటేల్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పా నాయకులు టేకుమట్ల గణేష్ చంద్రయ్య తదితరులు

## సర్వార్ ఫ్యామిలీ దాబా ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న బీజేపీ సీనియర్ లీడర్ జ్యోతి పండాల్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 15) జహీరాబాద్ పట్టణంలో నిన్న రాత్రి జరిగిన సర్వార్ ఫ్యామిలీ దాబా మరియు వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. మొహ్మద్ ఫిర్దౌస్ సర్వార్ గారు జ్యోతి పండాల్ నీ సన్మానించారు అలాగే జ్యోతి పండాల్ కూడా ఫిర్దౌస్ గారిని సన్మానించి పూల బుకే తో శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఫిర్దౌస్ గారు చూపించిన ఆదరాభిమానాలకు గౌరవానికి జ్యోతి పండాల్ ధన్యవాదాలు తెలియజేశారు

## రికార్డులు తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామ పంచాయతీ రికార్డులను సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో గల నర్సరీ నీ సందర్శించి పలుసూచనలు చేశారు. మొక్కలకు ఎటువంటి హాని జరగకుండా రక్షణ కల్పించాలని, మొక్కల పూర్తి సంరక్షణ కు బాధ్యత వహిం చాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఇంటి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ ఆంజనేయులు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ శైలజ, ఆర్ ఐ రామారావు, సెక్రటరీ శ్వేత, పాల్గొన్నారు



# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక)ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు కాంగ్రెస్ చేసిన వాగ్దానాల ప్రకారం సంవత్సరమునకు రూ 12 వెయ్యిలు, చెల్లించాలని, వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఐ జిల్లా నాయకులు సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ వర్కర్స్ ఫెడరేషన్ జేఏసీ సంఘాల పిలుపుమేరకు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, సీతారాం, మాట్లాడుతూ గత ప్రభుత్వం విధానాల ఫలితంగా ఆదాయాలు తగ్గితే, నేటి ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కనిపించటం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్మికులకు సంవత్సరమునకు రూ 12 వేల రూపాయలను వెంటనే అమలుపరచాలని. ఆదాయాలు కోల్పోయి నా ఆటో కార్మికులు నెలసరి వాయిదాలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆటో కార్మికులను ఆదుకోవాలని, అట్లాగే ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజా పంపిణీ ద్వారా 18 రకాల నిత్యవసర సరుకులను అందివ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ జానీ మియా, కృష్ణ,నారాయణ,ఎం కరుణాకర్, శ్రీను, దానియేలు, శివ, రాంబాబు, లింగయ్య, జనార్దన్ రెడ్డి, గోపి,కరుణాకర్, సతీష్,లాల్, రఫీ,లింగ రాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ల పదవీ కాలం పొడగింపు



చిగురుమామిడి,ఫిబ్రవరి15 (తెలంగాణ పత్రిక):ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో 6నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.తమ పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,ఇట్టి నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,దుద్దిల్ల శ్రీధర్ బాబు కు చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకొల రాజయ్య, చిటుమల్ల శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,బండి లక్ష్మి,తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి,అందె స్వామి,పెరాల లక్ష్మి,మాచమల్ల లక్ష్మి లు ఉన్నారు.

## 36,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచనపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో, గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి కాంగ్రెస్ కమిటీ సభ్యుల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు.36,500 కొమురెల్లి బాలకృష్ణారెడ్డికి మరియు 16 వేల రూపాయలు సాధు రామ్ రెడ్డికి అందజేసినారు.ఈ కార్యక్రమంలో డేగల అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి, ఎడమ నర్సిరెడ్డి,వంగాల కుమార్, కొలిచేలిపి అంజయ్య,సాదు మల్లారెడ్డి, ఈరపాక నరసింహ, జక్కవరమ్మ,రావి భారతమ్మ,రాములమ్మ,ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ తండ పెద్దమనుషుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని జగదంబ ఆలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది . గిరిజన ఆరాధ్య దేవుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు ఇచ్చిన ఆలోచన విధానాలను కొని ఆడడం జరిగింది. గిరిజనులను గోర్ బంజారాలను నీటి ప్రభాకర్ ప్రభావిత ప్రాంతాలలో నివసించాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా పశువు సంపదను పెంచాలని కోరడం జరిగింది. మద్యం మాంసాలను గిరిజనులు లోను కావద్దని కోరడం జరిగిందని గిరిజన నాయకులు పేర్కొన్నారు. తదనంతరం భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ భాస్కర్ నాయక్ రాజు నాయక్ బాబురావు నాయక్ మున్సింగ్ నాయక్ తండా పెద్దమనుషులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు ఆకారం అరుణ్ కుమార్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) హబ్సిగూడ డివిజన్ లో ని ఆలయ కమిటీ వెలుగుట్ట బంజారా దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వారు నిర్వహించిన మహా భోగ్ బండార్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ పటేల్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబెర్స్ దర్మేందర్ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్, వాసు నాయక్, రాము నాయక్, మల్లు నాయక్ మరియు కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ లీడర్లు సుధాకర్ రెడ్డి, మురళి ,రాజు రఘు, సబ్బీర్, సుమన్ నాయకులు పాలుగోన్నారు.



# గిరిజన దార్శనికుడు సేవాలాల్ -లంబాడీల ఉద్దీపనం ఆరాధ్యదైవం సేవాలాల్

**-తాండలనుస్థాపించిన తత్వవేత్త -మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15: గిరిజన దార్శనికుడు సంత్ సేవాలాల్ 286వ జయంతిని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ సంచార జీవితం గడిపే బంజారాలకు అద్భుత జీవన మార్గాలను బోధించి స్థిర నివాసం ఏర్పరచుకునే లా చేసి వారిలో చైతన్యాన్ని ఉద్దీపనం చేసి ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేయించింది సంత్ సేవాలాల్. అందుకే ఆయనను బంజారలు భగత్ స్వరూపంగా భావిస్తారు అవతార పురుషుడిగా సామాజిక క్రాంతి వీరుడిగా తమ ఆరాధ్య దైవంగా పూజిస్తారు. సంత్ సేవాలాల్ బాల్యం నుంచి ఆధ్యాత్మిక చింతన ఎక్కువ పశు పోషణ లంబాడీల మరియు ఇతర ప్రజల కోసం దేశంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ తనతోపాటు ఉన్న అందరికీ జీవన సూత్రాలు నేర్పించేవారు సన్ మార్గాలను వివరించేవారు ఆదర్శవంతమైన జీవనం గడిపేందుకు అనేక తండాలను స్థాపించారు వ్యవసాయంపై అవగాహన మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించే వారు హింసకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. హైదరాబాద్ నగరం కలరా వ్యాధి వ్యాపించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో బంజారాలు నివసిస్తున్న ప్రాంతం లో ఎలాంటి కలరా వ్యాధి లేకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేసిన నిజాం ప్రభువు సేవాలాల్ ని పిలిపించి ఎక్కడ మేర మాకు పూజలు చేయించిన తరువాత హైదరాబాదు నగరం మొత్తం కలరా నుంచి దూరం అయిన సందర్భంలో సేవాలాల్ భక్తుడు అయిపోయాడు నిజాం ప్రభువు నల్లమల్ల అడవుల్లో ఉన్న అమ్రాబాద్ మన్ననూర్ పీఠభూమి పైన కూడా కొంతకాలం సేవాలాల్ జీవించి అక్కడ మేలు జాతి ఆవులను పశుసంపదను అభివృద్ధి చేయడం వలన ఇప్పటికీ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలలో ఎనలేని పశు సంపద ఉన్నది దీనికి ప్రధాన కారణం సేవాలాల్ సంత్ సేవాలాల్ భక్త కబీర్ మీరాబాయి సంత్ రవిదాస్ బసవేశ్వరుడు దున్న ఇద్దాసు వీరబ్రహ్మం మొదలైన మహనీయులు జన చైతన్యం కోసం సమాజ హితం కోసం అంటరానితనం మూఢాచారాలు ధూమపానం మద్యపానం చెడు వ్యసనాలు మొదలైన అంశాలపై ప్రజలను అప్పటి పాలకులను సన్మార్గంలో నడిపించడానికి చేసిన బోధనలు వల్ల ప్రజల్లో ఎంతో మార్పు వచ్చింది కావున మనం మహనీయులు చూపిన దారిలో నడవాలని సమాజ హితం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజ చారి జిల్లా ఎస్ఎస్సి మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు తెలంగాణ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలేమియ, కళాకారుడు, మీదిండ్ల కృష్ణయ్య, వాల్మీకి సంఘం నాయకులు తిరుపతయ్య నాయుడు, రఘునాయుడు గంగపుత్ర సంఘం నాయకుడు మద్దిలేటి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, సత్యం చారి, మాధవచారి, గంగాధర్ చారి తదితరులు పాల్గొన్నార

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి

**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.-జగన్నాథపురంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండల పరిధిలోని. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాథపురంలో, బహుజనుల పూజారుల, శివసత్తుల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బాబురావు, ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగా సీతారాములు హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని



కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఆర్టిఏ బోర్డు సభ్యులు జోషి, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగాజయరాం, బానోత్ కుమార్, బానోత్ బాలాజీ, బోడా వాలు, బోడా శివ, మాళోత్ శ్రీకాంత్, మాళోత్ వెంకటేష్, దారావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు

## సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా

**- రాజీనామా చేసి మళ్ళీ గెలవండి కేటీఆర్ కు సవాల్ విసిరిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**- కాళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి%ి% ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి కొడుకులు బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఖాయమని ఆయన సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు. వచ్చే



స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

## కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి



నల్లబెల్లి ఫీబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) మరణించిన వారికి మౌనం పాటించిన సీఆర్పీ ఉద్యోగులు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో శుక్రవారం మధ్యాహ్నం మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలో సిఆర్పిలుగా పనిచేస్తున్న. మా తోటి సమగ్ర శిక్ష ఉద్యోగులు అకాల మరణం చెందారని తెలియచేయుటకు మేము చింతిస్తున్నాము. ప్రతిరోజు లాగానే వారు పాఠశాలల్లో విధులు ముగించుకొని. మండల విద్యా వనరుల కేంద్రానికి వస్తున్న క్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న ఆటో ద్విచక్ర వాహనంపై వస్తున్న మా ఇద్దరు సిఆర్పిలు రమేష్ శ్రీనివాస్ ఇరువురు మరణించారు వారి ఆత్మ శాంతించాలని మౌనం పాటించడం. మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులైన రమేష్ శ్రీనివాస్ కుటుంబాలకు ప్రభుత్వము 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని. వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు సుద్దాల ఆనందం డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలములోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కేజీబీవీ ఎస్ఓ, ఏ. సునీత, జ్యోతి శ్రీ మాత, రవి,విజయ్ మండలంలోని ఎస్ఎస్ఎ ఉద్యోగులందరూ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్...



హుజురాబాద్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జ్ రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు రాధాకృష్ణ వేణుగోపాల్ భర్త అయితే సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15( తెలంగాణ పత్రిక) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ప్రధానంగా రోడ్డు , ఓపెన్ జిమ్ , కమ్యూనిటీ హాల్ మొదలగు సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అలాగే పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట గ్రామంలో వారసంత ప్రారంభం

మల్లాపూర్ ఫిబ్రవరి 15 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ లోని మొగిలిపేట గ్రామం లోవిడిసి సభ్యుల వారి ఆధ్వర్యంలో ప్రతి శనివారం రోజున వార సంత ( అంగడి ) ప్రారంభంఅయ్యింది.దీనిని రైతులు వినియోగించుకోవాలని ప్రతివారం జరిగే సంతలో అన్ని రకాల వెజిటబుల్స్ అందు బాటులో ఉంటాయని ఇందుకోసం ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సి అవసరం లేదు అని,పురుగు మందులేని కూరగాయలను ప్రోత్సహించాలని ,ఆరోగ్య దృశ్య ఆది ఎంతో అవసరం అని.సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే తక్కువ ధరలో విక్రయించాలని గ్రామ అభివృద్ధి సబ్యులు కోరారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు

# పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### - సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ- సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు ప్రతి గ్రామాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు.శనివారం సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం తీగుల్ గ్రామంలోని ఆరుట్ల భవన్లో జరిగిన తీగుల్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూనే పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలను, ఎన్నో ఫలితాలను దేశ ప్రజలకు అందించిందన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందాలని కూడు, గూడు కోసం అనేక పోరాటాల నిర్వహించిందన్నారు.దేశంలో ప్రస్తుతం పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ ప్రజల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని, ప్రజల ఆర్థిక స్థితిగతులు చిన్నా భిన్నమవుతున్నాయన్నారు. పేదరికం పెరిగిపోతుందని, బీజేపీ పాలనలో బడా కార్పొరేట్ శక్తులకు ఉన్న ప్రాధాన్యత, సామాన్య ప్రజలకు రైతులకు అందడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి పరిపాలనపై పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఏ పార్టీకి లేని చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉన్నదని నాడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం సిపిఐ పోరాటం చేసిందని ఆయన అన్నారు. నాటి నుంచి నేటి వరకు పాలకులు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను గ్రామ, గ్రామాన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల కార్యదర్శి నరసింహ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, స్వర్గం రాజేశం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బేల్దే బిక్షపతి నాయకులు పోషన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15:రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత పార్టీ శ్రేణులు తీసుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలో నిర్వహించిన ఆత్మకూరు మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిల్వ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడంతో హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్, 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తూ జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలుగా చెప్పుకున్నారని ఆరోపించారు.అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని చెప్పారు.దేశం లో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టడం జరిగిందని,ఈ కులగణన ను బీఆర్ఎస్,బిజెపి పార్టీ లు తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చటాలన్నారు.

## సుస్థిర భవిష్యత్తు కోసం

# పునాదులు వేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్..

- ప్లాస్టిక్ నివారణ చర్యలు తీసుకోవాలి.
- పర్యావరణం కొరకు సైనికులుగా పనిచేయాలి.
- భావితరాలకు ప్రాణవాయువును అందించాలి..
- రెవల్యూషన్ సంస్థకు అభినందనలు.
- మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ.





హుజురాబాద్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ నియోజకవర్గం శంకరపట్నం మండలం తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడుతూ సుస్థిర భవిష్యత్తు కోసం పునాదులు వేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థకు అభినందనలు తెలిపారు.పర్యావరణ లో భాగంగా ప్రతి మొక్కను కాపాడి భావితరాలకు ప్రాణవాయువును అందించాల్సిన బాధ్యత మీదే అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణం కోరకుపనిచేస్తూన్న సి జి ఆర్ సంస్థకు మీరందరూ భాగస్వాములై ప్రకృతిని,భూమాత ను కాపాడుటలో భాగస్వాములై పర్యావరణం కొరకు సైనికులుగా పనిచేయడం అభినందనీయమని అన్నారు.మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం పుడమి నాయకులను ఎన్నుకొని బాడ్జి ప్రధానం చేశారు. మాతృ వృక్షం ను సన్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్,సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్ మెంటార్ టీచర్ శ్రీనివాస్, ఉపాధ్యాయబృందం,స్కూల్ ఎర్త్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్

### - గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి

### - గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటిన బిఆర్ఎస్ శ్రేణులు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక): ఈ నెల 17వ తేదీన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పునస్కరించుకొని జోగినపల్లి సంతోష్ కుమార్ ఏర్పాటుచేసిన గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన లో భాగంగా శనివారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున వృక్షాలను నాటారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో అగ్రగామిగా నిలపటంతో పాటు, ప్రతి తెలంగాణ బిడ్డకు అభివృద్ధి సంక్షేమాన్ని నేరుగా అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కేసీఆర్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, కేసీఆర్ కు 71 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ కు భగవంతుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని భగవంతునితో కోరుకుంటున్నామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున చెట్లను నాటడం జరుగుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కేసీఆర్ జన్మదినం రోజున ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రం, ఎల్లయ్య హజ్ కమిటీ మాజీ మెంబర్ జాఫర్, వర్గల్ మాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ఖాన్, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మ రికంటి కనకయ్య, గుంటుకు రాజు, శ్యామల మల్లేశం, అత్తిలి శ్రీనివాస్, బొగ్గుల చందు, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఉమర్, నాయకులు పాల రమేష్ గౌడ్ అహ్మద్, కరీం, తదితరులున్నారు.

# అంబరాన్ని అంటిన సంత్ సేవాలాల్ 286 వ జయంతి సంబరాలు :కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక ) చిల్కానగర్ చౌరస్తాలో తుల్జా భవాని లంబాడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొర్య కృష్ణా నాయక్ వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామన్నారు . హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నాం. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి. మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను కెసిఆర్ నెరవేర్చారన్నారు . గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారు గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను కెసిఆర్ చేపట్టారని అన్నారు అదేవిధంగా ఈ పర్వదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తుల్జా భవాని లంబాడి వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రభుత్వానికి సెలవుదినంగా ప్రకటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పత్లావత్ చంద్రబోస్ ,సుమన్ నాయక్, బోనత్ సంతు , కొర్య రమేష్, సునీల్ నాయక్ ,వాసు నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్, హనీఫ్, అశోక్ ముదిరాజ్, శ్యామ్, మొదలగు వారు పాల్గొన్నారు

# జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు మరియు కాలనీలు,కమ్యూనిటీ లలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

### సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు :

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### - సింగిల్ విండో చైర్మన్ ల పదవీకాలం పొడిగింపు పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### - చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్



చారకొండ: రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. సింగిల్ విండో చైర్మన్ ల పదవి కాలం ఈ నెల 14వ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ల పదవి కాలం ఆరు నెలల వరకు పెంచడం హర్షం వ్యక్తం చేశారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సహకారం బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి అండగా నిలుస్తుంది అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. సహకార సంఘం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కోసం దీర్ఘకాలిక , స్వల్పకాలిక రుణాలను అందిస్తుందన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తుందని , సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిరంతరం రైతుల పక్షాన ఉండి రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు అందించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు గుండె కొండలయ్య గౌడ్ , జగన్మోహన్ ఉన్నారు.

# 1వ వార్డు లో పలుచోట్ల మట్టి రోడ్ల మరమ్మతులు



నర్సంపేట ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చేయించిన తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం .ఈ సంధ్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం మాదన్నపేట రోడ్డు చర్చి నుండి ఎం సిపిఐయు కాలనీ వాసులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలుసార్లు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. మునిసిపల్ అధికారులకు తెలియజేయగానే డిసెంబర్ నెలలో రెండు సిమెంట్ పైపులు చర్చి దగ్గర వెయ్యడం జరిగింది. కానీ జెసిబి రిపేర్ ఉండడం వల్ల రోడ్డు మరమ్మతు చేయించి సిమెంట్ పైపులు వేయడం నిలిపివేయడం జరిగినది అని అన్నారు .ప్రజలు ఇబ్బంది పడుతున్నాడంతో అట్టి పైపులను వెంటనే వేసి మరమ్మతులు చేయాలని మున్సిపల్ ఏ ఈ ని శానిటేషన్ ఇన్స్పెక్టర్ కి సమాచారం ఇవ్వడంతో.వెంటనే జెసిబి పంపించడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు మరమతు చేయించి.వర్షపు నీరు సజావుగా పోవుటకై సిమెంట్ పైపులు వేయడం జరిగింది అని అన్నారు.అదే విధంగా గతంలో 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ వేశారు కానీ ఎం సి పి ఐ యు గుడిసె వాసుల దగ్గర మరియు కొన్ని చోట్ల వెయ్యలేదు నాకు సమాచారం ఇవ్వగా.మిషన్ భగీరథ ఏఈ తో మాట్లాడి ఎక్కడైతే మిషన్ భగీరథ పనులు జరగలేదో అక్కడ కొత్త పైప్ లైన్లు వేయించడం జరిగింది అని వేసవి కాలంలో వారికి ఎలాంటి నీటి కొరత లేకుండా చేస్తాం అని తెలియచేశారు.ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి ధన్యవాదాలు తెలుపుతూ. సంతోషం వ్యక్తం జరిగింది. స్థానిక కౌన్సిలర్ ప్రజలతో మాట్లాడుతూ మీకు ఎలాంటి అవసరం ఉన్న మీ ముందు ఉంటానని ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీలో ఒక కుటుంబ సభ్యునిగా ఉంటానని వార్డు ప్రజలకు తెలియజేయడం జరిగింది.



## ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి 6కోట్ల26లక్షల నిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్‌కు మరొకసారి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా అభివృద్ధి పనులకు రూ. 6కోట్ల 26లక్షలు నిధులొచ్చాయి. డివిజన్‌లోని సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి డివిజన్‌లో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల గురించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోనే భారీగా మంజూరయ్యాయి.సీఎం రేవంత్ రెడ్డి సహకారం తోనే మరొకసారి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్‌గా నేను, డివిజన్ ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు

## పారుతున్న బిక్కేరు వాగును సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15 మోత్కురు మండల కేంద్రంలో గలగలా పారుతున్న బిక్కేరు వాగును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు.గుండాల మండలం నుండి మోత్కురు మీదుగా ఆత్మకూరు మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న సందర్భంగా గంధమల్ల నుండి విడుదల అయిన నీరు బిక్కేరు వాగును తాకగా రైతులు సంతోషం తో వాగు వీక్షిస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారిని చూసి ఆగి రైతులతో మాట్లాడరు.దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు సార్లు ఈ వాగు ద్వారా మా పంట పొలాలు,గ్రామాల చేరువులకు నీళు అందిచినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేదశ్రీ ఐరన్ ట్రేడర్స్ భూమి పూజ.




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 15.అరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తొర్రూర్ ఎక్స్ రోడ్ లో,వేదశ్రీ ఐరన్ ట్రేడర్స్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి, బిజెపిపార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సిఎన్ రెడ్డి, జిల్లా కిసాన్ సేల్ జిల్లాకాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి,తుమ్మల శ్రీనివాస్, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, అరూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడతాల నాగరాజు,మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్,యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు,

## మెరుగైన వైద్యం అందించాలి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



నర్సంపేట ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గారైన గోగుల జయశ్రీ అస్వస్థకు గురై హైద్రాబాద్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డైరెక్టర్ కి సూచించిన కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం

### ఎమ్మెల్యే పాయం ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాహాయం

పినపాక, పిబ్రవరి 15,(తెలంగాణ పత్రిక )పినపాక మండలం సీతంపేట గ్రామం ఎస్ సి కాలనీ లోని పూస వెంకటేష్ పూరి గుడిసె శుక్రవారం సాయంత్రం సమయం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్లన మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయి ఆ కుటుంబం నష్టపోయింది. విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చరవానిలో బాధితుడితో మాట్లాడి తన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు 25 కేజీల బియ్యం, నిత్య అవసర సరుకులు, వంట పాత్రలు, 2 వేల రూపాయల నగదు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు..

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన ప్రారంభోత్సవ




చిగురుమామిడి,ఫిబ్రవరి15 (తెలంగాణ పత్రిక):టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవ పురస్కరించుకొని ఈరోజు సంస్థ యొక్క హెడ్ ఆఫ్ ఏజెన్సీ శ్రీ సితాకాంత మహాపాత్ర,సీనియర్ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ శ్రీ భరణి యారాడ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ శ్రీ దాత్రిక సాయినాథ్,డైరెక్టర్ ఆఫ్ ట్రైనింగ్ శ్రీ శ్యామ్ ప్రసాద్,కరీంనగర్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము సూర మేనేజింగ్ బిజినెస్ అసోసియేట్ కె జి నరేందర్ రావు ప్రారంభోత్సవం చేశారు దీన్ని పురస్కరించుకుని 600 అడ్వైజర్స్ పట్టణంలోని కమాన్ సర్కిల్ ఫార్చ్యూన్ మాల్ నుండి ఆర్టీసీ వర్క్ షాప్ వరకు ఇన్సూరెన్స్ అవగాహన పై బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది.సంస్థ యొక్క హెడ్ ఆఫ్ ఏజెన్సీ శ్రీ సితాకాంత మహాపాత్ర మాట్లాడుతూ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వారి యొక్క లక్ష్యం జనవరి ,ఫిబ్రవరి మార్చ్ నెలలో లక్ష భారతీయులకు భీమా కల్పిస్తామని సంకల్పం చేశారు ఈ సందర్భంగా గత సంవత్సరం 2024 సంవత్సరంలో కరీంనగర్ బ్రాంచ్ నుండి ఎండిఆర్టి ఘనత సాధించిన14మందికి పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి,ఆదర్శ్ కుమార్,చంద్రశేఖర్, వెంకటేష్ వర్మ ,మహేందర్,600 మంది అడ్వైజర్లు,లీడర్లు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

### రాజుల కొత్తపల్లిలో 21-23 వరకు క్రతవులు..

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 15: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి చారిత్రాత్మక మహిమాన్విత స్వయంభూహు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 21 నుంచి 23 వరకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ప్రతిష్టాచార్య బ్ర.శ్రీ వంకోజు జలేంద్రచార్యులు శనివారం తెలిపారు. 21న,మంగళ వాయిద్యాల మధ్య తోరణాలంకరణ తో క్రతవులు ప్రారంభిస్తారు.గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం,యాగశాల ప్రవేశం, పంచగ్రవ్యప్రాసనం, రక్షాబంధనం,రుత్వికుల దీక్ష ధారణ,పూజ అంకురార్పణ,అఖండ,బ్రహ్మ కల్పస్థాపనము,మృత్తికాస్నపనము, సర్వతోభద్ర మండలం,దేవతా పూజల ఆవాహనం,తీర్థ ప్రసాదములు నివేదనము,సాయంత్రం గ్రామోత్సవము ఉంటుందన్నారు. 22న 1108 రాగి బిందెలతో నూతన విగ్రహాలకు జలాభిషేకం, క్షీరాభిషేకం ,కుంకుమార్చన,ౕ హూమాధిక్రతవులు నిర్వహిస్తార న్నారు. 23న,యధావిధి పూజలనంతరం హెూమం,వాస్తు పూజ, పర్యజ్ఞీకరణము, పీఠ,గర్త పూజలు,రత్న న్యాసం, యంత్ర స్థాపన, ధాతున్యాసం, విగ్రహ ప్రతిష్టాపన, బీజాన్యాసం, కలాన్యాసం,నేత్రోన్మేళం, దృష్టిస్తాపనము, దేనుదర్శనము, కుష్మాం డస్ఫరనము,కళ్యాణము పూర్ణాహుతి, మహాశిర్వచనం,



మహాన్న ప్రసాదము తో పరిసమాప్తమవు తుంద న్నారు. గ్రామస్తుల తో సహా బంధుమిత్రదు లు,పరిసర గ్రామాల భక్తులు మహాక్ర తవులను తిలకించి, పులకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పదవీకాలం పొడిగింపు పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### - గోపు విజయ భాస్కర్ రెడ్డి.

ఎలిగేడు, ఫిబ్రవరి15, (తెలంగాణ పత్రిక) – రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రైతుల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నారని సొసైటీ చైర్మన్ గోకు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎలిగేడు సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, పదవీకాలం ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సొసైటీ కి పనిచేసే అదృష్టం చాలా సంతోషకరమని ఈ అవకాశాన్ని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, పొన్నం ప్రభాకర్కు, శ్రీధర్ బాబుకి, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి, ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక



కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అధ్యక్షులు గోపు విజయభాస్కర్ రెడ్డి, తాటిపల్లి రమేష్ బాబు, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతి గౌడ్, కనుకయ్య, మధుకర్, రాజిరెడ్డి, రాజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి కానరాని విద్యా వ్యవస్థ

**- తెలంగాణకు విద్యాశాఖ మంత్రి కేటాయించాలి-ఇష్టానుసారంగా పలు కేజీబీవీ పాఠశాల ఈమధ్య కాలంలో పలుచోట్ల ఎలుక దాడులైన పట్టించుకుని రాష్ట్ర ప్రభుత్వం-చంద్రుగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పిటి మేడం ని నియమించాలి-పలు హాస్టల్లో సందర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ**



చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక పిబ్రవరి15:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలోని పలు హాస్టలను మరియు పాఠశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్కూల్ బిల్డింగ్ సరిపోక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని అన్నారు పైన పెచ్చులు ఎప్పుడు పడతాయో తెలియని విధంగా ఉందని విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులపై ఎలుకల దాడి చేసిన విషయం తెలిసిందే సిబ్బందితో మాట్లాడే విద్యార్థుల ఆరోగ్య పరిచయం తెలుసుకున్నారు. కేజీబీవీ చంద్రుగొండలో ఇష్టానుసారంగా నడుస్తుందని అన్నారు. అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పిటి టీచర్లను నియమించాలని అన్నారు బెంచీలు ఏర్పాటు చేయాలి. విద్యార్థులు లోపల ఉంటే బయట కోతులు వచ్చి కరుస్తున్నాయని విద్యార్థులు తెలియజేశారు. విధంగా సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర స్పందించే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి ప్రదర్శన ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి తేజ,రామ్ , హేమంత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి మంత్రి ఉత్తమ్ ను ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక హుజూర్ నియోజక వర్గం ఇన్చార్జి నగర్ ఫిబ్రవరి 15: సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలకు హుజూర్నగర్ నియోజకవర్గ గిరిజన నాయకులు హైదరాబాద్ జల సౌదాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వానించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి గిరిజన నాయకులు ఆహ్వాన మేరకు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్ మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్ హుజూర్నగర్ నియోజవర్గ సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ బానోతు తులసి రామ్ నాయక్ మాజీ సర్పంచ్ మాలుతు భీముడు నాయక్ లకావత్ సైదులు పిసిసి అధికార పిసిసి అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్ తేజావత్ సైదులు సిరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భానోత్ నాగు నాయక్ నేలచెరువు వాస్తవ్యులు పద్మాబాయి లక్ష్మీబాయి వెంకటి నాయక్ మాజీ సర్పంచ్ వీడి నాయక్ మీసాల సైదా నాయక్ శ్రీను నాయక్ మఠంపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రే ప్రేమ్ నాయక్ బాలా నాయక్ మధు నాయక్ సౌమ్య నాగ చైతన్య రాముడు నాయక్ కో టోస్ నాయక్ మూడు నాగేశ్వరావు బిచ్చం నాయక్ లాలితండ బాలు నాయక్ కొండ నాయక్ ఎల్ఐసి కృష్ణా నాయక్ అడ్వకేట్ కృష్ణా నాయక్ ఏజిపి కిషన్ నాయక్ చరణ్ నాయక్ శోభన్ జయరాం నాయక్ డీలర్ నాగేందర్ రమేష్ నాయక్ ఆర్ఎంపి నరసింహ బాలాజీ నాయక్ గబ్రు నాయక్ ఈశ్వర్ నాయక్ శివాజీ రాథోడ్ సౌదాసు శీను మట్టపల్లి ధరావత్ గోవిందు నాయక్ శంకర్ నాయక్ రమేష్ నాయక్ గాంధీ గూగుల్ శీను స్వామి రాము నాగరాజు నాగేంద్రబాబు వస్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే






ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక): బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునిత లక్ష్మారెడ్డి శివంపేట మండలంలోని అల్లిపూర్ తండాలో జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం బంజారాలకు అన్ని విధాల అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారి యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రమణగౌడ్, శివంపేట మాజీ ఉపసర్పంచ్ రాజిపేట వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య పిఎంజి యువసేన సభ్యులు, శివంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ జన్మదినం సందర్బంగా ప్రత్యేక ప్రార్ధనలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా గజ్వేల్ గ్యారాషహీద్ దర్గాలో తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ప్రత్యేక ఫాతిహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దారా?న్, డైరెక్టర్లు వహీద్, నరసింహారెడ్డి, తంజిముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు మతిన్, సుఖేందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్ జంగం రమేష్ గౌడ్ శివారెడ్డి, అజ్గర్, షహీద్, జహంగీర్ కొడకండ్ల బాలు, నరేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15 రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాల సిద్ధులు గౌడ్ శనివారం ఉదయం తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన పాల సిద్ధులు గౌడ్ ప్రమాదవశాత్తు జారీ చెట్టుపైనుండి కిందపడ్డాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పాల సిద్ధులు గౌడ్ కు భార్య స్వాతి, ఇద్దరు కుమార్తెలు సిర, భావ్య, కుమారుడు రుద్ర గౌడ్ లు ఉన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న పాల సిద్ధులు గౌడ్ మృతిచెందడంతో గ్రామంలోని గౌడ సంఘం కులస్తుల తో పాటు, గ్రామ ప్రజలందరూ కంటతడి పెట్టుకున్నారు. గీత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం తగు సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15 రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ(69)వ జన్మదిన వేడుకలను శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, నుడా ఛైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రత్నాకర్, జావిద్ అక్రమ్, రామ్ భూపాల్, వేణురాజ్, లింగం, సుధాకర్ మీసాల, విక్కీయాదవ్, అరుణ్, కుద్దుస్, నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద శనివారం స్థానిక ఆర్యవైశ్య నాయకుడు బుద్ధ శంకరయ్య జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతు అన్నదానం మహా దానం అని, బుద్ధ శంకరయ్య జన్మదినం సందర్భంగా పులిహోర పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల మహేందర్, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి వెంకటేష్, ఉమేష్, ఉప్పల చంద్రశేఖర్, సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 15( తెలంగాణ పత్రిక) సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్దతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బందారొ , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ



ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉ ద్యోగులు పాల్గొన్నారు .

## గుర్రంబోడులో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి ఫిబ్రవరి 15సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గుర్రంపోడు తండా లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇటీ కార్యక్రమంలో గుర్రంపోడు తండా యువ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామావత్ హనుమా నాయక్ శివాజీ నాయక్ రవీందర్ నాయక్ నాగు నాయక్ సక్క నాయక్ సేవా నాయక్ బూడియా నాయక్ కుమార్ నాయక్ జగన్ నాయక్ బొడ్కా నాయక్ రమేష్ నాయక్ చందు నాయక్ సీత్రం నాయక్ హాతిరం నాయక్ బన్య నాయక్ శంకర్ నాయక్ మట్ట నాయక్ నరసింహ్మ నాయక్ మంగు నాయక్ గుడి చేర్మెన్ స్వామి నాయక్ లచ్చిరాం నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్షిప్ విజేత కరాటే వేణును సన్మానించిన లింగాల రవికుమార్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 15): హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 4 వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ పు ఛాంపియన్షిప్ 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ పోటీలలో విజేతగా నిలిచిన ఖమ్మం పట్టణానికి చెందిన కరాటే వేణును బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సంఘ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ ఆనంద్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు


## ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ మహొత్సవం ప్రప్రదమా దాత మాదాలపు రాజ్యలక్ష్మి చంద్రశేఖరం

నర్సంపేట ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణం యందు శనివారం ఉదయం శ్రీ శ్రీ ధర్మసస్య అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్ర శుభ ముహూర్తాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ ధర్మసస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు, మహా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోనూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్ సతీష్ శివాంకి ల పూజా నిర్వహణలో ప్రస్తుత పదునెట్టాంబడి అలంకరణలో 18 కలుశాలపై నూతన వస్త్ర పూల మాలలు కుంకుమ పసుపు గంగా అభిషేకాలతో స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి స్వామివారి నామ స్మరణ శరణు ఘోషతో పదినెట్టాంబడి పై అధిష్టానం చేయగా తేనె పాలు పెరుగు చక్కెర పలు రకాల పంచామృతాలు అభిషేకాలు చేయగా అలంకార ప్రియుడుగా పుష్పాభిషేకం చేస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ ఈరోజు ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని దాతగా మాదాపూర్ చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి లను అభినందిస్తూ తదుపరి ప్రతి మాసం యందు రాబోవు ఉత్తరాషాడ నక్షత్రం రోజున స్వామివారికి పడిపూజ మహానదనం నిర్వహించడం ఆలయ కమిటీ నిర్ణయాన్ని



అభినందిస్తూ విజయవంతం చేయాలని భక్తులను కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదారం చంద్రశేఖర్ గుప్తా రాజ్యలక్ష్మి సైఫా సురేష్ దొడ్డ రవీందర్ గుప్తా రాధిక,శ్రీరామ్ ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్ గుప్తా ఇరుకుల్లా కోటేశ్వర్ చకిలం కృష్ణమూర్తి శారద బొద్దుల దివాకర్ అనంతలరాం నారాయణ, మల్యాల రాజు శ్రీలత దొడ్డ వేణు ఆకుల ప్రభాకర్ బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము దాతలు భక్తులు పాల్గొన్నారు

## తుమ్మల యుగేందర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన 51 డివిజన్ ప్రజలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 15):-డివిజన్ బురాన్ పురం కనకదుర్గ కాలనీ లో రోడ్డు సమస్యలు తెలుసుకున్న తుమ్మల యుగేందర్ అన్న వెంటనే స్పందించి చెప్పిన వెంటనే రోడ్డు సమస్యలు తీర్చాడు గత బిఆర్ఎస్ పార్టీ 12 ఏళ్లగా పోరాడుతున్న స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం పట్టించుకోకపోవడంతో తుమ్మల యుగేంద్ర అన్న కి తెలియపరచటం జరిగింది వెంటనే స్పందించి రోడ్డు వేయించడం మరియు వాటర్ లైన్ సమస్యలు తీర్చారు ఎందుకు 51వ డివిజన్ ప్రజలు తుమ్మల యుగంధర్ అన్నగారికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్లు తుమ్మల యుగేందర్ అన్న సైన్యం జై కాంగ్రెస్ జై తుమ్మల

## పరీక్ష సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 15 రాజాపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో పరీక్షల వలన కలిగే ఒత్తిడిని జయించడం,ఒత్తిడి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం కార్యక్రమం నిర్వహించ్చారు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మానసిక చికిత్స నిపుణులు డాక్టర్ ప్రీతి స్వరూప్ పాల్గొని కళాశాల విద్యార్థులు పరీక్షల సమయంలో వ్యవహరించాల్సిన పద్ధతులు ఒత్తిడి జయించే మెళుకువల గురించి విద్యార్థులకు సూచనలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ప్రవీణ్ కుమార్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ పాల్గొన్నారు

## భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్‌కి రెడ్డి బిజినెస్ గ్రూప్ వారి డైరీ బహుకరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 15): భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రాంరెడ్డిని కలసిన ఖమ్మం జిల్లా రెడ్డి బిజినెస్ గ్రూప్ జిల్లా అధ్యక్షులు, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ఎల్ఐసి యండిఆర్టి సీనియర్ ఏజెంట్ అయిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రామిరెడ్డి మాట్లాడుతూ..భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే మొదటి సంవత్సరం బైపిసి లో 438/440బ్రాంచ్ నందు రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించి అద్భుత ఫలితాలతో శుభారంభం ఇచ్చింది అదేవిధంగా గత సంవత్సరం జరిగిన నీట్ ఫలితాలలో 43 మంది మెడికల్ సీట్లు సాధించే విధంగా చక్కటి శిక్షణ కార్యక్రమాన్ని అమలుపరిచి అద్భుత ఫలితాలు సాధించిన అగ్రగామి సంస్థల్లో ఒకటిగా నిలిచింది చక్కటి గ్రామీణ వాతావరణం లో బల్లేపల్లి నందు బాలికలకు పూర్తిస్థాయి ఏసీ క్యాంపస్ లో నిరంతర అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ యొక్క ప్రాంగణాన్ని పేరెంట్స్ ఎంతో అభినందిస్తున్నారు. మరొక క్యాంపస్ ఖమ్మం నడి బొడ్డున కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా విద్యార్థులకు దే స్కాలర్ క్యాంపస్ ని అదే విధంగా సర్దార్ పటేల్ స్టేడియం ఎదురుగా ఎమ్ఎస్ఆర్ బిల్డింగ్ నందు బాలుర క్యాంపస్ ను నిర్వహించడం జరుగుతున్నది చక్కటి భోజన వసతి లయబద్ధమైన శిక్షణా ప్రణాళిక అపార అనుభవం గల అధ్యాపక బృందం ఇంటిని మైమరిపించే భోజనంతో ఈ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ప్రతి తల్లిదండ్రులు వారి యొక్క ఆనందాన్ని ప్రతి క్షణం అభినందించడం ఈ యొక్క కళాశాల విశేషం ప్రతి తరగతికి 35 మంది విద్యార్థులతోనే ఈ కళాశాల నడపడానికి యాజమాన్యం నిర్ణయించడం ఆశ్చర్యానికి గురిచేసింది శ్రీ బండి రామిరెడ్డి ఫిజిక్స్ లెక్చరర్ గా విజయవాడ, హైదరాబాద్ లో ప్రముఖ విద్యాసంస్థల్లో పనిచేసిన 29 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఖమ్మం జిల్లాకు మెడికల్ సీట్లు తెప్పించాలని ధ్యేయం




తో ఒక దృఢ సంకల్పంతో ఈ అకాడమీ ని ప్రారంభించడం జరిగింది స్థాపించిన మొదటి సంవత్సరంలో అద్భుత ఫలితాలని చూసిన తల్లిదండ్రులు ఎంపీసీ గ్రూప్ ని కూడా ప్రారంభించమని అనేకమంది కోరిక మేరకు ఈ సంవత్సరం ఎంపీసీ బాలబాలికల కొరకు రెండు సెక్షన్లు ప్రారంభించడానికి యాజమాన్యం నిర్ణయం తీసుకుని ఐఐటి, జేఈఈ మెయిన్స్ సీట్ లక్ష్యసాధనగా కార్యక్రమం మరియు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని కళాశాల డైరెక్టర్ శ్రీమతి బండి శ్రీలత మరియు చైర్మన్ బండి రామిరెడ్డి తెలిపారు కళాశాలకు అత్యంత అనుభవం గల అధ్యాపక బృందం ఉందని వారి ద్వారా మెరుగైన శిక్షణ ఇచ్చి విద్యార్థుల్లో దాగివున్న సృజన నాత్మకతమైన విద్యను వెలికి తీసి ఉన్నతమైన ఇంజనీర్లుగా డాక్టర్లుగా మన ఖమ్మం జిల్లా ఖ్యాతిని పెంచే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం మరియు బండి రామిరెడ్డి ఛైర్మన్ బండి శ్రీలత డైరెక్టర్ , నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ అడ్వైజర్ మరికొందరు పాల్గొనడం జరిగింది.

## మద్యపానం తాగి డ్రైవ్ చేస్తే. ప్రాణాలతో చెలగాటమే. :ఎస్ఐ తిరుపతిరావు.



పినపాక, పిబ్రవరి 15(తెలంగాణ పత్రిక )అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో సాయంత్రం ఎస్ఐ తిరుపతిరావు వాహన తనిఖీలు%ు% డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు ఈ నేపథ్యంలో వాహనదారులతో ఎస్సై మాట్లాడుతూ 90% శాతం ప్రమాదాలు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలనే అని మీతో పాటు ఎదురుగా వచ్చే వాహనాలకు కూడా ప్రమాదమే అని ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పక ధరించాలని అలాగే మీ వాహనాలతో పాటే వాహన పత్రాలు ఉంచుకోవాలని మీ రక్షనే మా బాధ్యత అని వాహనదారులకు సూచించిన ఎస్ఐ తిరుపతిరావు.

## బంజారాలకు మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ -యాచారం మాజీ ఎంపీపీ రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్

యాచారం ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):-బంజారాలకు మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని యాచారం మాజీ ఎంపీపీ రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం యాచారం మండలం నక్కగుట్ట తండా గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆ మహిమాన్వితుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ మట్లాడుతు బంజారాల ఆరాధ్యదైవం,సంఘ సంస్కర్త,జాతి ఉన్నతికి కృషి చేసిన ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ అన్నారు. ఈ య్నెక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు విస్లావత్ భవ్ సింగ్,దేవుజా నాయక్,రాజు నాయక్,నంది నాయక్,భాస్కర్ నాయక్,కేతావత్ మహేష్,నరేష్,రామావత్ వినోద్ కుమార్,చంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### - యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ లు పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని, 99 కేజీల గంజాయి, మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని, దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. సమాజాన్ని బాగు చేయాలంటే అన్ని శాఖల సమన్వయం చాలా అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు.



## సహకార సంఘం పదవీకాలం 6 నెలలు పొడిగించినందుకు హర్షం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 15 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హుజూర్ నగర్ సంఘ కార్యాలయ ఆవరణలో అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్ సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు గడువు పెంచినందున రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డికి ,నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ ఆవరణలో డైరెక్టర్లు మరియు సంఘ సభ్యులు, రైతులతో కలిసి కేకును కట్ చేయడం జరిగింది. జక్కుల నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన 6 నెలలు రైతులకు సేవ చేసుకునే అదృష్టం కలిగినందుకు సంతోషిస్తున్నాను, ఈ పదవి కాలంలో రైతులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా అన్నివేళలా సహాయపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ కంచర్ల మధుసూదన్ రెడ్డి శ్రీమతి దేవారం మల్లీశ్వరి , శ్రీ గోసుల శ్రీను , శ్రీమతి జక్కుల మల్లమ్మ , శ్రీ కటారి శ్రీనివాస్ , శ్రీమతి కందుల పద్మ , శ్రీ మీసాల శ్యాంసుందర్, శ్రీ రాయల వెంకటేశ్వర్లు , సంఘ సభ్యులు మరియు రైతులు మరియు సంఘ కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సేవాలాల్ సన్మార్గాలు ఆచరణీయమైనవి

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**







తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎద్దుల బండి పై ఊరేగింపుగా గిరిజన మహిళలు, యువకులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ దేవాలాల్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని. ఇందుకు రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. గిరిజనులు కష్టపడే తత్వం గలవారని బి.సిలో ఉన్న బంజారాలను 1956 లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చారని, తద్వారా వారికి ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ పొందుతున్నారని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్ మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి.రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని దుర్వినియోగ పరిచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి,ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):గత ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, సేవాలాల్ వారసులుగా గిరిజన సబ్బండా జాతి మొత్తాన్ని తల ఎత్తుకునేలా గౌరవాన్ని కల్పిస్తే, శనివారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన పాలకుర్తి నియోజకవర్గస్థాయి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సావ కార్యక్రమం ఒక పార్టీ కార్యక్రమంల నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి గిరిజనుల పట్ల మీకున్న చిత్తశుద్ధి ఏంటో తేటతేల్లం అయ్యింది.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనుల ఓట్లతో గెలిచిన మీరు గిరిజనుల పట్ల వివక్ష చూపడం మీకు తగునా అని గిరిజన జాతి తరుపున మిమ్ములను అడగదల్చుకున్నాం... సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ ర్యాలీలో ఆధ్యాత్మిక పాటలతో ఊరేగింపు చేయాల్సిన మీరు, కనీసం అవగాహనా లేకుండా మీ పార్టీ(కాంగ్రెస్) పాటలతో డాన్స్ చేయడం గిరిజనులను అవమానానికి, అవహేళనకు గురి చేయడం ఇది మీకు న్యాయమేనా? అని గిరిజన జాతి అడుగుతున్న ప్రశ్నకి మీ దగ్గర సమాదానం ఉందాని అడుగుతున్నాం.ఈనాడు మీరు ఎమ్మెల్యేగా పాలకులుగా ఉన్నారంటే అది గిరిజనులు పుణ్యమనిగుర్తుంచుకోండి...లేదంటే అదే గిరిజన ఓట్లతో ఓడించి మిమ్మల్ని సాగానంపడం తథ్యం.గత బిఆర్ఎస్ ప్రభుత్వం బంజారా భవనం కోసం 4కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులను ప్రారంభించగా ప్రభుత్వం మారిన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరమ్ నిర్వహించిన జయంతి కార్యక్రమంలో 4 నెలల్లోనే బంజారా భవనం, సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని పూర్తి చేస్తానని మీరు ఇచ్చిన మాట మీరు మరిచిపోయారేమో గాని గిరిజన జాతి మర్చిపోలేదని గుర్తుచేస్తున్నాము. గిరిజన జాతి బిడ్డలను విస్మరిస్తే తథనుగుణంగా వచ్చే ఫలితాలు కూడ అలానే ఉంటాయానేది మీరు తెలుసుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ అధ్యక్షతన అంతర్జాతీయ విజేత కరాటే వేణుకు ఘన సన్మానం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 15): హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో ఫోర్త్ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే మరియు కుంఫు ఛాంపియన్స్ 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్త్యల్ అర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ టోర్నమెంట్లో మహారాష్ట్ర నేపాల్ భూటాన్ శ్రీలంక తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో నుండి 3000 మంది పాల్గొనగా ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘనవిజయం సాధించాడు మరియు తన కుమారుడు అభిషేక్ టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు వీరి విజయాల పట్ల ఖమ్మం జిల్లా గర్వకారణమని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకో ప్రతాప్ , జిల్లా సలహాదారులు కొరివి దయానందు, నగర అధ్యక్షులు తురక నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరు మల్లయ్య, కొరివి భాస్కర్,కొర్లపాటి చిరంజీవి, కొట్టే నాగేందర్, నవీన్ బాబు, తొగర భాస్కర్, కాసిమల్ల వెంకటేశ్వర్లు చింతమల్ల గురుమూర్తి, పిల్లి సురేందర్ నామ యేసురత్నం, జంగం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభలలో వలస నిరోధక చట్టాన్ని రూపొందించాలి

### జీ ఎస్ పీడిమాండ్



చర్ల ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) చర్ల మండల పరిధిలో ఉన్న సుబ్బంపేట పంచాయతీ, ఎదిర గుట్టల శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర కార్యదర్శి పూనేమ్ సాయి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు రాజ్యాంగ అటవీ చట్టాలు రాక ముందు నుంచే ఆదివాసులు అడవిలో సాంప్రదాయ పోడు వ్యవసాయం చేస్తూ, అడవిలో పలసాయాన్ని సేకరిస్తూ జీవిస్తున్నట్లు చరిత్ర చెబుతుందని, అలాంటి ఆదివాసులకు ప్రత్యేకమైన ఏజెన్సీ గోండ్వానా భూభాగంలోకి విపరీతంగా వలస గిరిజనేతరులు ఏజెన్సీ భూభాగంలోకి దొడ్డిదారిన సొరబడి ఆదివాసుల హక్కులు సాంస్కృతి సంప్రదాయాలపై దాడులకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో కూడా వలస గిరిజనేతరుల వలన ఆదివాసిల అస్తిత్వానికి పెను ప్రమాదం పొంచి ఉన్నందున భారతదేశ ప్రథమ పౌరుడు మోడీ కూడా షెడ్యూల్ ప్రాంతాలలో వలసలు రాకుండా వలస నిరోధక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. 5వ షెడ్యూల్ గోండ్వానా భూభాగం మొత్తం వలసలతో నిండు పోతూ ఆదివాసీల జనాభాను మైనార్టీలో నెట్టు వేయబడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తుందని, దానిలో భాగమే జనాభా

ప్రతిపాదికన రిజర్వేషన్లు ఖరారు చేయాలనే వలస గిరిజనేతరుల డిమాండ్ తెర పైకి వస్తుందని, కావున రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల మనుగడపై ప్రత్యేకమైన దృష్టి సారించి 5వ షెడ్యూల్ ప్రాంతాల్లోకి ఇతర వలస గిరిజనేతరులు ఉభయ తెలుగు రాష్ట్రాలలోకి ఎవరు రాకుండా వలస నిరోధక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, శరెం సాయికిరణ్, ఇర్ప అరుణ్ కుమార్, కోరం ముత్యాలు, ఇరప అశోక్, తెల్లం సంతోష్, పూనేమ్ రవి కిరణ్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ని తరిమికొడదాం భవిష్యత్తును కాపాడుదాం




హుజురాబాద్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జయప్రకాష్ అధ్యక్షతన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం పుడమి నాయకులను ఎన్నుకున్నారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్ మరియు జిల్లా ఇన్చార్జ్ మామిడి శంకరయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను చిన్నపిల్లల నుండే పర్యావరణ పరిరక్షణకై నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రేరేపించాలని పర్యావరణంలో భాగంగా భూమాతను పరిరక్షించాలని మట్టి, గాలి, నీరుతో మనం నిత్యం సంబంధం కలిగి ఉన్నామని అవి లేకపోతే మానవుని మొనగాడలేదని మొక్కల సంరక్షణ, ఔషధ మొక్కల పెంపకం వాటి ఉపయోగం పై అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ , నీటినీ నిల్వ చేయడంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగినది. పాఠశాలలోని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందర్నీ తరగతికి ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని , పై అంశంపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని పురాతన చెట్టును మొదటిగా గుర్తించి ఆ చెట్టును అలంకరించి ఒక పర్యావరణ దేవతగా పూజించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, మెంటర్ టీచర్ జె. రాధిక రాణి, సుధాకర్ మరియు సిహెచ్. వేణు, కే .శంకర్, ఎం. సమ్మిరె డ్డి. అన్నపూర్ణ. కే. సత్యనారాయణ , సిహెచ్. కౌసల్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ , డి .ఉమాదేవి, మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ కుల గణన

## ఆర్థిక విద్య ఉపాధి సర్వేకు మరో అవకాశం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):ఈ నెల 16 నుంచి 28 వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వారికి మరొక అవకాశం టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్ తో గూగుల్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని, ఇందుకుగాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చని, లేదా ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీసులో ఉన్న ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి నుండి ఇనెల 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వేలో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు .

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్

# 286వ జయంతి ఉత్సవాలు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక: బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మికవేత్త సంఘ సంస్కర్త ఆధ్యాత్మిక గురువు శ్రీ సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దహొ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మండల పరిధి శంషా రెడ్డి పల్లి తండా చర్లపల్లి తాండ చుట్టుపక్కల తండా గిరిజనులు పెద్ద ఎత్తున భాజా భజంత్రాల మధ్య వినూత్న రీతిలో నాట్యం చేస్తూ సేవాలాల్ జిందాబాద్ అంటూ నినాదాలతో కోరెత్తించారు.వెల్దుర్తి మండల కేంద్రాని కి చెందిన నాయకులుమాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ వెల్దుర్తి మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ వెన్న వరం శ్రీనివాస్ రెడ్డి చినింగి కిష్టయ్య యాదవ్ కమ్మరి శ్రావణ్ కుమార్ తో పాటు పలువురు నాయకులు పాల్గొని గిరిజనులతో నాట్యం చేశారు.మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామన్నారు . హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నాం. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి. మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను కెసిఆర్ నెరవేర్చారన్నారు ారిని భాగస్వాములను చేశారు గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను కెసిఆర్ చేపట్టారని అన్నారు

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళ సమావేశాన్ని విజయవంతం చేయండి-డీసీసీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక- ఫిబ్రవరి 15:-** పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా పట్టభద్రుల ఓటర్లని ఉద్దేశించి ఒక ప్రకటనలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు కోరారు. నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ గ్రామంలోని చంద్రశేఖర్ కన్వెన్షన్ హాల్ లో ఈరోజు ఉదయం 11:00 గంటలకి నిర్వహించే ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గాల సంబంధించి నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు హాజరుకావాలని కోరారు.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 కోహిర్ మండలంలోని చింతల్ ఘాట్, గ్రామంలో దుర్గమ్మ ఆలయ నిర్మాణం కొరకు మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ రూ. 50 వేలు జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి . 50 వేల చొప్పున మొత్తం రూ. 1 లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.లి

# గ్యాస్ వినియోగంపై మహిళలకు అవగాహన ఉండాలి

### - రాజీవ్ కుమార్- తల్లిదండ్రులకు విద్యార్థినీలు అవగాహన కల్పించాలి - కమలాపూర్ కేజీబీవీ విద్యార్థినీలకు అవగాన సదస్సు






**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి15)**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్లో గ్యాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్యాస్ ఏజెన్సీ ప్రోప్రేటర్ మాట్ల రాజీవ్ కుమార్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ తీసుకునే ముందు గ్యాస్ సరిగా తూకం ఉందా లేదా చూసి తీసుకోవాలని అన్నారు. రబ్బర్ ట్యూబ్ సరిగా ఉందో లేదో చూసుకోవాలి అని ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి రబ్బర్ ట్యూబ్ ని మార్చుకోవాలని ఆయన అన్నారు. మహిళలు వంట చేసేముందు కిటికీలు తలుపులు తెరిచి ఉంచాలని వంట అయిపోగానే న్యాప్ సరిగా ఆఫ్ చేసుకోవాలని ఆయన కోరారు. గ్యాస్ లికేజి అయినచో మంటలు ఎక్కువగా వచ్చినప్పుడు భయపడకుండా సమయస్ఫూర్తితో వెంటనే సిలిండర్ న్యాప్ ను ఆఫ్ చేయాలని అంతేకాకుండా సిలిండర్ కు తడి గుడ్డతో చుట్టూ చుట్టాలని తద్వారా ఎలాంటి ఆపాయాలు కలుగవని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యానీయులు గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ఎలిమి లింగయ్య, విద్యార్థినీలు, గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

### వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వాహణ





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15** రాజపేట రైతు వేదికలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మాట్లాడుతూ గ్రామంలో గల సహజ వనరులు- వాటి వినియోగం,మౌలిక సదుపాయాలను ,పంటలను,పరిస్థితిలను,సమస్యలు- సాధ్యమైన పరిష్కారాలు ఇతర అంశాలను గ్రామస్తుల, రైతుల,అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం,చపాతీ పటం,సమస్యల పరిష్కార చెట్టు,కాలక్రమం,వనరుల పటం, ప్రధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు వివరించారు. రాజాపేట గ్రామంలో స్ఫూర్తి , స్రవంతి,నిషిత,నజ్రాన గ్రామంలో మొదలగు విద్యార్థినులు వివరించారు. ఈ కార్యక్రమాంతరం ,రాజాపేట గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. బి. అనిల్ కుమార్,శాస్త్రవేత్త మధుశేఖర్,గ్రామ అభ్యుదయ రైతులు -జస్వంత్,సిద్ధులు, శ్రీశైలం,ఉమేష్ ,ఉపేందర్,ఏఈఓ అంజయ్య లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు కె. స్ఫూర్తి జి . స్రవంతి టీ. నిషిత,నజ్రానా లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్

### ఘనంగా సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలు





**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15,తెలంగాణ పత్రిక**..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్దేవుపల్లి డివిజన్ భవాని కాలనీ, ప్రేమపతిపేట్ పార్కులలో బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లోని ఎర్రకుంట తండా లోని సంతు సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమాజంలో బంజారాల జాతి చైతన్యం కోసం వారి యొక్క హక్కుల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి వారి అభివృద్ధికి బాటలు వేసినటువంటి మహనీయుడు సంతు సేవాలాల్ మహారాజ్ ఈ దేశంలో బంజారాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో తాపత్రయపడి వారికి ఒక గౌరవమైనటువంటి స్థానాన్ని కల్పించినటువంటి మహోన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ . సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక వర్గం యొక్క అభివృద్ధికి పాటుపడే విధంగా మెలగాలని వారి ఆశయ సాధనలో బహుజనులందరూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని తెలిపారు.

# శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారుఅనంతరం వేద పండితుల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూశ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారుదైవ సన్నిధిలో భక్త జనాలు అధికంగా ఉండడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్,ఉపాధ్యక్షులు గోనె బల్వంత రెడ్డి,కూన రాంచందర్ గౌడ్,జనరల్ సెక్రెటరీ నల్ల లింగంగౌడ్,జాయింట్ సెక్రెటరీ కారింగుల శివరాజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, జయశంకర్ గౌడ్,ట్రీజరర్ కూన శ్రీరాములు గౌడ్,సభ్యులు ప్రతాప్ యాదవ్, రామచంద్ర ముదిరాజ్, శ్రీరాములు,కృష్ణ స్వామి, శ్రీనివాస్, బలరాం,భక్తులతో గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాలలో నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు



**కొడిమ్యాల:ఫిబ్రవరి15. (తెలంగాణ పత్రిక)**.కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో (జాతర) భాగంగా శనివారం రోజున ఆలయంలో కార్యనిర్వహణ అధికారి ఉడుత వెంకన్న. ఆలయ సిబ్బంది ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో స్వామి వారి హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ, టికెట్ల, వేలం ద్వారా వచ్చినటువంటి మొత్తం ఆదాయం 1714324/-రూపాయలు మరియు మిశ్రమ బంగారం 31 గ్రాముల 900 మిల్లీలు,7 కిలోల 136 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు ఆలయ ఈవో వెంకన్న తెలిపారు.

# హాట్ స్పాట్ క్రికెట్ స్టేడియంలో కేసీఆర్ ట్రోఫీ ప్రారంభం





రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ఆద్వర్యంలో కెసిఆర్ పుట్టిన రోజు ఫిబ్రవరిని17 దృష్టిలో పెట్టుకొని రాజేంద్ర నగర్ నియోజవర్గ పరిధిలోని హాట్ స్పాట్ క్రికెట్ స్టేడియంలో కె.సి.ఆర్ ట్రోఫీ నిర్వహించారు. సందర్భంగా బి ఆర్ స్ నాయకుడు కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆటను మొదలుపెట్టారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నీలకంఠం శివరామకృష్ణ, చావా సందీప్, తెల్ల జస్వంత్, ఒంటెద్దు రాజశేఖర్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, బండారు ఉదయ్ కిరణ్ లు సహకారాన్ని అందించారని, ఈ సందర్భముగా మొత్తం 14 జట్టులు: అవాస ప్రైడ్, గరుడా, వీ.టీ నైట్స్, ఎక్స్ట్రీమ్ 11, ఔరెలిలా అవెంజర్స్, వారియర్స్ %శ×%, ఏస్ అట్లాంటిస్, జై భవాని, ఈగెల్స్, జై వీర్ హనుమాన్, జీ 2 స్ట్రైకర్స్ , జై హనుమాన్ %శ×%, ఆల్ఫా %శ×%, ఐరా స్పోర్ట్స్ ఆటలో పాల్గొన్నారని వారితో పాటు బి ఆర్ స్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, రామసుబ్బ రెడ్డి, బుద్దోలు బాబు, షేక్ ఆరిఫ్, దిలీప్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిసీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ తనకి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది

# ఘనంగా ముక్తేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు





**రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 15,తెలంగాణ పత్రిక**..గండిపేట గండిమైసమ్మ ఆలయ ఆవరణలోని నూతనంగా నిర్మితమైన ముక్తేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. సుప్రభాత సేవలో ప్రారంభమైన కార్యక్రమాలు నవగ్రహాల ప్రతిష్ట, గణపతి, ముక్తేశ్వర స్వామి అమ్మవారి ప్రతిష్ట ,ధ్వజస్తంభ కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణ దాత ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు చేసి వేద మంత్రోచ్చారణల మధ్య ఆవిష్కరించారు. శ్రీశైలం లోని మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న సమయంలో గండిమైసమ్మ ఆలయంలో ఉన్న శివాలయం శితిలావస్థకు చేరుకుందని , దాన్ని పునరుద్ధరించాలని సంకల్పం తీసుకున్నట్లు ప్రశాంత్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. కేవలం ఆరు నెలల లోపలే దేవాలయాన్ని పునర్నిర్మించడం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తోకలశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15**లో శనివారం వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలపాలయ్యారు. కాలనీలో కుక్కలు స్వైర విహారం చేయడంతో కాలనీకి చెందిన అకుబత్తిని రుక్కుంబాయి, అనురాధ, శాన్వి అనే బాలికను కరిచాయని బయటకు రావాలంటేనే భయంగా ఉందని కాలనీ వాసులు తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గాయాలైన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తరలించినట్లు తెలిపారు. ఎలాగైనా వీధి కుక్కల బారి నుండి తమని కాపాడాలని అధికారులను కాలనీ వాసులు వేడుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక**
వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న పర్వతాలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుండి 25,800 రూపాయలు మంజూరయ్యాయి. నేడు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సీతయ్య గారి కృష్ణ, చల్ల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా హనుమాద్రి పావని, మండల విద్యాధికారిగా కావేటి ప్రతిమ, జిల్లా విద్యాధికారిగా కర్రె భవాని, ఆర్జేడిగా అంగడిపేట శివాని, గా వ్యవహరించారు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి కింది తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జాన్కంపేటలో భారీ చోరీ



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15** ఎడపల్లి మండలంలోని జాన్కంపేటలో భారీ చోరీ జరిగింది. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జాన్కంపేటకు చెందిన భాస్కర్ ఇల్లు ప్రధాన రహదారి పక్కడే ఉంటుంది. అయితే తన అన్న కొడుకు వివాహం ఉండడంతో శుక్రవారం ఇంటికి తాళం వేసి నిజామాబాద్ కు వెళ్లాడు. అర్ధరాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడిన రూ.12 లక్షల విలువైన సొత్తును అపహరించుకెళ్లారు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# టి ఏ డి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం విజయవంతం

**నర్సంపేట ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ పిలుపు మేరకు దుగ్గొండి మండలం గిర్నీబావి సెంటర్లో టి ఎ డి యు ఆధ్వర్యములో దుగ్గొండి రోడ్డుకు నిరసన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల 50 వేల పై చిలుకు ఆటో డ్రైవర్లు ఉన్నారు అందులో ఇల్లు లేని ఆటో డ్రైవర్లు చాలా మంది ఉన్నారు ఇప్పటికి కూడా అద్దె ఇళ్లల్లో ఉంటూ కుటుంబాన్ని పిల్లల చదువులను కోన సాగిస్తున్నారు అయినప్పటికీ ప్రభుత్వాలు మనల్ని గుర్తించడం లేదు మనం అంతో ఇంతో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉంటే ఉచిత పథకాలు తీసుకొస్తూ ప్రభుత్వాలు ఆటో డ్రైవర్ల నడ్డి విరుస్తున్నారు ఉచిత పథకాల ద్వారా ఇప్పటికీ 60 మంది ఆటో కార్మికులు చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వాల నుండి ఎలాంటి సహాయం అందించలేదు 50 సంవత్సరాలు నిండిన ఆటో కార్మికున్ని గుర్తించి కనీసం 30 సంవత్సరాల కాలం పాటు ప్రజలకు ఆటోద్వారా వారి గమ్యస్థానాలకు చేరవేర్చి వయసు మీద పడిపోయి ఇక ఆటో నడపలేను అని 50ఏళ్లకు మూలన పడి ఉన్న ఆటో డ్రైవర్ అన్నను ప్రభుత్వాలు గుర్తించడం లేదు కనీసం 50 సంవత్సరాలు నిండి అర్హత కలిగి ఉన్న ఆటో డ్రైవర్ కు కనీసం మనం ప్రజలకు చేసిన సేవలు గుర్తించి మనకు గౌరవ పెన్షన్ 50 సంవత్సరమునకు 5000 ఇవ్వడంలో విఫలమయ్యారు 60 సంవత్సరాల వచ్చేవరకు ఆటో కార్మికుడు జీవించి ఉంటాడో మరణిస్తాడో గ్యారెంటీ లేని జీవితం రోడ్డుమీదికి వెళ్లిన క్షణం నుండి ఇంటికి వెళ్లే వరకు ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని అరిచేతిలో ప్రాణాలు పెట్టుకొని నాలుగు దిక్కులు చూస్తూ ఆటోని నడుపుతూ ప్రజలను వారి గమ్య స్థలాలకు చేరవేర్చి వచ్చిన కాస్త కూస్తో డబ్బులతో జీవనం సాగిస్తున్నారు ఇలాంటి ఆటో కార్మికునికి ప్రభుత్వం గుర్తించి 50 సంవత్సరాలు నిండిన వారికి 5000 గౌరవ పెన్షన్ ఇస్తే తప్పేంటి ఒక్క పది రోజులు రవాణా వ్యవస్థ మొత్తం ఆపిచూడండి అప్పుడు మన విలువ తెలుస్తుంది మనల్ని ప్రభుత్వాలు ఎందుకు గుర్తించవో అప్పుడు సమాధానం దొరుకుతుంది తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆటో అండ్ మోటార్ రంగా కార్మికులు కీలక పాత్ర పోషించారు సకల జనుల సమ్మెలో 41 రోజులు స్వచ్ఛందంగా పాల్గొని ఆటోలు ఇంటికే పరిమితమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాం వంటావార్పు కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లను చిన్నచూపు చూశాయి ప్రభుత్వ ఉద్యోగులకు 41 రోజు సకల జనుల సమ్మెలో పాల్గొన్నందుకు వారికి ఎంతో కొంత లాభం చేకూర్చారు ఆటో కొనుగోలు చేసిన ఓనర్ కు మాత్రం 360 రూపాయలు రోడ్ టాక్స్ రద్దు చేశారు ఆటో డ్రైవర్ కు ఏం చేశారు ఆటోడ్రైవర్లను ప్రభుత్వాలు గుర్తించడంలో విఫలమయ్యారు కరోనా లాక్డౌన్ లో చాలామంది ఆటో కార్మికులు ఆటో ఫైనాన్స్ లు కట్టలేక ఆటో ఫైనాన్స్ వాళ్ళు లాక్కెళ్ళిపోవడం అక్రమ వడ్డీ కట్టలేక ఆటో ఫైనాన్స్ లకు వెళ్లిపోవడం ఇవన్నీ మనస్థాపానికి గురై తాగుడుకు అలవాటు పడి చాలామంది ఆటో కుటుంబాలు రోడ్డు మీద పడి అయినా ప్రభుత్వాలు ఆటో ఫైనాన్స్ వాళ్ళ దోపిడిని అరికట్టలేదు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఆరు లక్షల 50 వేల పైచిలుకు ఆటో కార్మికులను గుర్తించలేదు 2020 లాక్ డౌన్ ప్రభుత్వాలు ఆదుకోలేదు ప్రభుత్వాలు తీసుకొచ్చిన పథకాలు దళిత బంధు బీసీ బందు తీసుకొచ్చారు కనీసం అప్పుడు కూడా తెలంగాణ రాష్ట్ర సాధనలో 41 రోజు స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరు లక్షల 50 వేల పై చిలుకు ఆటోలు బందు పెట్టి సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఆటో కార్మికులు గుర్తు రాలేదా అప్పుడు ఒక దళిత బందుతో ముగ్గురు



ఆటో కార్మికులకు మూడు ఆటోలు కొనుగోలు చేసి ఇచ్చిన మూడు కుటుంబాలు బాగుపడేవి కదా ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వం వారి అధికారం కోసం ఆర్టీసీ బస్సులలో మహిళా సోదరీమణులకు ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణాన్ని అందిస్తూ ఆటో కార్మికులను పాతాళంలోకి తొక్కిపడేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు ఆటో డ్రైవర్ వృత్తిని ఎంచుకోవడమే చేసిన తప్పు చదివి చదవని చదువుతో చదువుకున్న ఉద్యోగాలు రాక ఆటో కార్మికుడు ఆటో కొనుగోలు చేస్తే దానికి సంబంధించిన ఒక ఆటో స్టోర్ ఏర్పాటు చేసిన వ్యక్తి కుటుంబం ఆటో టైర్ షాపు పంచర్ కొట్టు వాళ్ళు వారి కుటుంబం జీవనం సాగిస్తున్నారు జీవిస్తున్నారు మా సొంత డబ్బులతో ఆటో కొనుగోలు చేసి ప్రభుత్వాలకి టాక్సీల రూపంలో కడుతూ మా ఉపాధిని మేమే ఎంచుకున్నాం మమ్మల్ని పట్టించుకోకపోయినా పర్వాలేదు ఒక పథకం అమలు చేసే ముందు ఆటో కార్మికునికి దృష్టిలో పెట్టుకొని నష్టం జరుగుతుందా లేదా అనేది ఆలోచించి పథకాలు అమలు చేయాలి ప్రజలే మాకు మా కుటుంబాలకు ఉపాధి వారితోటే మా జీవనం .ఈ కార్యక్రమములో టి ఏ డి యు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్,పి దేవేందర్ సాంబమూర్తి సాగర్ కుమార్ శివ రాజు సురేష్ పెద్ద రాజు రహీం తిరుపతి హర్షద్ చాపలబండ రంగాపురం డ్రైవర్లు పాల్గొన్నారు.

## మూడు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమా

**ఏటూరునాగారం ఫిబ్రవరి15 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా స్టాపర్:ఆ పై భూమి కలిగి ఉన్నా రైతన్నలకు త్వరలో జమ చేయనున్న ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సాహకరంతో రైతు భరోసా నిధులు విడుదల.నిధులు అకౌంట్ లో జమైన నందున హార్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలుప్రజలు,రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మకూడదు,ఒక్క ఒక్కటిగా హామీలను అమలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం



ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు.ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎకరాలు ఉన్నటువంటి రైతులకు అకౌంట్ లో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విడుదల చేశారని రైతులకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లపుడు మొదటి ప్రాధాన్యత రైతేనని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు ప్రజలు రైతులు నమ్మకూడదని అన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 15:** మండల కేంద్రం ఇనుగుర్తి లో బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మికవేత్త సిద్ధాంతకర్త సంఘసంస్కర్త గిరిజనుల ఘన కీర్తి ప్రపంచానికి చాటిన శ్రీ సంతు సేవాలాల్ జయంతి వేడుకలు గిరిజనుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ కు పూజా ద్రవ్యాలు సమర్పించుకున్నారు.బంజారా జాతి ఔన్నత్యానికి పాటుపడ్డ తీరును పలువురు వివరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బంజారా నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం

**మందమర్రి టౌన్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)**సీఐ శశిధర్ రెడ్డి, హోంగార్డు దాసరి శ్రావణ్, చేతుల మీదుగా వృద్ధురాలికి నిత్యవసర సరుకులతోపాటు ఆర్థిక సహాయంమంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం సింగరేణి ఏరియా హాస్పిటల్ దగ్గర నివాసం ఉంటున్న వృద్ధులు అటుకాపురం రాజం, భార్య రాజేశ్వరి, ప్రమాదంలో చేతి కందిన 25 సంవత్సరాల కొడుకు మృతిచెందగా తండ్రి రాజంకి ఒక చేయి లేదు, తల్లి రాజేశ్వరి కి కాలం కాటేసినందువలన పక్షవాతం రాగా దీనమైన పరిస్థితిలో బ్రతుకుతున్న రాజం, రాజేశ్వరి. విషయాన్ని తెలుసుకున్న మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి. హోంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్, మీడియా పత్రికల ద్వారా ప్రజలకు, స్వచ్ఛంద సంస్థలకు వారు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యను తెలియజేసి. తాను కొంత ద్రవ్యాన్ని సేకరించి , కొందరు దాతల సహకారంతో. మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సహకారంతో అక్షరాల 8000 రూపాయలు,75 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, రెండు దుప్పట్లు, పండ్లు, ఆ వృద్ధ దంపతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారు పెండ్యాల గౌతమ్ చారి,




వంశీ, సద్దాం ఎవరైనా దాతలు ఉంటే వీరిని ఆదుకోవాలని వృద్ధ దంపతులు తమకు సహాయక సహకారాలు అందించాలని వేడుకుంటున్నారు.

## జిల్లా లో గల అన్ని పోలీస్ స్టేషన్లకు నూతన సాంకేతిక కంప్యూటర్లను అందజేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 15:–** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో శనివారం జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ కి కోర్టు డేటా మరియు మెరుగైన సేవలను అందించడానికి నూతన కంప్యూటర్లు మరియు వెబ్ కెమెరాలు మరియు ప్రింటర్లను జిల్లా ఎస్పీ పంపిణీ చేసారు. విపరీతంగా పెరిగిన కేసుల వల్ల కంప్యూటర్లు మరియు ట్యాబ్ ల టెక్నికల్ సమస్యల వలన ఎదుర్కొంటున్న సమస్యను అదిగమించడానికి, కోర్టు కేసుల వివరాలు ఎంట్రీ చేసి త్వరితగతిన స్పందించడానికి గాను అన్నీ పోలీస్ స్టేషన్ లలో కోర్టు డ్యూటీ అధికారులకు మరియు కోర్టు సమన్వయ అధికారులకు మరియు ప్రాసిక్యూషన్ అధికారులకు వివరాలు అందించటం కోసం పోలీస్ స్టేషన్లలో కంప్యూటర్ల కొరత లేకుండా ఉండటం కోసం ఎస్పి జానకి షర్మిల ప్రత్యేకంగా ప్రతీ స్టేషన్ లో ఉండేలా చూసేందుకు అందించిన్నట్లు తెలిపారు. సీనియర్ అధికారులు మరియు ఇన్వెస్టిగేషన్



అదికారులు కోర్టు లో వివరాలు తెల్పడం కోసం ఆన్లైన్ లో వెబ్ కెమెరా సహాయపడుతుందని అవి కూడా అందించారు. ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీనా ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు జిల్లా ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే



రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రోడ్డును, పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల

## కుల గణన సర్వే ఫిబ్రవరి16 నుండి 28 వరకుపొడగింపు

### చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిహెచ్ సుభాషిణి

### చుంచుపల్లి మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 15 చుంచుపల్లి మండలం తెలంగాణ పత్రిక్యోగ** రాజకీయ కుల గణన ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే లో పాల్గొనని వారికోసం మరోసారి నమోదు అవకాశం కల్పించబడింది. ఈ సర్వే పాల్గొనని వారికోసం ఈ నెల 16 నుండి 28 వరకు తిరిగి అవకాశం ఇవ్వబడింది.నమోదు విధానం: టోల్ ఫ్రీ నంబర్: 040-21111111 (ఉదయం 9:00 నుంచి సాయంత్రం 5:00 వరకు) కాల్ చేయండి.మండల పరిషత్ కార్యాలయం




చుంచుపల్లి ప్రజా పాలన సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకోవచ్చు.ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి సమర్పించవచ్చు అని చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిహెచ్ సుభాషిణి మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ ప్రకటనలో తెలియజేసినారు.

## ముక్తీశ్వర స్వామి దేవాలయ పుణ్య ప్రతిష్టాపన మహోత్సవం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ గండిపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముక్తీశ్వర స్వామి దేవాలయ పుణ్య ప్రతిష్టాపన మహోత్సవం లో శాసనసభాపతి శ్రీ గడం ప్రసాద్ కుమార్,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నగాపూర్ణ శ్రీనివాస్ గారు, పాపిరెడ్డి , శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ దుర్గేష్ గారు, శ్రీకాంత్, మరియు కాంగ్రెస్ నాయకులు



## కొడిపెల్లి మండలంలోఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:15( తెలంగాణ దినపత్రిక )**కౌడిపల్లి మండలంలోని జలాభాయి తాండా మరియు కోమటి కుంట తాండాలలో ఏర్పాటు చేసిన శ్రీ సంత్ సేవా లాల్ జయంతి వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి పాల్గొని సేవాలాల్ మూర్తికి క్షీ రాభిషేకం నిర్వహించారు అనంతరం కౌడిపల్లి మండల కేంద్రంగా నిర్వహించిన సేవాలాల్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత ప్రతి మారుమూల తాండాలనును పంచాయితీలుగా తీర్చిదిద్దింది. బంజారా బిడ్డలను స్వదేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఓఆర్సీసీ స్కాలర్ షిప్ రిజర్వేషన్ కలిపించిన ఘనత కేసీఆర్ గారికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రా గౌడ్ మన్సూర్ కవిత అమర్ సింగ్ దళావత్ రాజు నాయక్ బారాసా పార్టీ మండల అధ్యక్షులు సార రామా గౌడ్, ఎల్లమయ్య కిషోర్ గౌడ్, గుంజరి ప్రవీణ్ దశరథ్ నాయక్ ధన్ సింగ్ నాయక్ కిషన్ నాయక్ ఉభ్య లక్ష్మీ కాంతం ప్రతాప్ గౌడ్ రవి సాగర్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...



## ఎస్ఆర్ఎఫ్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్

**రామడుగు ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)** : రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో వెలిచాల గ్రామం సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు రాచకొండ హరిణి, సెకండ్ ప్లేస్ లో, ఈగ దేవాన్ష్, థర్డ్ ప్లేస్ లో నిలవగా, బొల్లబత్తిని రేణుశ్రీ, దైవాల హిమబిందు, చెవల్ల అశ్విత్, వరుకోల సాయిస్నిగ్ధ, రాచమల్ల నవనీత, పెద్దిగారి అభిషేక్, మెట్టి క్రిష్ కన్సోలేషన్ బహుమతులు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం హన్మకొండ పట్టణంలోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో విద్యార్థులకు మెమొంటోలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఎస్ఆర్ఎఫ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.



## కాటేదాన్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కటేదన్ లో ఫుట్ పాతులపై అక్రమంగా షెడ్లు వేసిన వాటిని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఫుట్పాతులపై నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

- ఉద్రిక్తతకు దారితీసిన ధర్నా..!



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):**సర్వ శిక్ష అభియాన్ లో సిఆర్పిలుగా విధులు నిర్వహించి తిరుగు ప్రయాణంలో ప్రమాదంలో మరణించిన ఎర్ర శ్రీనివాస్, దేవసోత్ రమేష్ నాయక్ ల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఆర్పిల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎర్ర శ్రీనివాస్,రమేష్ నాయక్ లు కాంప్లెక్స్ లలో విధులు ముగించుకొని చేగుంట మండలంలోని ఎంఈఓ కార్యాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ట్రాలీ ఆటో బలంగా ఢీకొనడంతో సిఆర్పిలిద్దరూ మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టంకై తూప్రాన్ సామాజిక ప్రభుత్వాసుపత్రికి శుక్రవారం రాత్రి తరలించారు. శనివారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తున్న సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని మార్చురి ముందు బైఠాయించి, ధర్నా నిర్వహించారు. ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహిస్తూ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సిఆర్పిలకు ఇచ్చిన 25 లక్షల ఎక్స్ గ్రేషియా హామీని నిలబెట్టుకోవాలన్నారు. గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిర్వహించిన దీక్షలో భాగంగా మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు దీక్షల సమయంలో ధర్నా సమయం నుంచి ఎక్స్గ్రేషియా అమలు చేస్తామని హామీని ఇచ్చారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన హామీని నెరవేరిస్తే, మృతులకు 25 లక్షల ఎక్స్గ్రేషియా వర్తిస్తుందని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీక్షా సమయంలో సిఆర్పిలకి ఇచ్చిన హామీని పక్కన పెట్టిందని విమర్శించారు. దీంతో సిఆర్పి లు శ్రీనివాస్, రమేష్ ల కుటుంబాలు ఎక్స్గ్రేషియా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం వారికి ఎక్స్గ్రేషియా ఇస్తామని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి వారి కుటుంబాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. సిఆర్పిలు రమేష్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. సిఆర్పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. పోస్టుమార్టం పూర్తయ్యాక శివాలయం తరలించే క్రమంలో తమ సమస్యను ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, తూప్రాన్ రామాయంపేట





సిఐ రంగకృష్ణ, వెంకటరాజా గౌడ్, ఎస్సై శివానందం చైతన్య రెడ్డి నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ నాయకులు ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాగ్వివాదం జరిగి పోలీస్ సిబ్బందితో వారిని పక్కకు నెట్టేశారు. అనంతరం రోడ్డుపై ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసు వారిని పక్కకు నెట్టేసి సుమారు 20 మందిని పోలీస్ ర్యాలీలో తీసుకెళ్లారు. వెంటనే శవాలను బంధువులకు అప్పగించి వారి గ్రామాలకు తరలించారు. వారి ఊర్లోకి తరలించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎంఈఓలు, డీఈవో రాధా కిషన్ సందర్శించి మృతులకు న్యాయం జరిగేలా సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సిఆర్పిల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహదేవ్, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుకుల రమేష్ , సురేందర్, పడాల రవి, పాష, చందు, మహేందర్, రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మచారి, రాష్ట్ర నాయకులు శ్రీధర్, కృష్ణ, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్ రెడ్డి , రాజు, మహేశ్వరి, రజిత, సుజాత, శిరీష సందీప్, సత్యనారాయణ, నవీన్, ప్రతాప్, అమృత, రాజు, చేగుంట సిఆర్పిల సంఘం మండల నాయకులు సంతోష్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, వినోద, సయ్యాజి, శాంతికుమార్, నవీన, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన సాయి సహస్ర నూనెల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 15 :-** కొత్తగా నిర్మించిన చేపల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ 7వ తరగతి చదువుతున్న చిన్నారి సాయి సహస్ర నూనెల శనివారం వినతి పత్రం సమర్పించింది. అతి చిన్న వయసులో అటు చదువుతోపాటు ప్రజా



సమస్యలను సైతం గుర్తించేలా తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం అధికారులను వినతి పత్రం ద్వారా కలుస్తున్నానని మీడియాతో తెలిపింది. కలెక్టర్ తో మాట్లాడుతూ గత సంవత్సరము నిర్మించిన కొత్త చేపల మార్కెట్ 40నుండి 50 లక్షలతో ప్రజల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించడం జరిగిందని ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి రాలేదని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాత చేపల మార్కెట్ దగ్గర ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను ఇబ్బందులను తన తల్లిదండ్రుల ద్వారా తెలుసుకున్న విషయాన్ని వినతి పత్రం ద్వారా వివరించడం జరిగిందని చిన్నారి సహస్ర తెలిపింది. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కోసం అధికారులకి ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మూడు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమా

### రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి,

**రాయికోడ్ ఫిబ్రవరి15 తెలంగాణ పత్రిక** ఆ పై భూమి కలిగి ఉన్నా రైతన్నలకు త్వరలో జమ చేయనున్న ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సాహకరంతో రైతు భరోసా నిధులు విడుదల.నిధులు అకౌంట్ లో జమైన నందున హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలుప్రజలు,రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మకూడదు,ఒక్క ఒక్కటిగా హామీలను అమలు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎకరాలు ఉన్నటువంటి రైతులకు అకౌంట్ లో



రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారని రైతులకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లపుడు మొదటి ప్రాధాన్యత రైతేనని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు ప్రజలు రైతులు నమ్మకూడదని అన్నారు.

# నిజామాబాద్ జిల్లా 5 మండలాలలో పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావునే గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు







**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15** నిజామాబాద్ జిల్లా నందిపేట్, డంకేశ్వర్ ,నవీపేట్, మక్లూర్, ఆలూరూ మండల కేంద్రాలా పట్టబద్రులు మరియు టీచర్లతో రాజనగర్ పద్మశాలి సంఘంలో జరిగినటువంటి ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో ట్రస్మ బలపరిచిన నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విచ్చేయడం జరిగింది... ఇట్టి ఆత్మీయ సమ్మేళనంలో నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మరియు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది..... ఇట్టి కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నేటి వరకు ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది కొరకు నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని. నేడు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆరు సంవత్సరాల పాటు ప్రైవేటు పాఠశాలల కొరకు విశిష్టమైన సేవలు అందిస్తానని అట్లాగే ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తనకు వచ్చే 72 నెలల వేతనాన్ని ప్రతి మండల కేంద్రంలో యువత అభ్యున్నతికి రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది.. ఇట్టి రిసోర్స్ కేంద్రాల్లో మండలానికి చెందినటువంటి నిరుద్యోగ యువత అనేక రంగాల్లో శిక్షణను పొంది భవిష్యత్తును బంగారమయం చేసుకోవడానికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు... ఈ రిసోర్స్ కేంద్రాల్లో ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా సేవలు అందిస్తానని తెలిపారు.. గతంలో ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న కాలంలో కోవిడ్ సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయునికి రెండువేల గౌరవ వేతనం మరియు 25 కిలోల బియ్యాన్ని ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు.... ఈ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్య కరస్పాండెంట్ కు మధ్య జరుగుతున్న ఎన్నికలని కష్టాలను తెలిసిన వ్యక్తి కాబట్టి తనకు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది... తనకు ఓటర్ లిస్టులో 47వ నంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అభ్యర్థించారు... ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు రాస నిత్యానందం , జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గోజూరి అరుణ్, ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పండ్ల రమేష్ , ఉమ్మడి నందిపేట్ మండల ట్రస్మ అధ్యక్షులు శ్రీ చుక్కబొట్ల దేవన్న, మరియు నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మరియు 500 మంది ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## మరీ అధ్వానంగా మారిన జూకల్-పిల్లోనిగూడ రోడ్డు

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలంజుకల్ నుండి పిల్లోనిగూడ వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారడంతో ప్రభుత్వం రోడ్డు నిమిత్తం నిధులను మంజూరు చేయగా సంవత్సరాలు గడుస్తున్న కాంట్రాక్టర్లు అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పిల్లోని గూడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూర్కి రమేష్ పటేల్



తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# వి3 న్యూస్, విశ్వంభర క్యాలెండర్ ఆవిష్కరణ...

### రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన... రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ - రవికుమార్ ...శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ - సుమన్ రావు, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ముదిరాజ్





**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ - రవికుమార్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ - సుమన్ రావు, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ముదిరాజ్, వీ3 న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారి వారి కార్యాలయాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం రిపోర్టర్ కే ప్రవీణ్ కుమార్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 7 సంవత్సరాలుగా ప్రజాపక్షాన పోరాడుతూ , ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తూ, నిష్పక్షపాత ధోరణితో ముందుకు దూసుకుపోతున్న సందర్భాన వి3 న్యూస్ ఛానల్ , విశ్వంభర పత్రిక పాఠకులకు, ప్రేక్షకులకు, వీక్షకులకు శుభాకాంక్షలు తెలిపారు. వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న వి3 న్యూస్ ఛానల్, విశ్వంభర పత్రిక ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ పోతున్న మాదిరిగానే ఈ సంవత్సరం 2025 మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో న్యూస్ ద్వారా క్షణాల్లో తెలుస్తుందని వారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా కీలకపాత్ర పోషిస్తుందని వారు అన్నారు. పత్రికలు ప్రజలకు సమస్యలు పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించాలని వారు ఆకర్షించారు. దేశంలో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగిన పత్రిక ద్వారానే ప్రతి విషయాన్ని తెలియజేయడం జరుగుతుందని వారు అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించి అటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ వి3 న్యూస్ ఛానల్, విశ్వంభర పత్రిక అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. నిజాన్ని నిర్భయంగా తెలియజేసే వి3 న్యూస్, విశ్వంబర పత్రిక ఆదర్శంగా నిలుస్తుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, సందన వెల్లి శ్రీనివాస్, పర్వతం ప్రభు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి

-ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):**-దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు అన్నారు.ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయం ముందు ఇబ్రహీంపట్నం ఏసీపీగా బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వీహెచ్పీఎస్ నాయకులు ఏసిపి కెపివి రాజుకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏసిపి రాజు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో సంవత్సర కాలంగా పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు ప్రేమానురాగాలతో ఉంటారని తెలిపారు.యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని,కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని,మోటార్ సైకిల్ మీద వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మన ప్రాణాలను మనమే కాపాడుకోవాలని,వేగం కన్నా ప్రాణం మిన్న అని తెలిపారు.అనంతరం ముగ్గురు దివ్యాంగులకు ట్రై



సైకిల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి యాచారం జంగయ్య,వరికుప్పల వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం,మద్దెల బాలరాజ్,ఐకెపి నల్గొండ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్,జిల్లా నాయకులు ముఖ్యర పాండు,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేటలో భారీ చోరీ

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-15** ఎడపల్లి మండలంలోని జాన్కంపేటలో భారీ చోరీ జరిగింది. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జాన్కంపేటకు చెందిన భాస్కర్ ఇల్లు ప్రధాన రహదారి పక్కనే ఉంటుంది. అయితే తన అన్న కొడుకు వివాహం ఉండడంతో శుక్రవారం ఇంటికి తాళం వేసి నిజామాబాద్ కు వెళ్లాడు. అర్ధరాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడిన రూ.12 లక్షల విలువైన సొత్తును అపహరించుకెళ్లారు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

# మదనపల్లి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం మదనపల్లి వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం మండలంలోని మదనపల్లి వద్ద జాతీయ రహదారి పైన గుర్తుతెలియని ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అతని గమనించి చూడగా అతని వయస్సు 40 - 45 సంవత్సరాల గలవాడై ఎత్తు 5.4 చామనసాయ కలర్ లో ముస్లిం వ్యక్తిగా ఉన్నట్లు గుర్తించారు. శంషాబాద్ నుండి షాద్నగర్ వైపు వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వాహనం ఢీ అనడంతో తీవ్ర గాయాలపై అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. ఇట్టి



విషయమై స్థానికులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

- వ్యాధి నిరోధిక టీకా వేసిన మరుసటి రోజే మృతి ?
- మందులు వాడుతున్న టిక వేయించాల్సిందే అంటూ పట్టు పట్టిన ఏఎన్ఎం !
- మృతి చెందిన ఘటన రహస్యంగా ఉంచిన ఏఎన్ఎం
- కళ్ళ ముందు చిన్నారి ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోని సిబ్బంది
- ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని సిబ్బంది అంటూ ఆరోపణలు
- రక్షక నిలయంలో ఫిర్యాదు చేసిన బాధితులపై చర్యలు శూన్యం
- మరణించి పది రోజులు కావస్తున్న బాధితులపై చర్యలు లేనట్టేనా ?
- తూతూ మంత్రంగా విచారణ కొనసాగించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది
- మనిషి ప్రాణాలకు విలువలు కట్టలేని ఆరోగ్యశాఖ !
- ప్రాణాలు కంటే ఉద్యోగాలకే విలువలు ఇస్తున్నారు అంటూ తల్లిదండ్రులు ఆవేదన

# నాలుగు నెలలకే
# నూరేళ్లు నిండినాయయా!








అశ్వరావుపేట ఫిబ్రవరి 15. (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు వైద్యం లక్షల కోట్ల రూపాయలతో కూడుకుందని మందులు మరియు సిబ్బందిని ఏర్పాట్లు చేసినప్పటికీ కొందరు సిబ్బంది నిర్లక్ష్యానికి అనేకమంది ప్రాణాలను విడిచి పెట్టే పరిస్థితి నెలకొంటుంది. సుధీర ప్రాంతంలో మౌలిక సదుపాయాలు ఉండవని చివరికి 108 సర్వీస్ తో పాటు మరికొన్ని సర్వీసులను కొనసాగిస్తూ తల్లి బిడ్డ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సదా ఉద్దేశంతో ఉచిత సర్వీసులను సైతం అందుబాటులోకి తీసుకువచ్చింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అని విధి నిర్వహణలో ఉంటున్న కొందర ఆరోగ్య కార్యకర్తల నిర్లక్ష్యానికి నిలువున పసి ప్రాణాలు సైతం పోతున్న చేసేదేమీ లేక మౌనంగా చూడటమే తప్ప ఏమి చేయలేని అభాగ్యుల దయనీయ పరిస్థితి నియోజకవర్గం లో ఏర్పడుతుంది. నిజానికి లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ నిండు ప్రాణాలకు విలువ ఇచ్చే పరిస్థితి లేకుండా ఆరోగ్య సిబ్బంది నడుచుకుంటున్నారన్న వాదనలు లేకపోలేదు. మరి కొన్ని సందర్భంలో కార్యకర్తలకు అవగాహన లేక చిన్నారుల సైతం పొట్టను పెట్టుకునే సందర్భంలో లేకపోలేదు అటువంటి ఘటనలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని నాలుగు నెలల చిన్నారి కి ఫిబ్రవరి నాలుగో తారీఖు వ్యాధి నిరోధిక టీకా వేయించటం 5వ తారీఖు ఉదయం 9 గంటలకు స్పృహలో లేకపోవడంతో చిన్నారిని స్థానిక సిహెచ్ సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) హాస్పటల్ కు తరలించడం స్థానిక సిబ్బంది సిపిఆర్ చేసి మరణించిందని తెలపడంతో చేసేదేమీ లేక చిన్నారి తల్లిదండ్రులు మృతదేహాన్ని ఇంటికి తరలించి దాన సంవత్సరాలు చేయటం తదుపరి 11 వ తారీఖున ఆరోగ్య కార్యకర్త (మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్) వల్ల మృత్యువాత పడిందని స్థానిక పోలీస్ స్టేషన్ నందు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో తూతూ మంత్రంగా విచారణ కొనసాగించి నేటికి చర్యలు చేపట్టవు పోవటం దురదృష్టకరంగా మారిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నారదాసు రామక్రిష్ణ వరలక్ష్మి లకు 2017 సంవత్సరం వివాహం జరిగింది అప్పటినుండి వృత్తి విద్య పట్టణానికి చెందిన ఓ కర్మాగారంలో రోజువారి కూలి నిమిత్తం అశ్వరావుపేట పట్టణంలోని దండ బత్తుల వారి వీధి నందు ఒక ఇంటిలో నివాసం ఉంటూ రోజు పనులు కొనసాగిస్తున్న సందర్భంలో గత ఐదు నెలలు క్రితం తన భార్య అయిన నారదాసు వరలక్ష్మి ఆడశిసుకు జన్మనివ్వడం జరిగిందని ఇటువంటి శిశువు ఆరోగ్యకరంగా ఉండటం జరిగిందని బేబీకి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ప్రభుత్వ ఆరోగ్య కార్యకర్త అయిన సుజాత ఈనెల నాలుగవ తారీకు వ్యాధి నిరోధిక టీకాను వేయించాలని బేబీ తల్లిదండ్రులు సూచించడం వారు జలుబు నిమిత్తం కొన్ని మందులను వాడుతున్నామని సమాధానం చెప్పటం తదుపరి వాడిన వ్యాధి నిరోధక టేక తప్పనిసరి అని పట్టు పడటం చేసేదేమీ లేక మృత్యువాత పడిన బేబీ తల్లి వరలక్ష్మి ఆరోగ్య కేంద్రంలో టీకా వేయించడం జరిగిందని 5వ తారీఖునే ఉదయం 9 గంటలకు స్రుహతప్పి ఉండటంతో చేసేదేమీ లేక అశ్వరావుపేట (సిహెచ్ సి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తీసుకువెళ్లటం కొంతసేపు సిపిఆర్ చేయటం తదుపరి స్పందనలేదని తెలపటం తో స్థానిక ఏఎన్ఎం అయిన సుజాతకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వటంతో సరేలే అని సమాధానం చెప్పటం తదుపరి తల్లిదండ్రులు మృత్యువాత పడిన బేబీని ఇంటికి తరలించి దాన సంస్కారాలు నిర్వహించటం కార్యక్రమాలు కొనసాగుతున్న ఎలా జరిగిందని కనీసం ఆరోగ్య కార్యకర్తలైన సుజాత గానీ ఆశ వర్కర్ గాని అంగన్వాడి కార్యకర్తలు గాని సమాచారాన్ని సేకరించే పనిలో లేరని తేటతెల్లమయింది ఇదంతా ఒక ఎత్తు అయితే ఐదో తారీకు దాన సంస్కారాలు జరిగిన తరువాత తమకు అన్యాయం జరిగిందని గ్రహించిన బేబీ తల్లిదండ్రులు 11 వ తారీకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కొందరు పోలీసులు మృత్యువాత పడిన శిశువు తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చి కేసు పెట్టుకుంటే పెట్టుకోండి అని ఏఎన్ఎం కార్యకర్త సుజాత సమాచారం ఇవ్వడం జరిగిందని స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఏమీ చేయలేని నిస్సహాయంగా సహాయం కోసం ఎదురుచూస్తున్న మృత్యువాత పడిన శిశువు తల్లిదండ్రుల ఆవేదన గాధ ఇంత అంత కాదని ఇటువంటి సంఘటన జరిగి పది రోజులు కావస్తున్న ఆలస్యంగా వెలుగులోకి రావడం పై సర్వత విమర్శలకు దారితీస్తున్నాయి.

### తూతూ మంత్రంగా ఆరోగ్య సిబ్బంది విచారణ




ఒక నిండు ప్రాణం బలి తీసుకున్న ఏఎన్ఎం పై ఆరోగ్య శాఖ తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి కేసును గాలికి వదిలేసారని తేటతెల్లమవుతుంది కాపాడేందుకు కిందిస్థాయి అధికారుల నుండి డిఎంహెచ్వో వరకు అందరూ వత్తాసు పలుకుతున్నారని ఇటువంటి దానిని ఉపేక్షించేది నేరమే అని తెలిసినప్పటికీ కొందరు అధికారులు మాత్రం ఏఎన్ఎం కాపాడేందుకు విష ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని దీనికి కొందరు అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు సైతం అందించినట్లు విశ్వసనీయ సమాచారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని ప్రైమర్ హెల్త్ సెంటర్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) లో ఫిబ్రవరి 4వ తారీఖు ఏఎన్ఎం సుజాత ఆధ్వర్యంలో మృత్యువాత పడిన బేబీకి నాలుగవ తారీకు వ్యాధి నిరోధిక టీకా వేసినట్లు ప్రభుత్వ గుర్తింపు పత్రంపై అన్ని సమాచారాలు పొందుపరిచినప్పటికీ మృత్యువాత పడిన బేబీకి గాని వారి తల్లిదండ్రులకు గాని ఎలాంటి న్యాయం జరగలేదని బేబీ తల్లిదండ్రులు రామకృష్ణ వరలక్ష్మి ఆరోపిస్తున్నారు కేవలం వ్యాధి నిరోధిక టీకా వేయించాలని ఏఎన్ఎం పట్టు పట్టినట్లు మీడియా ముఖ్యంగా తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు జలుబు కారణంగా మందులు వాడుతున్న దానికి ప్రభుత్వ వ్యాధి నిరోధిక టీకా కు ఎటువంటి సంబంధం లేదని వాదన పెట్టుకొని మరీ టీకా బేబి కి వేయించిందని అందువల్లనే మరణించిందని తమకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు




తమ శిశువు ను ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి వ్యాధి నిరోధిక టీకా ఈనెల 4వ తారీఖు ఇవ్వటం జరిగిందని తరువాత ఐదో తారీకు మృత్యువాత పడటం తదుపరి దాన సంస్కారాలు జరపటం వంటి కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండటం కుటుంబ సభ్యులు తీరని దుఃఖంలో ఉన్నప్పటికీ తమకు అన్యాయం జరిగిందని గ్రహించి ఈ నెల 11వ తారీఖున స్థానిక రక్షక నిలయం నందు శిశువు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ ఫిర్యాదు పై స్థానిక పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహించారు తెలియని ప్రశ్న. విధి నిర్వహణలో ఓ నిండు ప్రాణానికి బలి పొడిగట్టిన ప్రభుత్వ ఉద్యోగపై అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదో తెలియని ప్రశ్నగా ఉందని ప్రాణాలకు సైతం రక్షకబటులు విలువలు ఇచ్చే పరిస్థితి కనిపించడం



లేదని శిశువు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిజానికి పట్టణంలోని ఎవరన్నా ప్రముఖ వ్యక్తులు తమ ఇళ్లలో గాని లేక తమ సంబంధించిన విషయాల్లో వాగ్దానానికి దిగితే వెంటనే వారిపై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేసి కోర్టులకు సైతం సరెండర్ చేసే పద్ధతిని అనుసరిస్తారే తప్ప ఓ నిరుపేద కుటుంబాల్లో జరిగిన విషాదాన్ని ఎందుకు పట్టించుకోలేదు దీని వెనక కుల రాజకీయం నడిపిస్తున్నారని అందువల్లనే దీనిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని కనీసం పోస్టుమార్టం సైతం నిర్వహించే పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఇటువంటి వారిని ఉపేక్షించేది లేదని మృత్యువాత పడిన కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా అందరూ సహకరించాలని పట్టణవాసులు అధికారులు తీరును తప్పుపడుతున్నారు

---

## నాగన్న కుటుంబానికి "అమ్మ ట్రస్టు" చేయూత..

### -25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

పాలకుర్తి,ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణపురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన తూడి నాగన్న అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి 25 కేజీల బియ్యం కూరగాయలు నిత్యావసరాలు రూ.1000 ల నగదు అందజేయడం జరిగింది.ప్రముఖ వ్యాపారవేత్త కడుదుల మానస నిరంజన్ రెడ్డి పెళ్ళిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి,




చిలకాని భాస్కర్, సినియర్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టు బండిపెల్లి మధు మరియు మృతుడి కుటుంబసభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే.!

### - ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాజ్ అహ్మద్

చిన్నకోడూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 15 (తెలంగాణా పత్రిక):అందమైన చేతిరాత ప్రతి ఒక్కరికి సాధ్యమే నని ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాజ్ అహ్మద్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్రముఖ చేతిరాత నిపుణులు శ్రీ ఎజాజ్ అహ్మద్ రాతలో నైపుణ్యాలు నేర్పారు. తెలుగు , హిందీ ఆంగ్ల భాషలో అందంగా రాసే విధానం తెలిపారు. ఈ సందర్భంగా ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ చేతిరాత విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ అక్షరాలను అందంగా గుండ్రంగా రాయవచ్చునని తెలిపారు. రాత విషయంలో శ్రద్ధ లేకపోవడం వల్ల కుదిరిచ్చి రాయలేకపోతున్నారని తెలిపారు. చేతిరాతను అందంగా రాసేవారికి జ్ఞాపక శక్తి మెండుగా ఉంటుందన్నారు. దీనివల్ల చదువులో చక్కగా రాణిస్తారని తెలిపారు. అందమైన చేతిరాత వల్ల పరీక్షలో మంచి మార్కులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. చేతిరాతను అందంగా రాసేవారిలో అక్షర దోషాలు భాషా దోషాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. విద్యార్థులు తమ చేతిరాతను



మెరుగుపరుచుకోవడమే కాక సభ్యత, సంస్కారం కలిగి ఉండాలని చెప్పారు. తల్లి దండ్రుల పట్ల గౌరవం వ్యక్తిగత క్రమశిక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా తెలుగు హిందీ ఆంగ్ల అక్షరాలను అందంగా రాయడంపై మెళకువలు తెలిపారు. ఈ సందర్భంగా ఎజాజ్ అహ్మద్ ను పాఠశాల తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల బాపు రెడ్డి, బొజ్జ రాజయ్య, బాలగోని రాంమోహన్ , కాల్వ మురళీధర్, షాదుల్లా, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి సిహెచ్సిలో వైద్య సేవలు భేష్...





### - ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది
### - సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు
### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):కౌడిపల్లి మండల కేంద్రంలోని సిహెచ్సిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రోగుల గదులు, మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. సేవలుబాగున్నాయా, ఏం సమస్యలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని గతంలో ఒకసారి తణికి చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని గుర్తు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్య అధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తున్నామన్నారు. సిబ్బంది హాజరు బాగుందన్నారు. స్వంత నూతన భవనాన్ని మార్చి నెల చివరి వరకు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నూతన భవనం త్వరలో ప్రారంభించుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పాస్ పంపిణీ...

### - చిగురు వెంకన్న ఆధ్వర్యంలో

ముస్తాబాద్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వికలాంగుల కు ఉచిత బస్ పాస్ లు 25 మందికి బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న అందజేయడం చేయడం జరిగింది, కావున ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదాసు భూమయ్య , దాసోజు శ్రీనివాస్ , సుతారి భగత్, తదితరులు పాల్గొన్నారు.



# దళిత విద్యార్థి చేతులు నరకడం దారుణం..

**- ఆధునిక యుగంలో అటవిక చర్యాలా..!?**
**- దుండగులను కఠినంగా శిక్షించాలంటూ డి బిఎఫ్, పిడిఎస్యు, దళిత, విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్.**




సిద్దిపేట, ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక):తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికడం దారుణమని... దుండగులను కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్, పిడిఎస్ యు, పివైఎల్ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్ లు మాట్లాడుతూ తమిళనాడు లోని మాన మధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ ను నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థు లైన వినోద్, ఆది ఈశ్వరం, వల్ల రాస్ స్వామిలు దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నేటి ఆధునిక యుగంలో అటవిక చర్యలకు పాల్పడటం సిగ్గు చెటన్నారు. దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిల్, డిబిఎఫ్ జిల్లా నాయకులు బెజ్జంకి తిరుపతి, దప్పు దశరథులు, సంపత్ కుమార్, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**- వేడుకలలో పాల్గొన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):నిజాంపేట మండల కేంద్రంలో గిరిజన ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సందర్భంగా శనివారం మండలంలోని ఆరు గ్రామాల తాండ వాసులు మండల కేంద్రానికి చేరుకొని బంజారుల నృత్య ప్రదర్శన మధ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొనడంసంతోషంగా ఉందన్నారు. సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మంగ్య నాయక్, లౌడ్య రామ చందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, దేవేందర్ నాయక్, సూర్యనాయక్, తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అమర సేనా రెడ్డి, మండల అధ్యక్షుడు మారుతి, నసీరుద్దీన్, పంజా మహేందర్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావు, దేమే యాదగిరి, నాగరాజు, కొమ్మట సత్యనారాయణ, కొమ్మట బాబు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య, లింగం గౌడ్, వినోద్ నాయక్, రవి నాయక్, నాగరాజు, గుమ్మల అజయ్, మహేష్, వెంకట్ పలువురు గిరిజన లంబాడి సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15.కోటగిరి మండలంలోని దేవునిగుట్ట తండాలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులందరూ ధూపాదీప నైవేద్యం చేసి కొబ్బరికాయలను కొడుతూ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలోని సేవలల్ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ ను కోసి భక్తులకు పంచిపెట్టారు. మహిళలు లంబాడి వేషధారణతో గ్రామస్తులు అందరికీ ఆనందింప చేశారు. ఆటపాటలతో నృత్యాలను చేస్తూ సందడి చేశారు. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పౌరా దేవి రాంరావ్ మహారాజ్ శిష్యుడు శివ్ మహారాజ్ చలపతిరావు సుధీర్ కుమార్ తాండ నాయక్ కారోబార్ గ్రామ పెద్దలు, ఆలయ వేడుకలను జరుపుకొనుటకు చందాల రూపంలో ఆర్థిక సహాయం చేసిన వారు లక్ష్మారెడ్డి రమణారెడ్డి శ్రీధర్ గౌడ్ ఫుల్ సింగ్ , జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు కోలా సీతారాం మండల అధ్యక్షుడు వడిత్య తారాసింగ్ సేవాలాల్ సేన సభ్యులు కోర్ర రవి కిషన్ గుగులోత్ సురేష్ యువకులు జైపాల్ యశ్వంత్ గంగారం, పకీర పుండలిక్ గోపాల్ కిషన్ పవన్ లక్ష్మణ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయి

**- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**
**- దేశాయి పేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న కలెక్టర్....**
**- విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలెక్టర్ చిట్ చాట్....**
**- జిల్లా వ్యాప్తం గా 125 పాఠశాలల్లో విద్యార్థి తల్లిదండ్రుల సమావేశాలు**





వరంగల్ జిల్లా ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు.శనివారం వరంగల్ జిల్లా పరిధి దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో నిర్వహించిన పేరెంట్స్ సమావేశం లో కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్ చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్థాయని, ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని అన్నారు. పిల్లల విద్యా విధాన తీరు పై వారం లో ఒకసారి అయినా సమీక్షించాలని, పిల్లల విద్య సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమం లో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం





చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు పరిధిలో, సమ్మక్క సారలమ్మ 25వ వార్షికోత్సవము జాతర మహోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా సమ్మక్క సారక్క గద్దెల యందు ఘనంగా నిర్వహించిన ది.12.02.2025 నుంచి ది. 15.02.2025 వరకు విజయవంతంగా జరిగిన జాతర మహోత్సవం శనివారం అమ్మవార్లను తిరిగి వన ప్రవేశం చేసి ముగించారు. ఈ జాతర కార్యక్రమానికి సహకరించి, విరాళాలు సమర్పించిన దాతలకు, అధికారులకు , అనధికారులకు, వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ, భక్త బృందం, గ్రామ పెద్దలు మరియు గ్రామ కమిటీ వారు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15:కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ కృష్ణ దేవాలయం లో శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక పూజలలో నిర్వహించి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డి గారిని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, బీచుపల్లి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు రాజు, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొండే తిరుపతి



చిన్నకోడూర్/సిద్దిపేట, ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక): లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎన్నుకున్నట్లుగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.నూతన అధ్యక్షులుగా కుండే తిరుపతి బీరయ్య, ఉపాధ్యక్షులుగా బంక చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా పిట్ల పోచయ్య, సహాయ కార్యదర్శిగా గుండు వెంకటేష్, కోశాధికారిగా కోనేటి కర్ణాకర్, సహాయ కోశాధికారిగా మిట్టపల్లి బైండ్ల సుధాకర్, సలహాదారులుగా వేములవాడ చందు, ఒగ్గు రమేష్, కన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రొంపల్లి రాజు, ఎలుక అరుణ్ కుమార్, కోనేటి రాజు, తంబలి సంతోష్, ఏదుల దేవేందర్ రెడ్డి, శనిగరం వెంకట్, వనం కనకరాజు, సమన్వయకర్తలుగా కోనేటి మహేష్, మదూరి రాజు, ఎలుక నాగరాజు, వీరిని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ లైట్ మోటర్ వెహికల్ యజమానులకు డ్రైవర్లకు భద్రత లేకుండా లేకుండా పోయిందని ప్రభుత్వాలు మా గోసాలు వినాలని మా కోసము ప్రభుత్వాలు ఆలోచన చేసి భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారు

**-ప్రధానమంత్రి మోదీ పై వ్యక్తిగతంగా మాట్లాడితే సహించేది లేదు**
**-రాహుల్ గాంధీ కి తనది ఏ కులమో అని చెప్పే ధైర్యం ఉందా**
**-బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు**



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):-సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయడంపై బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు మండిపడ్డారు.ఈ సందర్భంగా పొట్టి రాములు స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ తో మాట్లాడుతున్నారని సొంత మంత్రులు,ఎమ్మెల్యేలు తెర వెనుక రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి ఎలా తప్పించాలో అని ప్రయత్నాలు చేస్తున్నారని దానితో రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ కి గురవుతున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీ కుల విషయం ప్రస్తావిస్తూ 2001లో మోదీ కులం మార్పిడి చేసుకున్నారని అనడం రేవంత్ రెడ్డి అవగాహన లోపం అని అన్నారు.నిజంగా మోదీ కులాన్ని బీసీ లో చేర్చినది 1994 లో అని నాడు గుజరాత్ లో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ముఖ్యమంత్రిగా చబిల్ దాస్ మెహతా ఉన్నారని గుర్తు చేశారు.దేశ ప్రధానిపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే భారతీయ జనతా పార్టీ నాయకులు ఎవరు కూడా సహించబోరని అన్నారు.దమ్ము ధైర్యం ఉంటే ముందు రాహుల్ గాంధీ కులం ఏంటో చెప్పాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.మోదీ కులం మార్చుకుంటే 2004 నుండి 2014 వరకు ఉన్న యూపీఏ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఒకసారి హైడ్రా అని,మూసి ప్రక్షాళన అని,అల్లు అర్జున్ అరెస్ట్ అని ఇలాంటి ఇష్యూస్ ని క్రియేట్ చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని విమర్శించారు.వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పూజా కార్యక్రమాలతో సుధీర్ బాబు ‘జటాధర’ ప్రారంభం

నవ దళపతి సుధీర్ బాబు హీరోగా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న చిత్రం జటాధర. సూపర్ నేచురల్ మైథలాజికల్ జానర్లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం నేడు హైదరాబాదులో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. జటాధర ప్రారంభోత్సవానికి దర్శకుడు హరీష్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు మోహన ఇంద్రగంటి, సూపర్ స్టార్ మహేశ్ బాబు వదిన శిల్పా శిరోద్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తం షాట్ కు హరీశ్ శంకర్ క్లాప్ కొట్టారు.జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు.

# ఘనంగా పెద్దమ్మ బోనాలు..

### -ఉత్సాహంగా పాల్గొన్న ముదిరాజ్ కులస్తులు.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక ఫిబ్రవరి,15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థులకు ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లి ఉత్సవాలలో భాగంగా గురువారం పోచమ్మ తల్లికి బోనాల పండగ నిర్వహించారు శుక్రవారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి ప్రతి ఇంటికో బోనం చొప్పున నెత్తిన పెట్టుకొని బైండ్ల పూజారుల డప్పు చప్పుల్ల తో విన్యాసాల మధ్య వివిధ వేషధారణల మధ్య డబ్బు చప్పులతో ఊరేగింపుగా బోనాలు తీసుకొని పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి దీప దూప నైవేద్యలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్



సంఘం సభ్యులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్

సిరిసిల్ల, ఫిబ్రవరి15,( తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో



సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షార్చన పోస్టర్ విడుదల చేసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్...

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు ఫిబ్రవరి 17వ తారీఖున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పుట్టినరోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వృక్షార్చన పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..ఈ సందర్భంగా సుంక్ రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ( హరిత సేన వృక్షార్చన ) కార్యక్రమంలో మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యుల తన జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తారీఖున ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు మన కేసిఆర్, హరిత హారంతో రాష్ట్రా మంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని వారు తెలిపారు ఇప్పుడు కూడా వారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటలని నాటిన తేది : 17 – 2 – 2025 నా 9000365000 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు




కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ ఎండి అజ్జు,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గుంటి శంకర్,చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రమేష్, బోయిని రాజు,దాసరి సుధాకర్,ఎండి హైమద్ హుస్సేన్, కపు సంగం అధ్యక్షులు బుర్ర రాజు దూస మధు,గుర్రం జగన్ గౌడ్,ఎడపెల్లి శ్రీరాములు వసల శ్రీనివాస్,కట్ట లింగయ్య పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ బుర్ర పూర్ణ చందు. పాల్గొన్నారు.

# పరిశ్రమలో తొలగించిన కార్మికులను తక్షణమే డ్యూటీలోకి తీసుకొని వారిని పర్మినెంట్ చేయాలి



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 15)సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా- మద్దతు తెలిపిన సిఐటియుసదాశివపేట ప్రాంతంలో %వీటీట (గాజూశ్రీ%) పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని ఎంఆర్ఎఫ్ యాజమాన్యం తక్షణమే కార్మికులను డ్యూటీలోకి తీసుకొని వారిని పెర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులందరూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందిఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురి చేసి వారిని డ్యూటీల నుండి తొలగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి కంపెనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్మికులను ఎలా తొలగిస్తారని ఆయన యజమాన్యాన్ని ప్రశ్నించారు. ఎంఆర్ఎఫ్ యజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తించడం కార్మిక చట్టాలను నిర్ధాక్షణంగా ఉల్లంఘించడం జరిగింది అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. సమస్య గురించి కార్మికులు అడుగుతే వారిని డ్యూటీ నుంచి తొలగించడం అంటే కార్మిక హక్కులను యజమానియం కాలరాస్తుంది అన్నారు. కార్మికుల యొక్క గొంతు యజమాన్యం నిర్ధాక్షణంగా తొక్కుతుంది. ప్రశ్నిస్తే బెదిరింపులు డ్యూటీ నుంచి తొలగించడం ఎంఆర్ఎఫ్ యాజమాన్యం మొక్క నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. తక్షణమే కార్మికులను డ్యూటీ లోకి తీసుకొని కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఆయన యజమాని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండదండలు ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ కార్మికులకు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు

# దళిత విద్యార్థి చేతులు నరికడం దారుణం

### - ఆధునిక యుగంలో అటవిక చర్యాలా..
### - దుండగులను కఠినంగా శిక్షించాలంటూ డి బిఎఫ్, పిడిఎస్యు, దళిత, విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్.

సిద్దిపేట, ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక):తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికడం దారుణమని... దుండగులను కఠినంగా శిక్షించాలని డిబి ఎఫ్, పిడిఎస్ యు, పివైఎల్ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్ లు మాట్లాడుతూ తమిళనాడు లోని మాన మధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ ను నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థు లైన వినోద్, ఆది ఈశ్వరం, వల్ల రాస్ స్వామిలు దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నేటి ఆధునిక యుగంలో అటవిక చర్యలకు పాల్పడటం సిగ్గు చెటన్నారు. దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం



తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిల్, డిబిఎఫ్ జిల్లా నాయకులు బెజ్జంకి తిరుపతి, డప్పు దశరథులు, సంపత్ కుమార్, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే

### -కాంగ్రెస్ నేత బుర్ర రవితేజ వెల్లడి.

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి.15 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవమని తెలిసే బీఆర్ఎస్ పార్టీ తెర వెనుక బీజేపీ కి మద్దతు తెలుపుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ ఆరోపించారు.సిరిసిల్లలో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిరుద్యోగులు కొట్టిన దెబ్బకి బీ ఆర్ ఎస్ పార్టీ చావు దెబ్బ తిందన్నారు.ఆరేళ్లలో యాభై వేల ఉద్యాగాలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం భర్తీ చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం లోనే 55,153 ఉద్యోగాల నియామక ప్రక్రియ పూర్తి చేసిందన్నారు. కేవలం 56 రోజుల్లో 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందన్నారు. నాడు బీ ఆర్ ఎస్ హయాంలో నిరుద్యోగుల చావు డప్పులు మోగితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల పెళ్లి డప్పులు మోగుతున్నాయన్నా రు. బీసీ బిడ్డను టీ జీ పీ ఎస్సీ బోర్డ్ కు చైర్మన్గా నియమించి ఈ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి అన్ని గ్రూపుల నియామక ప్రక్రియ ను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతుందన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను కులగణన



చేసి నిబద్ధతతో చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ ను గెలిపించాలని కోరారు. ఇందులో డీ సి సి లీగల్ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కన్వీనర్ శేఖర్ , వివేక్, స్పోక్ పర్సన్ గొడిశల భగవాన్, బొద్దుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు విశాల్, ప్రణీత్ పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం

### -బంజారాల స్వచ్ఛమైన జీవితానికి మార్గదర్శి
### - జాతి ఉన్నతికి కృషి చేసిన ఆయన వారికి ఆరాధ్య దైవం
### - గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక)శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారాలు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి సర్దార్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీసంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, శ్రీసంత్ సేవాలాల్ బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛమైన జీవితం గడిపి ఆదర్శంగా నిలవాలని బంజారాలకు బోధించిన ఆయన స్ఫూర్తితో నేటి తరం యువత అదే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. అయితే బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశవ్యాప్త పర్యటన చేపట్టి వారి పాలిట దేవుడు, ఆరాధ్య దైవంగా నిలిచిన మహోన్నతుడు శ్రీ సంత్ సేవాలాల్ అని కొనియాడారు. కొండ ప్రాంతాలు, గ్రామాలకు దూరంగా, అడవుల్లో సమైక్య జీవనం గడిపే బంజారాల





ప్రేమ, అనురాగం వారి సొంతమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దండ నర్సింహారెడ్డి, నేతలు జంగం రమేష్ గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి , డప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, మహేందర్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్ సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ బి.సత్య ప్రసాద్

ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కింద ఇండ్ల నిర్మాణం కోసం మంజూరు చేయబడతాయి అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఉన్న అర్హత గల దరఖాస్తుదారులను గుర్తించి ఆర్ సి సి గృహాలకు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక్క పడకగది హాల్ కిచెన్ టాయిలెట్స్ వంటి సౌకర్యాలతో నిర్మించబడతాయని అన్నారు.భవన నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణం కోసం సర్వే సమయంలో ఫోటో తీసిన మార్క్ ఔట్ ఇవ్వాలని



అన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, బి గౌతమ్ రెడ్డి డిఆర్డిఓ రఘు వరుణ్ ఎంపీడీవోలు ఎంపీఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**-ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన**
**సిరిసిల్ల టౌన్**



(తెలంగాణ పత్రిక). ఫిబ్రవరి –15.జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కష్టించే మనస్తత్వం..! మీనాక్షి నటరాజన్ సొంతం

**-ఆమె నాయకత్వం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అదృష్టం..!**
**-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక): కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత తనతో పాటు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అయితే రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీతో పాటు రైతు భరోసా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, పేదలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో చేపట్టిన కుల గణనతో ప్రతిపక్ష పార్టీలు వణికి పోతుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని, అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, దప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...





ఎలిగేడు, ఫిబ్రవరి15, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపెల్లి శాసనసభ్యులు సిహెచ్ విజయ రమణారావు. కార్యక్రమం నా నేస్తం అనే చారిటబుల్ ట్రస్ట్ మండలానికి సేవ సంకల్పంతో 1987 – 88 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన శ్రేయోభిలాషులు ఈ ట్రస్ట్ ను స్థాపించి, సమాజ సేవలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యంగా పేదలకు, విద్యార్థులకు, రోగులకు, నిరుద్యోగులకు, యువతకు, వృద్ధులకు, అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ కి. ఎమ్మెల్యే విజయ రమణారావు తనవంతుగా ట్రస్ట్ కు రూ. 50000/– రూపాయలు, డొనేట్ చేస్తున్నానని ఇంకా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహించాలని ట్రస్టు సభ్యులను కోరారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అర్షణపల్లి రాజేశ్వర్ రావు తమ నాన్న పేరుమీద కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి, వీరగోని లక్ష్మీనారాయణ గౌడ్, ట్రస్ట్ పూర్వ అధ్యక్షులు పెంట శ్రీనివాస్, ట్రస్ట్, సభ్యులు వెంగల్ దాస్, అశోక్, పూసారపు శ్రీనివాస్, ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు కృతజ్ఞత తెలిపిన గ్రామ ప్రజలు.



ఎలిగేడు, ఫిబ్రవరి15, (తెలంగాణ పత్రిక)– ఎలిగేడు మండల్, ముప్పిరి తోట గ్రామంలో ఉన్న, రౌండ్ బాయిలో ఏర్పడిన చెత్తాచెదారాన్ని తొలగించాలని తెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి, అధికారులు వెంటనే స్పందించి బాయిలో ఏర్పడిన చెత్తాచెదారాన్ని తొలగించి, బాయి చెట్టు బ్లీచింగ్ పౌడర్ చల్లిపించి, క్రిములు, కీటకాలు లేకుండా చేసినందుకు గాను గ్రామ ప్రజలు, అధికారులకు కృతజ్ఞత తెలిపినారు. అయ్యా అధికారులారా బావిలో పడిన చెత్తాచెదారాన్ని తొలగించడమే కాకుండా, దీనికి శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని బావి చుట్టూ ఉన్న పెద్దపెద్ద ఉన్న చెట్లను, చెట్ల కొమ్మలను తొలగించాలని, అప్పుడే బావిలో చెట్ల యొక్క ఆకులు, కొమ్మలు పడే అవకాశం ఉండదని. అలాగే బావి చుట్టూ ఉన్న కట్ రౌతు రోడ్డుకు సమానంగా ఉండడంతో వచ్చే పోయే వాహనదారులు భయంకు గురవుతున్నారని, అలాగే చిన్న పిల్లలు ఉన్నచోట తల్లిదండ్రులు కూడా భయపడుతున్నారని, బాయి యొక్క కట్ రౌతు ఎత్తును కూడా పెంచాలని, గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

# కొడిమ్యాల ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ కేసుల పరిశీలన

**-జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



కొడిమ్యాల ఫిబ్రవరి 15. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లెప్రసీ కేసుల పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యారు. తేదీ.21.02.2025 రోజున రాష్ట్ర లెప్రసీ బృందం వస్తున్న సందర్భంగా,మండలంలోని అన్ని సస్పెక్టెడ్ కేసులను,పాత కేసులను,మందులు వాడుతున్న కేసులను పరిశీలించి, మందులు వాడే విధానం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అందరికీ అవగాహన కల్పించారు.అందరూ పాదరక్షలు ధరించాలని చెప్పారు.అందరూ కూడా లెప్రసీ గురించి అవగాహన కలిగి ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో పాటు మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.రాజశేఖర్,సూపర్వైజర్లు శ్రీనివాస్,అలివేలు హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓకే నెంబర్ ప్లేట్ తో రెండు బైకులు..

**-ఓకే నెంబర్తో తిరుగుతున్న నకిలీ బైక్ రూ. 4500 ల చలాన్లు**
**-అసలు వ్యక్తి బైక్ పై భారం వెలుగులోకి వచ్చిన నకిలీ బైకుల వ్యవహారం**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గుండం ప్రభాకర్ గుప్తా శివ్వంపేటలో కిరాణంషాప్ నడుపుతున్నాడు. అయితే ఆయన ఎప్పుడో ఒకసారి బైక్ పైన హైదరాబాద్ వెళ్ళేవారూ. అయితే రెండు రోజుల క్రితం తన గోల్డ్ కలర్ హెూండా యాక్టివా టిఎస్ 35 బి 3539 పై హైదరాబాద్ వెళ్లగా అక్కడ ట్రాఫిక్ పోలీసులు ఆపి పెండింగ్ చలాన్ల కోసం చూడగా రూ. 4500 రూపాయల ఏడు చలాన్లు ఉన్నాయని తెలుపగా ఓనర్ కంగుతిన్నాడు. హైదరాబాద్ ను నేను ఎక్కువగా రాను, నాకు చాలాన్లు ఉండవు, నేను ప్రతి ఒక్క ట్రాఫిక్ నిబంధనను పాటిస్తాను ప్రభాకర్ వారితో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈచాలాన్ లో చెక్ చేయగా తన నంబర్తో ఒక వైట్ కలర్ నకిలీ బైకు తిరుగుతుందనే విషయం తెలిసింది. దీంట్లో పోలీసుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు. హెల్మెట్ లేదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ అని, వేరేవరిదో టిఎస్ 35 బి 3839 తో రూ.1200 రూపాయల బైక్ చాలాన్లు కూడా పోలీసుల నిర్లక్ష్యం వల్ల ప్రభాకర్ గుప్తకు రావడం జరిగింది. ఇప్పటికైనా వాహనదారులతో పాటు పోలీసులు, రవాణాశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బ్లాక్ డే సందర్భంగా సైనిక గ్రూప్ ద్వారా అన్న ప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15 2019 ఫిబ్రవరి 14 పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ 2025 ఫిబ్రవరి 14 ను బ్లాక్ డే గా ప్రకటించడం జరిగింది అమరులైన భారత సైనికులను తలుచుకుంటూ సైనిక గ్రూప్ ఫౌండర్స్ అరిగే లోకేష్ ముదిరాజ్,బండారి ప్రసాద్ ముదిరాజ్,కట్టెబోయిన శివకుమార్ యాదవ్,లాటి సాయి కలసి నిన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల మండలం సూరారం పరిధిలో అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులు,ప్లకార్డులతో నివాళులర్పించి అనంతరం ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల ఆకలి తీర్చడం కోసం సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ గారి తండ్రి కీ"శే" బండారి పెద్దనర్సయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థంగా సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో అన్నప్రసాద,నీటి వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. అన్నప్రసాదాలు స్వీకరించిన రోగులు సైనిక గ్రూప్ వారిని మెచ్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్స్ లోకేష్ ముదిరాజ్,ప్రసాద్ ముదిరాజ్,శివ కుమార్ యాదవ్, లాటి సాయి కుమార్ మరియు గౌస్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భేటీ బచ్చావో భేటీ పడవో కార్యక్రమం లో భాగంగా అవగాహన సదస్సు...



మల్లాపూర్ :ఫిబ్రవరి 15 2025 (తెలంగన పత్రిక) మల్లాపూర్ మండల్ వెంకట్రావుపేట్ గ్రామం లో భేటీ బచ్చావో భేటీ పడవో కార్యక్రమం ఎం ఓ శ్రీకాంత్ జగిత్యాల్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.10 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి అమ్మాయికి సుకన్య సమృది అకౌంట్ తీయడం జరుగును కావున. గ్రామంలోని 10 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుని మెరుగు పరచడానికి ఒక్క అడుగు ముందుకు వేయండి అని చెప్పడం జరిగింది అలాగే లైఫ్ ఇన్సూరెన్స్ అయినటువంటి పి ఎల్ ఐ మరియు ఆర్ పి ఎల్ స్కీమ్స్ గురించి తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లొ అన్నపు ప్రవళిక భూమేష్ వారి కూతురు కి సుకన్య సమృది అకౌంట్ ఓపెన్ చేయడం జరిగింది. ఇంకా ఎవరికీ అయినా ఈ పథకం లొ చేరాలి అనుకుంటే పోస్టల్ అధికారులు రఘు,మరియు సుమతి,వేంపల్లి వెంకట్రావుపేట్ లొ సంప్రదించగలరు అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లొ పంచాయతీ కార్యదర్శి వేల్పుల సురేష్ కారోబార్ జోగుల నరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానవాడ గ్రామంలో ఈ రోజు పిఏసిఎస్ డైరెక్టర్ పదవి కాలం ఆరు నెలలు పొడిగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, డైరెక్టర్లు ఆకుల రవి, ఐరెడ్డి రాజిరెడ్డి, రాజ్యలక్ష్మి, తోడేటి బాలయ్య, బ్యాంకు సిబ్బంది మండల్ ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు లాగల దేవయ్య,బత్తిని శేఖర్, పాల్గొనడం జరిగింది

# ఎంపీటీసీ/జడ్పీటీసీ/వారీగా ఫైనల్ పోలింగ్ స్టేషన్ లిస్ట్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేదీ: 15.02.2025 రోజున స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు యం.పి,టి.సి / జడ్పీ.టి.సి వారిగా ఫైనల్ పోలింగ్ స్టేషన్ లిస్టు పబ్లికేషన్ చేయడం జరిగింది. అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అతారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీమా జయశీల, మం. ప్ర. ప. బోయినిపల్లి ఆధ్వర్యంలో చేయనైనది.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మభిక్షం

### -సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంటు సభ్యుడు జాతీయ నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103 జయంతి కార్యక్రమం ఆలేరులో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం జరిగింది.ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ..పీడిత ప్రజల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మభిక్షం.బొమ్మగాని ధర్మబిక్షం అనేక పోరాటాల బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు నడిపి గీత వృత్తికే వన్నెను తెచ్చిన మహా నాయకుడు,ఎమ్మెల్యే గెలిచి నల్లగొండ నుండి రెండు తరుములు పార్లమెంట్ గా పోటీ చేసి ఘనవిజయాన్ని సాధించుకున్న గొప్ప నాయకుడు తెలంగాణ సాయుధ పోరాటం మొదలు నుండి ప్రజలకు విముక్తి జరిగేంత వరకు అల్పెరుగని పోరాటాలు నడిపిన యోధుడు,ఐదు సంవత్సరాలు జైల్లో ఉండి విద్యార్థుల నుండి ఉద్యమానికి ఊపిరి పోసిన కామ్రేడ్ ధర్మాభిక్షం ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గీత పని వాళ్ళ సంఘం జిల్లా నాయకులు ఆయిలి సత్తయ్య,గీత పరివార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ..అనేక ఉద్యమాలు నడిపిన మార్కెట్లో కళ్ళును నిషేధాన్ని ఉంచొద్దని కొట్లాడిన మొనగాడు ధర్మబిక్షం అని అన్నాడు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గణగణ శంకర్ గౌడ్ మొరిగాడి బొందయ్య గీత పని వాళ్ళ సంఘం జిల్లా సెక్రెటరీ పబ్బు యాదయ్య పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మండల పార్టీ కార్యదర్శి చౌడబోయిన కనకయ్య పోతు ప్రవీణ్ పున్నబోయిన రవి జాతకాని మాణిక్యం మాటూరు జానమ్మ భవాని సంపత్ రామానుజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షం103వ జయంతి



కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 15. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 103 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాట యోధులు గీతా పనివాళ్ల సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ బొమ్మ గాని దర్మబిక్షం 103 జయంతి సందర్భంగా కోటగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ మండల అధ్యక్షులు వెంక గౌడ్ మాట్లాడుతూ.... ఈత కార్మికుల హక్కుల కోసం గీత సొసైటీలో ఏర్పాటు కోసం ఎంతో కృషి చేసిన మహానీయుడు ధర్మభిక్షం అన్నారు. ఆయన పోరాట ఫలితమే గీత సొసైటీలు ఐదు ఎకరాల భూమి వన పెంపకం గీత కార్మికులకు పెన్షన్ లభించిందని అన్నారు. ధర్మ బిక్షం సూర్యాపేటలో 1922లో గీత కార్మికుల కుటుంబంలో జన్మించినాడు గౌడ కులస్తుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించినాడు. గౌడ కులస్తుల పిల్లల కోసం గౌడ హాస్టల్ హైదరాబాదులోని నెలకొల్పారు కాబట్టి ప్రభుత్వం అలాంటి మహనీయుడి జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ధర్మ బిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండి పై నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిసిఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ గీతా పని వాళ్ళ సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్ ఎం కృష్ణ గౌడ్ శ్రీధర్ గౌడ్ నరేష్ గౌడ్ రాజా గౌడ్ సురేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మీకోసం మేమున్నాం..

### -టీం ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా ఆర్థిక సహాయం
### -ఒక్కొక్కరి సహాయం ఎన్నో కుటుంబాలకు అండగాచైర్మన్ నీలి ప్రకాష్



చర్ల ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక).చర్ల మండలం పరిధిలో ఉన్న ఉంజుపల్లి గ్రామానికి చెందిన అక్కా తమ్ముడు, ఇర్ప ముత్తయ్య బుల్లెమ్మ లకు చెందిన నివాస స్థలం జనవరి 27న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి బూడిద అయ్యింది. వారు కట్టు బట్టలతో నిరాశ్రయులైన పరిస్థితి నెలకొన్నది. వీరి కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మీకోసం మేమున్నాం టీం ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా ప సేకరించిన రూ 6,000లు, రూ 7,000ల విలువ గల నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, దుస్తులను శనివారం కుంజా శ్రీను, ఇర్ప అనసూయ టీచర్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. బాధితుడైన ఇర్ప ముత్తయ్యకు 2 నెలల క్రితం జరిగిన ఈ ఘటనలో కాలు ఫ్రాక్చర్ అయి, మంచానికి పరిమితమయ్యాడు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా ఒక్కొక్కరు ఎంతొకొంత సహాయం చెస్తే ఎంతటి క్లిష్టమైన సమస్యలనైనా అవలీలగా అధిగమించ గలుగుతారని అన్నారు. సహకారం అందిస్తూ సంస్థను ముందుకు తీసుకు రావాలని కోరారు. వంట సామాగ్రి - దుస్తులను వ్యక్తిగతంగా సహాయం చేసిన ఇర్ప అనసూయ టీచర్ కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంగూరు నర్సింహారావు, దొడ్డ ప్రభుదాస్, బూహ్యావరపు ప్రతాప్, కొమరవరపు రవి, ఇర్ప ఉమ, ఇర్ప శ్రావణి, ఇర్ప అంజిబాబు, పూనెం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సారోత్తం రెడ్డి గెలుపు కోసం భాజపా విస్తృత ప్రచారం

### -బడ్జెట్ పాఠశాలల కొరకు పోరాడిన వ్యక్తి
### -ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించగలిగే పార్టీ భాజాపా
### -భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి



పాలకుర్తి,ఫిబ్రవరి 15(తెలంగాణ పత్రిక):ఉమ్మడి నల్లగొండ - వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ పాలకుర్తి మండలం కేంద్రంలోని సుధా హై స్కూల్ ,ప్రగతి విద్యానిలయము, సిద్ధార్థ విద్యాలయంలో స్థానిక మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులి సర్వోత్తమ్ రెడ్డి గారు 317 జీవో మరియు ఉపాధ్యాయుల జీతభత్యాలపై అనేకమార్లు ఉద్యమించారని, అదేవిధంగా ప్రైవేట్ విద్యా రంగంలో బడ్జెట్ స్కూళ్ల కొరకు అనేకమార్లు ఉద్యమించారని, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని వారిలో ఆర్థికాభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి సరొత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు. కాబట్టి ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు ,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు రవికుమార్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు నూనావత్ శంకర్,యువ మూర్చ నాయకులు అమరేందర్,నవీన్ రెడ్డి, భాస్కర్, ఉపాధ్యాయులు మారోజు భాస్కరా చారీ,దిలీప్,శరత్,సదాలక్ష్మి,విజయ,శ్రీనివాస్,సతీష్,దామోదర్,రజిత, తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక యుగమా.!? ఆటవిక యుగమా...

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక): దళితులు బుల్లెట్ బండి ఎక్కడాన్ని జిర్ణించుకోలేక చేతులు నరకడం చూస్తుంటే ఈ దేశం ఆధునిక యుగము వైపు అడుగలు వెస్తుందా.!? ఆటవికం వైపు మళ్ళుతుందా.!? అనే అనుమానం వస్తుందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం డిబిఎఫ్ అధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తమిళనాడు లోని మానమధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ ను నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థులైన వినోద్, ఆదిఈశ్వరం, వల్లరాస్ లు స్వామిపై దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆధునిక యుగంలో ఆటవిక చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు చంద్రం, దళిత నాయకులు అరికుల్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ధర్మ రక్షా దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 15 శివశక్తి జిల్లా ఉపాధ్యక్షులు దాకూర్ శివ గౌడ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యలయంలో ఆదివారం నాడు 10 గంటల నుండి ధర్మ రక్షా దీక్ష కార్యక్రమం ఉమ్మడి మెదక్ అండ్ రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధర్మ రక్షా దీక్ష క్రమంలో సనాతన ధర్మ రక్షకులు. హిందూసోదరులు పెద్ద పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శివశక్తి జిల్లా ఉపాధ్యక్షులు దాకూర్ శివ గౌడ్ శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ధర్మా రక్ష దీక్ష కార్యక్రమంలో ముఖ్య వక్త మావుదూర్ సూర్యనారాయణ మూర్తి. జాతీయ సాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి. ముఖ్య అతిథులుగా సమరసింహారెడ్డి ఎల్.ఎల్.బి అడ్వకేట్. కళ్యాణ్ కుమార్ చెట్లపల్లి శివశక్తి జాతీయ ప్రధాన కార్యదర్శి విశిష్ట అతిథి కరుణాకర్ సుగుణ శివశక్తి వ్యవస్థాపకులు అండ్ జాతీయ అధ్యక్షులు పాల్గొనడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ధర్మము. ధర్మరక్షణ. ధర్మరక్షకుల స్వరాక్షనులతోపాటుగా చట్ట పరిధిలోని సనాతన ధర్మ రక్షణకై పెద్దలతో సలహాలు సూచనలు ఉంటాయని అనంతరం పూజ గురువులు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధి డాక్టర్ మహంత్ శ్రీ సిద్దేశ్వర నందగిరి మహారాజు గారితో సనాతన ధర్మరక్షులకి ధర్మ రక్ష దీక్ష ఇవ్వడం జరుగుతుంది .ఇట్టి కార్యక్రమంలో సనాతన ధర్మ రక్షకులు అందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఫోటో రైట్ అప్. శివశక్తి జిల్లా ఉపాధ్యక్షులు దాకుర్ శివ గౌడ్ ఫైల్ ఫోటో.

# చెత్త చెదారం ఒక గ్రామానిది, దుర్వాసన ఇంకో గ్రామానికి...





### -గ్రామ ప్రజలు అందరూ కలిసి అడ్డుకున్న వైనం!

ఎలిగేడు, ఫిబ్రవరి15, (తెలంగాణ పత్రిక) - గ్రామంలో ఎక్కడ చూసిన డంపింగ్ యార్డ్ లో కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఎలిగేడు మండల్, రాములపల్లి గ్రామానికి కూత వేటి దూరంలో ఉన్న సుల్తానాబాద్ అనే గ్రామం. యొక్క చెత్తాచెదారం అన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోడ్ చేసి రాములపల్లి గ్రామంలో, పొలాల మధ్యలో గత నాలుగు రోజుల నుండి డంపు చేస్తున్నారని విషయం తెలుసుకున్న రాములపల్లి గ్రామస్తులు, గ్రామ కార్యదర్శి హరిబాబు అందరూ కలిసి చెత్తాచెదారం తీసుకు వస్తున్న సుల్తానాబాద్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను, అడ్డుకోవడం జరిగిందని. గ్రామపంచాయతీ కార్యదర్శి అయిన హరిబాబు మాట్లాడుతూ మీరు గత పది రోజుల నుండి సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చెత్తాచెదారాలు, చికెన్ వేస్టేజీలు, లాంటి వ్యర్ధపదార్థాలు మా గ్రామమైన రాములపల్లి గ్రామంలో డంప్ చేయడం వలన, డప్పు చేసిన వ్యర్థ పదార్థాల నుండి వచ్చే దుర్వాసన వలన చుట్టుపక్క రైతులు ఇబ్బందికు గురవుతున్నారని, కుక్కల బెడద ఎక్కువ అవడం జరుగుతుందని దీనితో రైతుల కుక్కల కాటుకు గురవుతున్నారని ఉద్దేశంతో, గ్రామస్తులు అందరూ కలిసి దీనిని అడ్డుకోవడం జరిగిందని మళ్లీ ఇలాంటి పనులు చేస్తే గ్రామపంచాయతీ పరంగా తగిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు.

# శ్రామినేర్ శిబీర్ పోస్టర్ల విడుదల...



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15.మార్చ్ 3 నుండి 9 వరకు నిర్వ హించే బౌద్ద దమ్మ దీక్ష శ్రామినేర్ శిబర్ పోస్టర్లను శనివారం వాంకిడి మండలంలో ని జేత్వాన్ బుద్ధ విహార్ లో బౌద్ద సంఘం నాయకులు విడుదల చేశారు.భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ యువజన సంఘం,సిద్దార్థ యువజన సంఘం,రామబాయి మహిళ మండలి ఆధ్వర్యంలో 7 రోజుల శ్రామినెర్ శిబిర్ కొనసాగుతుందనీ భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్ లు తెలిపారు.మహారాష్ట్ర లోని నాగపూర్ చెందిన బౌద్ద గురు బాదంతే భిక్షు దమ్మా సారధి బృందం ఆధ్వర్యంలో 7 రోజులపాటు దీక్ష శిబిరం కొనసాగుతుందని, బుద్దుడు చూపిన ఆశయ సాధనలో భాగంగా,ప్రపంచ శాంతి కొరకు ఈ శిబిరం నిర్వచడం జరుగు తుందని,వారం రోజుల పాటు వివిధ క్రతువులు కొనసాగుతాయని, సాధన,ఏకాగ్రత, నిష్ఠ నియమాలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పెర్గొన్నారు.బుద్ధుడు ఈ ప్రపంచానికి అందిమిన పంచశీల,అష్టాంగ మార్గం 10పార మితలు,బౌద్ద ధర్మ ఆచార,నియమాలను దీక్ష తీసుకున్న వారికి ఇందులో నేర్పడం జరుగుతుందని వారు తెలిపారు.ఇదిలా ఉండగా శ్రామనర్ శిబిరం కోనసాగే వారం రోజుల పాటు రాత్రి వెళ్లలో వివిధ సామాజిక ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బౌద్ద ధమ్మ దీక్ష శిబిరం కార్యక్రమాన్ని జిల్లా లోని బౌద్ద బాంధావులు సద్వినియోగించు కోవాలని కమిటి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ద మహా సభ,మండల అధ్యక్షులు జైరాం ఉప్రె,అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్,సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, సమాజ అధ్యక్షులు విలాస్,రాజేంద్ర ప్రసాద్,నాయకులు రోషన్, విజయ్, శ్యామ్ రావు,అరుణ్, బలవంత్,ప్రతాప్, రమేష్, రాజేశ్వర్,దుర్గం మనోజ్,జాడే రమేష్,వివేక్,రమేష్,దీపక్ ,ప్రదీప్,రాకేష్,చరణ్ ఉప్రే,పోచల,అశోక్, జనార్,తదితరులు పాల్గొన్నారు.

# పి ఓ ఎ పి ఒ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్

ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు పోలింగ్ సామగ్రి బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని చెక్ లిస్ట్ కు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్




ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘాల కాల పరిమితి పెంచడం హర్షనీయం




సిరిసిల్ల, టౌన్15 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక): సహకార సంఘాల కాలపరిమితి పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి. ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో పలువురు సహకార సంఘాల చైర్మన్ ల తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి మాట్లాడారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో సహకార సంఘాలు ముందుకెళ్తున్న తరుణంలో ఎన్నికల నిర్వహణకు పోకుండా మరో ఆరు నెలల గడువుతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కాలపరిమితిని పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయి పాలకవర్గాలు ఉంటేనే ధాన్యం కొనుగోలు, ఎరువుల అమ్మకాలు, తదితర విషయాల్లో రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. సమావేశంలో కోనరావుపేట సహకార సంఘం అధ్యక్షులు బండ నర్సయ్య, కొలనూరు అధ్యక్షులు సంకినేని రామ్మోహన్ రావు, సిరిసిల్ల అధ్యక్షులు బండి దేవదాస్ లు పాల్గొన్నారు.

# భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ కి రెడ్డి బిజినెస్ గ్రూప్ వారి డైరీ బహుకరణ...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 15): భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రాంరెడ్డిని కలసిన ఖమ్మం జిల్లా రెడ్డి బిజినెస్ గ్రూప్ జిల్లా అధ్యక్షులు, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ఎల్ఐసి యండిఆర్టి సీనియర్ ఏజెంట్ అయిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రామిరెడ్డి మాట్లాడుతూ. భవిష్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే మొదటి సంవత్సరం బైపిసి లో 438/440 బ్రాంచ్ నందు రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించి అద్భుత ఫలితాలతో శుభారంభం ఇచ్చింది అదేవిధంగా గత సంవత్సరం జరిగిన నీట్ ఫలితాలలో 43 మంది మెడికల్ సీట్లు సాధించే విధంగా చక్కటి శిక్షణ కార్యక్రమాన్ని అమలుపరిచి అద్భుత ఫలితాలు సాధించిన అగ్రగామి సంస్థల్లో ఒకటిగా నిలిచింది చక్కటి గ్రామీణ వాతావరణం లో బల్లేపల్లి నందు బాలికలకు పూర్తిస్థాయి ఏసీ క్యాంపస్ లో నిరంతర అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ యొక్క ప్రాంగణాన్ని పేరెంట్స్ ఎంతో అభినందిస్తున్నారు. మరొక క్యాంపస్ ఖమ్మం నడి బొడ్డున కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా విద్యార్థులకు డే స్కాలర్ క్యాంపస్ ని అదే విధంగా సర్దార్ పటేల్ స్టేడియం ఎదురుగా ఎమ్ఎస్ఆర్ బిల్డింగ్ నందు బాలుర క్యాంపస్ ను నిర్వహించడం జరుగుతున్నది చక్కటి భోజన వసతి లయబద్ధమైన శిక్షణా ప్రణాళిక అపార అనుభవం గల అధ్యాపక బృందం ఇంటిని మైమరిపించే భోజనంతో ఈ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ప్రతి తల్లిదండ్రులు వారి యొక్క ఆనందాన్ని ప్రతి క్షణం అభినందించడం ఈ యొక్క కళాశాల విశేషం ప్రతి తరగతికి 35 మంది విద్యార్థులతోనే ఈ కళాశాల నడపడానికి యాజమాన్యం నిర్ణయించడం ఆశ్చర్యానికి గురిచేసింది శ్రీ బండి రామిరెడ్డి ఫిజిక్స్ లెక్చరర్ గా విజయవాడ, హైదరాబాద్ లో ప్రముఖ విద్యాసంస్థల్లో పనిచేసిన 29 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఖమ్మం జిల్లాకు మెడికల్ సీట్లు తెప్పించాలని ధ్యేయం తో ఒక దృఢ సంకల్పంతో ఈ అకాడమీ ని ప్రారంభించడం జరిగింది స్థాపించిన మొదటి సంవత్సరంలో అద్భుత ఫలితాలని చూసిన తల్లిదండ్రులు ఎంపీసీ గ్రూప్ ని కూడా ప్రారంభించమని అనేకమంది కోరిక మేరకు ఈ సంవత్సరం ఎంపీసీ బాలబాలికల కొరకు రెండు సెక్షన్లు ప్రారంభించడానికి యాజమాన్యం నిర్ణయం తీసుకుని ఐఐటి, జేఈఈ మెయిన్స్ సీట్ లక్షసాధనగా కార్యక్రమం మరియు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని కళాశాల డైరెక్టర్ శ్రీమతి బండి శ్రీలత మరియు చైర్మన్ బండి రామిరెడ్డి తెలిపారు కళాశాలకు అత్యంత అనుభవం గల అధ్యాపక బృందం ఉందని వారి ద్వారా మెరుగైన శిక్షణ ఇచ్చి విద్యార్థుల్లో దాగివున్న సృజన



నాత్మకతమైన విద్యను వెలికి తీసి ఉన్నతమైన ఇంజనీర్లుగా డాక్టర్లుగా మన ఖమ్మం జిల్లా ఖ్యాతిని పెంచే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం మరియు బండి రామిరెడ్డి చైర్మన్ బండి శ్రీలత డైరెక్టర్ , నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ అడ్వైజర్ మరికొందరు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



చిన్నకోడూరు/సిద్దిపేట, ఫిబ్రవరి15 (తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మానుక చెంద్రయ్య కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ శనివారం 50 కిలోల బియ్యన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి కనకరాజు, నాయకులు నక్క రాజు, లెంకలపల్లి భాస్కర్, మహేష్, మల్కా మహేందర్ రెడ్డి, బంక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, హమాలి కార్మిక సంఘం

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15 తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని 420(ఫోర్ ట్వంటీ) హామీలను నెరవేర్చాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించి చలో హైదరాబాద్ పోస్టర్ లను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామన్నారు. మాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. రైతు భరోసా పథకాన్ని 15 వేల నుండి 12 వేలకు కుదించి అవి కూడా ఇవ్వడంలో విఫలమవుతున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారన్నారు. పెన్షన్లు పెంచడంలో కనీసం ఆలోచనలో కూడా లేదన్నారు. ఇవేకాక 420(ఫోర్ ట్వంటీ) హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి వాటి ఊసెత్తడం లేదన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతూ,ఏండ్ల తరబడి ఉన్న వారికి ఇవ్వకుండా వలస వచ్చిన వారికి ఇండ్లు పంపిణీ చేస్తున్నారన్నారు. కొన్నిచోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కొందరు చోటా నాయకులు కమీషన్లు పుచ్చుకునే స్థితికి దిగజారారన్నారు. కమీషన్లు పుచ్చుకునే దొంగ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 20వ తేదీన ఇండ్లు కావలసిన పేదలందరూ,రేషన్ కార్డులు కావలసిన పేదలందరూ, రైతు రుణమాఫీ కావలసిన రైతులందరూ,రైతు భరోసా



పథకం కావలసిన రైతులందరూ,పెన్షన్లు రావలసిన పెన్షన్ దారులందరూ, కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం రానటువంటి మహిళలందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి బర్మ బాబు,భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు సుంచు ఆంజనేయులు,బీబీ నగరం బాబు,హమాలి సంఘం అధ్యక్షులు ఇప్ప బిక్షపతి,సీనియర్ నాయకులు సుంచు రాములు,గ్యార నరసింహులు,బీబీ నగరం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలల్ జయంతి వేడుకలు



## -ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,ఫిబ్రవరి 15(తెలంగాణ పత్రిక):శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్న గిరిజన ప్రజలు. ర్యాలీలో పాల్గొని నృత్యాలు చేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్మరించుకొని సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవచేసిన మహాను భావులని,సేవాలాల్ ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని,సమాజ సమగ్రాభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం, బోధనలుబంజారాసమాజానికిమాత్రమేకాకుండా,సమస్తమానవాళికి ప్రేరణగా నిలు స్తాయని,సేవాలాల్‌సిద్ధాంతాలు,సద్గుణాలు సమాజంలోసత్యం,ధర్మం,మానత్వంస్థాపనకుదోహదపడతాయనివారుపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోబంజారాప్రజాప్రతినిధులు,బంజారానాయకులు,నియోజకవర్గనాయకులు,వివిధమండలాలబంజారానాయకులు,ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన యువత..

## -ప్రశ్నించే గొంతుగా గ్రామాల్లో యువత..!

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న వేళ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. యువత ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలలోని యువకులు ఈసారి రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల పరిధిలోని ఆయా మండలాల గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కుతూహలంతో ఉన్నారు. ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే తాము నమ్ముకున్న పార్టీల నుండి బరిలోకి దిగి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ప్రజాసేవ చేసి ప్రజల మన్ననలను పొందాలని ఆశిస్తున్నారు. తాము ఆశించిన విధంగా తమకు రాజకీయ పార్టీలలో గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది యువతకు ప్రశ్నర్థకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండడం యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో వారి ఆశలకు ప్రతిభంధకంగా మారే అవకాశాలు లేక పోలేదని తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపీట వేస్తారా.!? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా.!? అన్నది తేలాలంటే స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితేనే యువత భవిష్యత్తు ఏమిటో తెలిసే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా కొంత మంది యువకులు తమకు అవకాశం రాని పక్షంలో రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి వారిని బుజ్జగించేందుకు ఆయా పార్టీలకు కత్తి మీద సాములా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటే, రెబల్ అభ్యర్థులు బరిలో ఉంటే ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి నెలకొంటుంది. ప్రజలలో మంచి పేరు ఉన్న యువకులు రెబల్స్ గా గెలిచినా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెజారిటీ మండలాలలో, గ్రామాలలో యువకులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా పోటీకి సై అనేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల



స్థానాలకు కూడా పోటీ చేసేందుకు యువత ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులుగా నిలిచే యువతకు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపీలు ఎక్కువ అవకాశాలను కల్పిస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, ఫిబ్రవరి 15,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పాల్గొన్న దంపతులు శ్రీమన్నారాయణ, గుంజ నాగరాజు, రాజశేఖర్ రెడ్డి దంపతులు వారలు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ను కలిసిన చంద్రుగొండ మండల యువ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల తిప్పనపల్లి పంచాయతీ యువ నాయకులు అయిన ముస్లిం మైనారిటీ సంచార సంగం జిల్లా అధ్యక్షులు %ఒ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సయ్యద్ బాద్షా మరియు తిప్పనపల్లి యువ నాయకులు సయ్యద్ యాకూబ్ పాషా ఎమ్మెల్సీ కవితను ఖమ్మం జిల్లా లో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో జరుగుతున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. దానికి ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారు. అలాగే ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మీకు ఏ సమస్య ఉన్న హైదరాబాద్ పార్టీ ఆఫీస్ కి వచ్చి నన్ను ఎప్పుడైనా కలవచ్చని భరోసా కల్పించారు. అలాగే అధికార పార్టీ నాయకులు మీపై ఎన్ని కుట్రలు చేసినా వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సలహా ఇచ్చారు.

## ముగింపు దశకు మహా కుంభమేళా...

**- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి**
**- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్**
**- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి**



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కీలక సూచన చేశారు. కుంభమేళాను పొడిగించాలన్నారు. మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్నారు. నిన్న సాయంత్రానికి 50 కోట్ల మంది భక్తులకు పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తెలిపింది. కుంభమేళాకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాకు హాజరయ్యేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని తెలిపారు. కుంభమేళా ఈ నెల 26తో ముగియనుందని, దీనిని మరికొన్ని రోజుల పాటు కొనసాగిస్తే బాగుంటుందని అఖిలేశ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే అందరూ పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో మహా కుంభమేళా 75 రోజుల పాటు కొనసాగేదని, ఈసారి తగ్గించారని అన్నారు. చాలామంది కుంభమేళా సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించాలని కోరుకుంటారని, కానీ వ్యవధి తక్కువగా ఉండటంతో అందరికీ సాధ్యం కావడం లేదని అన్నారు. అందుకే మరిన్ని రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీల నిర్వహించాలి**
**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్, హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల, ఫిబ్రవరి15,(తెలంగాణ పత్రిక)జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని కలెక్టర్ శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని వివరించారు. డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %ఒ% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమీక్ష సమావేశం

హుజురాబాద్ ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాలపై డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ డి శరత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూటర్ల సమీక్ష సమావేశం శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు నిర్వహించారు. ఈ సమావేశంలో శరత్ మాట్లాడుతూ ప్రాసిక్యూటర్లు న్యాయమూర్తుల, న్యాయవాదుల సమన్వయంతో ముందుకెళ్లాలని, కొత్త చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రాసిక్యూటర్ల సమీక్ష సమావేశాలకు విధిగా హాజరు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాసిక్యూటర్ల సమస్యలు అయన అడిగి తెలుసుకున్నారు. ప్రాసిక్యూటర్లకు అత్యవసరమైతే సమీక్షా సమావేశం రోజు సెలవు మంజూరుకు కృషి చేయాలని ఆయన దృష్టికి ప్రాసిక్యూటర్లు తీసుకెళ్లారు. అనంతరం ఏపీపీ పి రాకేష్ పాస్ పోర్ట్ చట్టం గురించి వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ( గ్రేడ్ వన్) జ్యోతి రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లికార్జున్, స్పెషల్ పీపీ చీటి రామకృష్ణారావు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లక్ష్మీ ప్రసాద్,జూలూరు శ్రీరాములు,కుమార్ గౌడ్, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, పెంట శ్రీనివాస్, ఝాన్సీ, మల్లేశం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం...


**- నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదన్న రేవంత్ రెడ్డి**
**- మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడి**
**- బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలన్న ముఖ్యమంత్రి**



– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

# ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

**- మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య**
**- రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారన్న ఎంపీ**
**- మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు. మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలి: కవిత



**- ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలన్న కవిత**
**- అభివృద్ధిలో వీరు చేసిందేమీ లేదని విమర్శ**
**- టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని వ్యాఖ్య**

ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని... కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని... అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా... సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

# రుణమాఫీ డబ్బులను రైతులకు చెల్లించాలి

## బ్యాంకు అధికారులకు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం



హాజీపూర్, : రెండవ విడుత రుణమాఫీ డబ్బులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చెల్లించాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో రుణమాఫీ నగదు చెల్లింపు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడుత రుణమాఫీలో భాగంగా రూ.లక్ష నుంచి రూ. లక్షా యాభైవేల వరకు రుణం గల రైతులకు నగదు చెల్లిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండవ విడుత రుణమాఫీలో 14,104 మంది రైతులకు రూ.136, 46,56,254 అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రుణమాఫీ నగదు మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికా బద్ధంగా నగదు చెల్లించాలన్నారు. రైతులు ఏదైనా సమాచారం కోసం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ఫోన్ నం. 08736-250501లో గానీ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. రైతుల పట్ల బ్యాంక్ అధికారులు, సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, జవాబుదారితనంతో వ్యవహరించాలని ఆదేశించారు. రెండవ విడుత రుణమాఫీ ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ధరణి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ ను పరిశీలించారు. భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణం, పేర్లు, ఇతర వివరాల మార్పుల సవరణ కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తు తిరస్కరణకు కారణాన్ని నమోదు చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల, తదితర సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావ్ దేశ్‌పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రెండో విడుత రుణమాఫీ:కలెక్టర్



నస్పూర్ : అర్హులైన రైతులందరికీ రెండో విడుత రుణమాఫీని ప్రణాళికాబద్ధంగా అమలు చేసిన ట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రెండో విడుత రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, డీఆర్డీవో కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ రెండో విడుతలో రూ.లక్ష నుంచి 1.50 లక్షల వ రకు రుణ మాఫీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండో విడుతలో 14104 మంది రైతులకు రూ.138,46, 56,254 అందించినట్లు తెలిపా రు. మొదటి విడుతలో 28727 మంది రైతులకు రూ. 151,27,19,35ను వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతుల సందేహాలు, సమస్యలపై కంట్రోల్ రూమ్ 08736-250501 ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. బ్యాంకు అధికారులు, సిబ్బంది రైతుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం ఇద్దరు రైతులకు రుణమాఫీ చెక్కులను అందించారు. ౖతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రెండో విడుత రుణమాఫీ పథకాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు.హైదరాబాద్ లోని తెలంగాణ శాసనమండలి ప్రాంగణం నుంచి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులతో కలిసి రెండో విడుత రైతు రుణమాఫీ పథకం నిధులను వర్చువల్ విధానం ద్వారా విడుదల చేసిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జ్యోషితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ విడుతలో రూ.లక్ష నుంచి రూ. 1.50 లక్షల వరకు రుణం మాఫీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 14,623 మంది రైతులకు రూ. 153,34,94379 కోట్లను వారి ఖాతాలు జమ చేస్తామని తెలిపారు. రుణమాఫీలో ఏవైనా సమస్యలుంటే కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. రైతులకు బ్యాంకు అధికారులు ఇబ్బంది కలిగించవద్దని ఆదేశించారు. అనంతరం రూ. 153 కోట్లు రుణమాఫీ చెకును అధికారులతో కలిసి ఆవిష్కరించి ఐదుగురు రైతులకు రుణమాఫీ చెకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రారెత్తిస్తున్న ధరలు..!



న్యూఢిల్లీ : విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. హెూల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్ఎస్‌వో చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది. వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హెూల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినెట్టైంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి. రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది.

## శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు

# ఉత్సవ కమిటీలు ఏర్పాటు

## మనస్పర్ధాలతో వర్గాలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏకం చేసిన దేవాలయ కమిటీ చైర్మన్-తాళ్ళ వెంకటేశ్వర్లు







తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 15: నల్లంగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నాటి 12వ శతాబ్దంలో కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ జాతర మహెూత్సవాలకు నూతన కమిటీలు ఏర్పాటు.అనంతరం గ్రామంలో యువత,యువ నాయకులు చిన్న చిన్న మనస్పార్థాలతో వర్గాలుగా చీలిపో అన్నదమ్ముల కలిసి ఉన్న గ్రామ నాయకులు నేడు శత్రువులుగా మారడంతో గమనించిన చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఐక్యమత్యమే మహాబలం అనే విధంగా అందరిని ఏకధాటికి తీసుకొచ్చి చేయి చేయి కలిపి గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పారు. ఈనెల 26వ తారీఖున జరగబోవు మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా దేవాలయ ప్రాంగణంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి గ్రామాన్నికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకొచ్చేల గ్రామ ప్రజలందరూ రాజకీయాలకతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా దేవాలయము కమిటీ చైర్మన్ కోరారు. శ్రీరామనవమి ఉత్సవాలకు మహెూత్సవాలు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తుగా 20 లక్షల వ్యాయామంతో చైర్మన్ సొంత ఖర్చులతో సిసి రోడ్ ఏర్పాటు.అదేవిధంగా జిల్లాలో అతిపెద్ద దేవాలయంగా పేరుగాంచిన దేవాలయం, కోరిన కోరికలు తీర్చే శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం జాతర మహెూత్సవాలు గత ఏడాది కంటే ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే విధంగా విచ్చేయు క్రీడాకారులకు భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అనివార్యమైన కారణాలవల్ల ఈశ్వర బంధం పథకం కార్యక్రమం ఆపివేయడం మనందరికీ తెలిసిన విషయమే... ఈ ఈశ్వర బంధం కార్యక్రమాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయ ఆశీర్వాదాలతో ప్రారంభించనున్నారు కావున చుట్టుపక్కల నుండి గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు గ్రామ మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల అబ్రహం, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి జానకి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, ఓబిసి సెల్ జిల్లా నాయకులు, భయ్యా సైదులు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కోల సైదులు,మేక మాణిక్యం,మాజీ సర్పంచ్ సలహాదారులు వల్లంపట్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల కృష్ణయ్య, బంటు చొక్కాయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు,మాజీ వార్డ్ నెంబర్లు జాని వేంకన్న కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య,చింతకాయల వీరేందర్,మేక జయరాజు, పత్రికా విలేకరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుంచి 28 వరకు

# మరోసారి అవకాశం

## - జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15 తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040-211111111 కి ఫోన్ చేయవచ్చని,ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజా పాలన సేవా కేంద్రాలు (PPSK) నేరుగా కేంద్రాలకు వెళ్ళి నమోదు చేసుకోగలరు. ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి మరియు సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలు(PPSK) ఇవ్వాలన్నా రు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తివివరాలను ఇవ్వాలని కోరారు.

# ఎల్లమ్మ చెరువు నీళ్ల జోలికొస్తే ఖబడ్దార్

హుస్నాబాద్, : హుస్నాబాద్ పట్టణ ప్రజలకు తాగునీరందించడంతో పాటు ఆయకట్టు రైతులకు చెందిన వ్యవసాయ బావులు, పశుపక్షాదులకు ఆదరువు అయిన హుస్నాబాద్ పట్టణ శివారులోని ఎల్లమ్మ చెరువు నీళ్లజోలికొస్తే ఖబడ్దార్ అని రైతులు, అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఎల్లమ్మ చెరువులో చేపల కాంట్రాక్టర్ అనుమతులు లేకుండా గండికొట్టి, తూమును తెరిచి నీళ్లను వృథాగా బయటకు పంపడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలపక్ష నాయకులు, ఆయకట్టు రైతులు చెరువు కట్ట తూము వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. చేపల కోసం చెరువు నీళ్లను అక్రమంగా బయటకు పంపిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్‌చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ముదిరాజ్ కులస్తులను రెచ్చగొట్టి రైతులు, ముదిరాజ్‌ల మధ్య చిచ్చుపెట్టేందుకు కాంట్రాక్టర్ కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. తూమును తెరవాలంటే నీటి పారుదల శాఖ అధికారుల అనుమతితో తెరవాల్సి ఉంటుందని, కాంట్రాక్టర్ రాత్రికి రాత్రే తనవద్ద ఉన్న సామగ్రితో తూమును తెరవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నీటి పారుదల శాఖ అధికారులతో కుమ్మక్కై సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాధ్యతాయుతంగా వైద్య సేవలందించాలి:కలెక్టర్



కాగజ్‌నగర్, : ప్రభుత్వ దవాఖానలో రోగులకు బాధ్యతాయుతంగా వైద్య సేవలందించాలని వైద్యులు, సిబ్బందిని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోట ప్రాంతంలోని సామాజిక 30 పడకల ప్రభుత్వ దవాఖానను అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ల్యాబ్, రక్త నిల్వలు, రిజిష్టర్లు, మందుల రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. దవాఖాన ఎదుట బురదమయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని మున్సిపల్ డీఈ రమాదేవిని ఆదేశించారు. సిర్పూర్(టీ), బెజ్జూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలందించేలా తీసుకుంటామన్నారు. వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ మండలంలోని బసంత్‌నగర్‌లో కడక్ నాథ్ అమిత్ మండల్ కోళ్ల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. మహిళా శక్తి కింద చేపట్టనున్న కోళ్ల పెంపకం కేంద్రాన్ని పరిశీలించారు. మహిళా శక్తి పథకం కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులకు కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెనూ ప్రకారం పోషకాహారం సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాసర్‌తో కలిసి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పౌష్టికాహారం అవసరమైన మందులను అందించడంపై యూనిసెఫ్ ప్రతినిధులు, పోషణ్ అభియాన్ సమన్వయకర్తలు, ఆహార విభాగం సమన్వయకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నామని, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో అనారోగ్యంతో విద్యార్థిని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థిని కుమ్రం లక్ష్మి కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందిందని ఆరోపించారు. పది రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతుంటే అకడ పని చేస్తున్న సిబ్బంది పారాసిటమల్ గోలీలు ఇచ్చి సరిపెట్టారని, మెరుగైన వైద్యం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినిని ఇంటికి పంపించాలని తల్లిదండ్రులు కోరినా పంపించలేదన్నా రు. విద్యార్థిని ఆరోగ్యం విషమించిన తర్వాత తల్లిదండ్రులకు అప్పాజెప్పారని, అదే రోజు రాత్రి విద్యార్థిని ఆరోగ్యం క్షీణించి మృతి చెందిందని తెలిపారు. విద్యార్థిని మృతికి కారణమైన ప్రిన్సిపాల్, ఏఎన్ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. జిల్లాలో అన్ని వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకనంద్, గొడిసెల కార్తిక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు. కోరంగేమాల శ్రీ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పాం సాగుతో నికర ఆదాయం



అన్నపురెడ్డిపల్లి,: ఆయిల్‌పాం సాగుకు మండలంలోని నేలలు అనుకూలంగా ఉన్నందున సాగుతో రైతులు నికర ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. తాటి బుచ్చన్నగూడెం గ్రామంలో ఆయిల్‌పాం తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వమే ఆయిల్‌పాం మొక్కలు, డ్రిప్‌ను సబ్సిడీపై అందిస్తుందని తెలిపారు. ఆయిల్‌పాం సాగులో అంతర పంటలు వేసి అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. పంటకు కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల బాధలు ఉండవన్నారు. మొక్కలకు తప్పనిసరిగా బోరాన్, మెగ్నీషియం అధికారుల సూచన మేరకు వినియోగించాలన్నారు. నీటిని, ఎరువులను డ్రిప్ పద్ధతిలో సులభతరంగా అందించవచ్చన్నారు. ఆయిల్‌పాం సాగు కోసం రైతులకు అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌వో శాంతిప్రియ, ఉద్యాన శాఖ, గోద్రెజ్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.